# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

, , ,

**శనివారం, 24 ఫిబ్రవరి, 2001**

**వాల్యూం -- II నంబరు -- 2**

**శకసంవత్సరము - 1922, ఫాల్గుణ - 5**

SATURDAY, THE 24TH FEBRUARY, 2001
VOL-- II No. 2
5 - PHALGUN , 1922 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( నాల్గవ సమావేశము : ఎనిమిదవ రోజు )**

**శనివారము, 24 ఫిబ్రవరి, 2001**

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల – ప్రశ్నలు వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. సభా కార్యక్రమము

5. జీరో అవర్

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

7. 304వనియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
   రాష్ట్రంలో పట్టాదారుపాసు పుస్తకము పంపిణీ గురించి

8. ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయములు

   1. రాష్ట్రంలో రోడ్డుప్రమాదాల నివారణ గురించి
   2. ఖమ్మంజిల్లా లక్ష్మీనగర్ గ్రామంవద్ద లారీ ప్రమాదంలో మరణించిన కార్మికుల గురించి

&&&&&&&

**సభాకార్యక్రమము**

**వాయిదా తీర్మానము అనుమతి గురించి**

*****

MADAM SPEAKER: There is an Adjournment Motion from Sri V.Venkateswara Rao and others regarding supply of water to irrigate 10,000 acres of tribal lands at Palvancha area, Khammam District as promised by Government at the time of construction of Kinnerasani Project when tribal lands were submerged under that project and the same has been disallowed. I have received 304 also in this regard.

శ్రీ వి. వెంకటేశ్వరరావు (కొత్తగూడెం) :- అధ్యక్షా, మా ప్రాంత ప్రజలకు 10 వేల ఎకరాలకు నీటిని అందించాల్సిన విషయం.

మేడమ్ స్పీకర్ :- వనమా వెంకటేశ్వరరావు గారు మీరు 304 నిబంధన క్రింద నోటీసు ఇచ్చారు. నేను సోమవారానికి అడ్మిట్ చేస్తాను. మీకు ఇంకేమి కావాలి.

శ్రీ వి. వెంకటేశ్వరరావు :-మీరు మా ప్రజల సమస్యను అర్థము చేసుకోవాలి. పవర్ మరియు ఇరిగేషన్ మంత్రిగారితో నేడు మీటింగ్ పెట్టించండి.

SRI N.RAGHUVEERA REDDY (Madakasira) : You please direct the Minister to convene a meeting.

మేడమ్ స్పీకర్ :- మీరే అర్థం చేసుకోవాలి. సోమవారము నేను అడ్మిట్ చేస్తాను. మైనర్ ఇరిగేషన్ మంత్రి గారూ, మీటింగ్ మీ ఛేంబరులో పెట్టమని వారుఅడుగుతున్నారు.

శ్రీ టి.నాగేశ్వరరావు :- నేను, పవర్ మినిస్టర్ గారు, సంబంధిత ఎమ్.ఎల్.ఏ లతో మీటింగ్ పెడతాము. ఈ లోపు 304 నిబంధన క్రింద డిస్కస్ చేసినా ఫర్వాలేదు.

SRI K.R.SURESH REDDY (Bolkonda) : Government should react like this.

మేడమ్ స్పీకర్ :- మీరు లేచి అరవకుండా ఉంటే సొల్యూషన్ చాలా ఈజీగా వస్తుంది.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రాష్ట్రంలోని బౌద్ధ కేంద్రాల అభివృద్ధి

ప్రశ్న నెం.61( 1201)

సర్వశ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) , గద్దె బాబురావు (చీపురుపల్లి) , ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి) , కె.కోటేశ్వరరావు (మధిర) , సీతంశెట్టి వెంకటేశ్వరరావు (యల్లవరం) , రాథోడ్ రమేష్ (ఖనాపూర్) , డి. ఉమామహేశ్వరరావు (నందిగామ) , ఎం.వి.వి సత్యనారాయణ (చింతపల్లి) మరియు శ్రీమతి పి. వరలక్ష్మి (విశాఖపట్నం) , గౌరవనీయులైన పర్యాటక, చక్కెర శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం ప్రయివేటు ఏజెన్సీలు, అభివృద్ధి చెందిన దేశాల సహాయంతో రాష్ట్రములోని బౌద్ధమత ప్రాముఖ్యత గల అన్ని ప్రదేశాలను ఆకర్షనీయమైన ప్రాముఖ్య పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరచాలనే ప్రణాళికను రూపొందిస్తున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) పురావస్తు నిపుణులచే రాష్ట్రములో 141 బౌద్ధమత కేంద్రాలను కూడా గుర్తించడం జరిగిందా ?

(ఇ) అయితే, ఈ కేంద్రాలను పర్యాటక కేంద్రాలుగా ఎప్పుడు అభివృద్ధి పరుస్తారు

పర్యాటక, చక్కెర శాఖ మంత్రి (శ్రీ ఇ. పెద్దిరెడ్డి )

(అ) అవునండీ.

(ఆ) లేదండి. ఆర్కియాలజికల్ సర్వే వారి ప్రకారముగా బౌధమతానికి చెందిన137 సెంటర్లు బౌద్ధమతానికి చెందినవి ఉండగా అందు 52 ప్రదేశాలు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయి. వాటిలో పర్యాటకులను ఆకర్షించే బౌద్ధమతానికి చెందిన ప్రదేశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

నాగార్జునసాగరు/నాగార్జునకొండ, అమరావతి, సాలిహుండం, బానికొండ, శంకారం, చందవరం, ఆదుర్రు, గుంటుపల్లి, ఘంటసాల, జగ్గయ్యపేట, ధులికట్ట, రామతీర్థం, భట్టిప్రోలు.

(ఇ) ఆంధ్ర ప్రదేశ్‌లోని బౌద్ధమతానికి చెందిన ప్రదేశాలు రాష్ట్ర పురావస్తు మ్యూజియంల శాఖ డైరెక్టరు, హైదరాబాదులోని కేంద్రప్రభుత్వ భారతీయ పురావస్తు సర్వే శాఖ సూపరింటెండెంటింగు ఆర్కియాలజిస్టు నియంత్రణ క్రింద రక్షిత స్మారకాలుగా ఉన్నాయి. ఈ ప్రదేశాలను సందర్శించే పర్యాటకుల ప్రయోజనం కోసం పురావస్తు ప్రదేశాలను పునరుద్ధరణ, ఆధునికీకరణ కోసం భారతీయ పురావస్తు శాఖకు రూ. 100.00 లక్షలు హైదరాబాద్‌లోని పురావస్తు, మ్యుజియంల శాఖ డైరెక్టరుకు రూ. 150.00 లక్షల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, ఒకనాడు బౌద్ధమతానికి కేంద్రముగా ఆంధ్రప్రదేశ్ విలసిల్లింది. శాంతి, అహింస విధానాలకు ప్రతీకగా ఉన్న బౌద్ధమతం ఈనాడు మన రాష్ట్రములో లేకపోయినా, ఆనాటి అనేక పురావస్తు ప్రదేశాలలో ఆంధ్రప్రదేశ్ లోని నాగార్జునకొండ, అమరావతి, విశాఖపట్టణంలోని బానికొండ, తోట్ల కొండ ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా లోని సాలిహుండం లాంటి ప్రదేశాలు ఉన్నాయి. వీటికి ఆవలంబనగా రాష్ట్ర ప్రభుత్వం టూరిజం అభివృద్ధి కోసం తీసుకొంటున్న ప్యాకేజీల్లో వీటికి ప్రాధాన్యతనిచ్చినట్లైతే, ఆగ్నేయ ఆసియా ప్రాంతాలనుండి వచ్చే యాత్రికులు జపాన్, తైవాన్,కాంబోడియా, శ్రీలంక, చైన, టిబెట్ నుంచి మన దేశానికి వచ్చి ఉత్తర భారతదేశానికి మాత్రమే పరిమితం కాకుండా మన రాష్ట్రానికి కూడా రావడానికి ఆస్కారం ఏర్పడుతుంది. మీరు టూరిజం అభివృద్ధికి తీసుకొంటున్న చర్యల వల్ల, దేశంలోని ప్రయివేటు ఏజెన్సీలు ఈ రాష్ట్రములో ప్రాజక్టులు చేపట్టడానికి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తారా ? చెప్పండి.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి :- ఆంధ్రప్రదేశ్‌లో 3వ సెంచరీ బీ.సి. నుండి 5వ సెంచరీ ఎ.డి. వరకు అంటే సుమారు 8 వందల సంవత్సరాలు బౌద్ధమత ప్రచారము ఈ రాష్ట్రములో జరిగింది. ఆ సమయంలో ప్రధానముగా బౌద్ధమత ప్రచారకులు 137 ప్రదేశాలను ఎంచుకోవడం జరిగింది. తరువాత జైనిజం, శైవిజం, రావడంవల్ల అన్ని అనేక దశాబ్దాలుగాఈ పురావస్తు మాన్యుమెంట్స్ పై శ్రద్ద వహించక రినవేట్ చేసే కార్యక్రమాలు చేపట్టబడలేదు. ఈ మధ్య కాలములో బౌద్ధమతాన్ని గౌరవించి

అనేక దేశాల వారిని ఆకర్షించడానికి  వీలుందని, వీలున్నా అవకాశాల్ని సద్వినియోగం చేసుకోలేదని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించి అందులో ప్రధానమైన 13 ప్రదేశాలను  ఎంపికచేసి  అక్కడ ఉన్న మాన్యుమెంట్స్‌ని  రినవేట్ చేయడం జరిగింది.   పర్యాటకులను ఆకర్షించడానికి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించడానికి అన్ని చర్యలు  తీసుకొంటోంది.    ఆర్కియాలజి శాఖ ద్వారా రినవేషన్ కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళుతున్నామని తెలియజేస్తున్నాను.   గుంటూరు జిల్లాలోని భట్టిప్రోలు, అమరావతి లలో మినిమం అమెనిటీస్ కల్పించడానికి గాను రూ.6 లక్షలు మంజూరు చేయడం జరిగింది. విశాఖపట్టణం జిల్లాలోని బావికొండ, శంకారంలలో రహదార్లను ఏర్పాటు చేయడం జరిగింది.   అక్కడ అమెనిటీస్ కల్పించడానికి నేడు ప్రయత్నం చేయడం జరిగింది.   జిల్లా కలెక్టర్ చాలా శ్రద్ధ వహించి ఆ రెండు సెంటర్లను  అత్యంత సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు.   ప్రకాశం జిల్లాలోని చందవరం కి గాను రూ. 15 లక్షలు, శ్రీకాకుళం జిల్లాలోని  సాలిహుండం కి రూ.4 లక్షలు ఇవ్వడం జరిగింది. ఖమ్మం జిల్లాలోని నిలికొండపల్లికి రూ. 20 లక్షలు, మెదక్ లోని కొండాపూర్‌కి రూ. 7 లక్షలు ఇవ్వడానికి ప్రయత్నము చేస్తున్నామని  గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.  ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ వారు, మన హెరిటేజ్ సెంటర్లను ప్రిజర్వు చేసే దాంట్లో భాగముగా  ఒక " హెరిటేజ్ కన్సల్టేష న్ కమిటీని " ఏర్పాటు చేశారు.   దీని  ద్వారా  దంతపురి, గూడవల్లి, చందవరం, ఈ  మూడు సెంటర్లను దత్తత తీసుకొని మాన్యుమెంట్స్ ప్రిజర్వు చేయడానికి కర్యక్రమాలు చేపట్టడానికి ముందుకు రావడం జరిగిందని తెలియజేస్తున్నాను.   ఇంటర్నేషనల్ ఎయిడ్ ద్వారా కానీ, భారతదేశములోని ఇతర సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మాన్యుమెంట్స్ ప్రిజర్వు చేయడానికి ముందుకు వస్తే వారిని స్వాగతించడానికి  ఓపెన్ అడ్వర్టయిజ్‌మెంట్  చేయడం జరిగింది.  దీనికి స్పందించి ఒకటి, రెండు సంస్థలు రోప్‌వే క్రియేట్ చేయడానికి ఇంట్రస్ట్ చూపించడం జరిగింది.   విశాఖపట్టణంలోని రత్నకొండ, బావికొండని వారు టేకప్ చేసుకొనే విషయంలో వారు ఇంట్రస్ట్ చూపారని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

ఉ.8.40

భవిష్యత్తులో ప్రధానమైన 13 సెంటర్స్‌లో కనీస వసతులు, సౌకర్యాలు కల్పించిన  తరువాత  మనం ఇంట ర్నేషనల్ సర్క్యూట్స్ ని ఓపెన్ చేసి ఆన్‌లైన్  సిస్టం ద్వారా వారందరినీ  టూర్ ప్యాకేజ్ క్రింద తీసుకు రావడం కొరకు అన్ని చర్యలూ శాఖాపరంగా తీసుకు రావడం జరుగుతోందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఆంజనేయులు :– అధ్యక్షా, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల లోపల  రాష్ట్రంలో  టూరిజమ్  చాలా అభివృద్ధి చేయాలి. దేశీయ యాత్రికులే  కాకుండా, విదేశీ యాత్రికులు కూడా చాలామంది మన రాష్ట్రాన్ని సందర్శిస్తున్నారు. ప్రధానంగా ప్రపంచం లోపల విస్తృతంగా  వ్యాపించిన బౌద్ధ యాత్రికుల కోసం  బౌద్ధ క్షేత్రాలను  అభివృద్ధి చేయవలసిన కార్యక్రమాల కోసం ఈ క్షేత్రాలను కలుపుతూ ప్రత్యేకమైన టూరిస్ట్  ప్యాకేజ్ ఏర్పాటు చేస్తున్నారా?  లేకపోతే  అలా చేయడానికి ఎంత కాలం పడుతుందన్నది ప్రధాన సమస్య.

సింగపూర్‌లో జాతీయ  చిహ్నాలుగా సింహం, మనిషి చిహ్నాలు వున్నాయి.   అలాగే మన హుస్సేన్ సాగర్‌లో వున్న గౌతమ బుద్ధునికి కలర్‌ఫుల్‌గా వుండేట్లు చేయిస్తే బాగుంటుంది.   పైనుంచి ఆ బుద్ధునికి కలర్‌ఫుల్‌గా వుండేట్లు చేస్తున్నారు తప్ప, అది స్వచ్ఛందంగా కలర్‌ఫుల్‌గా వుండటంలేదు.  కనుక ఆవిధంగా చేసినట్లయితే సందర్శనకు  వచ్చే వారికి  ఆకర్షణీయంగా వుంటుంది.   కనుక ఆ విధంగా చేసే పద్ధతిని ఏర్పాటు చేస్తారా అని మంత్రిగారిని  తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ  (శ్రీకాకుళం) :–  అధ్యక్షా, సాలిహుండం విషయంలో సోషల్ ఫారెస్ట్రీ టేకప్ చేసి మీచేత మొక్కలు కూడా యిప్పించాము.   ఎంతో చక్కగా ఆ ప్రాంతం వుంది.   ఆ కొండల విషయంలో మనం మాట్లాడాలను కుంటే, హుయాన్‌సాంగ్ ఆనాడు  చైనా నుంచి రావడం జరిగింది. మాన్యుమెంట్స్ గురించి ముఖ్యమంత్రి గారు మమ్ములను చైనా పంపించారు.   మేము చైనా చూశాము.   బౌద్ధమతం అంటే అక్కడి  వారికి చాలా యిష్టం .  అటువంటి పరిస్థితిలో  మన

తాలూకు ఇంటర్నేషనల్ రీసోర్సెస్ మొబిలైజేషన్ తోబాటు బుద్ధులకు చాలా ముఖ్యమైనది యిది. హుయాన్‌సాంగ్ సాలిహుండం వచ్చారు. కాబట్టి ఇంటర్నేషనల్‌గా మన ముఖ్యమంత్రి గారి గుడ్ ఆఫీసెస్‌ను ఉపయోగించి వాళ్ల తాలూకు సహాయాన్ని తీసుకొన్నప్పుడే ఈ బౌద్ధ శాస్త్రాలను మనం అభివృద్ధి చేయవచ్చు. నాకు దీని గురించి గతంలో ఎన్.పి.సి.లో చెప్పారు. They are showing very much interest to invest some amount in this . నాకు చెప్పారు. ఇటువంటి పరిస్థితిలో ఈ నాడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వరల్డ్ ఫేమ్‌లో వున్నటువంటి సందర్భంలో, వారి గుడ్ ఆఫీసెస్‌ను ఉపయోగించి ,చైనా నుంచి వచ్చినటువంటి విధానాలను కొంతవరకు మనం ఇంప్లిమెంట్ చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాజశేఖర రెడ్డిగారూ మీకు ఈ విషయాలు తెలుసు. అందరిని కూడా ఈనాడు ఇన్‌ఫ్లుయెన్స్ చేసి, ముఖ్యమంత్రి గారు he can influence anybody. విజనరీ అని కూడా అన్నారు. అందుకోసం మీరు గాబరా పడకండి. నేను ఒకటే చెప్పేది he can get it done అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, హైదరాబాద్‌లో హుస్సేన్ సాగర్‌ను పర్యటించినట్లయితే చాలా బాధపడవలసిన పరిస్థితి వుంది. 10 సంవత్సరాల నుంచి ట్యాంక్‌బండ్‌లో బుద్ధుని స్టాచ్యూ దగ్గర డెవలప్ చేయడానికి గాను టూరిజం డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ చేపట్టే కార్యక్రమాలను తెలపవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. అలాగే Buddhism should not be treated purely in terms of tourism. బుద్ధిజానికి సంబంధించిన వాళ్లు అంతా అక్కడికి వస్తారు. పిలిగ్రిమ్స్ కూడా వస్తారు. కాబట్టి దీనిని కేవలం టూరిస్ట్ ఓరియెంటెడ్ పద్ధతిలో దీనిని ట్రీట్ చేస్తే బాగుండదు. కాబట్టి విదేశాల నుంచి కూడా చాలా మంది ప్రధానంగా ఈ హైదరాబాద్, నాగార్జున సాగర్‌లకు ఎక్కువ మంది టూరిస్టులు వస్తున్నారని మంత్రి చెప్పారు. అక్కడ చేపట్టే లాంగ్‌టర్మ్ ప్లాన్ వివరాలను తెలుపవలసిందిగా కోరుతున్నాను. మొన్ననే మీరు సి.ఎ.ఐ. పార్ట్నర్‌షిప్ సబ్మిట్ చేయడం జరిగింది. ఈ విషయంలో ఎమ్.ఓ.యు.లు జరిగాయన్న మాటన్నారు. ఈ విషయమై ఎన్నో కోట్లాది రూపాయలకు సంబంధించి కంట్రాక్ట్‌లపై సైన్ చేశారా? అది ఎప్పుడు మొదలు పెడతారన్న విషయాన్ని తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అయ్యాజి వేమ మానేపల్లి (నగరం) :- అధ్యక్షా, మా తూర్పుగోదావరి జిల్లా, మామిడి కుదురు మండలంలో ఆదూరు గ్రామం వుంది. అక్కడ బౌద్ధ స్థూపం వుంది . అశోకుడు కళింగ యుద్ధంలో విజయాన్ని సాధించిన తరువాత మొట్టమొదటి సారిగా బౌద్ధమత ప్రచారానికి గాను ఈ గ్రామాన్ని ఎంపిక చేసుకుని అక్కడ ఒక బౌద్ధ స్థూపం కట్టడం జరిగింది. ఆయన కుమార్తె సంఘమిత్ర అక్కడ బౌద్ద్ స్థూప నిర్మాణానంతరమే శ్రీలంక బౌద్ధమత ప్రచారానికి వెళ్లడం జరిగింది. ' శ్రీలంక , హాంకాంగ్ , రంగూన్ ' లలో వున్నటువంటి ఈ బౌద్ధ స్థూపాలకు, ఈ గ్రామంలోని స్థూపాలకు ఒకే రూపకల్పన వుంది. కనుక ప్రభుత్వం ఈ గ్రామంలో వున్నటువంటి ఈ స్థూపాన్ని టూరిజం కేంద్రంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటుందా? అక్కడ సందర్శనకు వెళ్లే వారికి , వెళ్లేందుకు రోడ్లు సరిగా లేవు. అలాగే, అక్కడ వుండేందుకు వసతి సౌకర్యాలు కూడా లేవు. కనుక అలాంటి నిర్మాణాలు చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా అని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల) :- అధ్యక్షా, విశాఖ నియోజక వర్గంలో బావికొండ అత్యంత ప్రాచీనమైన బౌద్ధ ఆరామం వుంది. అది పరవాడ నియోజక వర్గానికి చెందింది. ఆ ఎమ్.ఎల్.ఏ.గారు దీని అభివృద్ధి నిమిత్తం చాలా కృషి చేశారు. చేస్తున్నారు. అత్యంత ప్రాచీనమైన ఈ ప్రదేశాన్ని చూసేందుకు గాను దేశ విదేశాల నుంచి సన్యాసులు వస్తున్నారు. ' చైనా, శ్రీలంకల' నుంచి వస్తున్నారు. అయితే ప్రభుత్వం అనుకున్నంత ప్రాముఖ్యతను యివ్వడంలేదు. కనుక దయచేసి మంత్రి గారు ఈ విషయమై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని, దీనిని ఆదర్శవంతంగా తయారు చేయవలసిందిగాను కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) :- శ్రీకాకుళం జిల్లా, దంతవరపు కోటలో పురాతన బౌద్ధ క్షేత్రము వున్నట్లుగా వార్తలు చూశాము. అది చాలా పురాతనమైనది. పూర్వమది బౌద్ధులకు అందరికీ యూనివర్శిటీగా కూడా వుండేదన్న వార్తలను పేపర్లో చూశాము. దీనిని గూర్చి ప్రభుత్వానికి తెలుసు. కనుక దీనిని అభివృద్ధి చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు తెలుప వలసిందిగా కోరుతున్నాను.

డా.ఆర్.రవీంద్రనాధ్ రెడ్డి (అలంపూర్) :- అధ్యక్షా, జిబ్రాల్టర్ రాక్ మీద ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహమేదయితే వుందో దానిని అధికారయుతంగా ఎప్పుడు ఆవిష్కరిస్తారు? వెనుకటి సంగతులను చూసినట్లయితే దానిని ఆవిష్కరిస్తే శాపమో, ప్రాణభయమో, పదవి పోతుందని భయమో ఏదో వుందని తెలుస్తుంది. అందుకనే అధికారయుతంగా ముఖ్యమంత్రిగారు దీనిని ఎప్పుడు ఆవిష్కరిస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్ది రెడ్డి :- మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు సురేష్ రెడ్డిగారు , హుస్సేన్ సాగర్‌లో వున్నటువంటి బుద్ధుని బుద్ధ పూర్ణిమ అథారటీ ద్వారాఎలాంటి ప్రచారాలు చేపట్టాలని మీరు అనుకుంటున్నారని అడిగారు. హుస్సేన్ సాగర్ అన్నది రెండు పట్టణాల మధ్య వున్న చరిత్రాత్మకమైన లేక్. బుద్ధుని స్టాచ్యూ ఎన్ని యిబ్బందులు, ఎన్ని కష్టాల ప్ల ఇన్‌స్టాల్ చేయడం జరిగిందో మనందరికీ తెలుసు. కీర్తిశేషులు ఎన్.టి.రామారావు గారు ఆ బుద్ధ విగ్రహాన్ని తయారు చేయించి, ఆ జీబ్రాల్టర్ రాక్ పై ఇన్‌స్టాల్ చేంయాలని ప్రయత్నం చేసిన తరువాతనే.........., ఈ రోజు ఆసియా ఖండంలోనే అది ఒక మాన్యుమెంట్‌లాగా వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయితే in and around Hussainsagar, అక్కడ వున్నటువంటి ప్రదేశాన్ని ఏమాత్రం ఎన్‌క్రోచ్‌మెంట్ కాకుండా, ఎలాంటి స్ట్రక్చర్స్ రాకుండా ఆ ప్రాంతాన్ని డెవలప్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులు సురేష్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి :- మేము అడిగిన ప్రశ్న అక్కడ వున్న బుద్ధుని స్టాచ్యూకి సంబంధించినది . టూరిస్ట్ యట్రాక్షన్ కొరకు మీరు చేపట్టే కార్యక్రమాలేమిటని అడిగాము. మంత్రి గారు జవాబు చెపుతూ అన్నదానికి we object. It is something very unfair. It is absolutely unparliamentary. He has to apologise for giving such statement. Madam Speaker, kindly discipline the Minister.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి :- సురేష్‌రెడ్డి గారూ, వారి హయాములో , వారి యొక్క నేతృత్వంలో వారు అక్కడ దానిని ఇన్‌స్టాల్ చేసే ప్రయత్నంలో అది జరిగిందని చెప్పాను. అది అన్ పార్లమెంటరీ కాదు. ఎందుకంటే గౌరవ సభ్యులు రవీంద్ర నాధ్ రెడ్డిగారు అడిగారు దానిని ఆవిష్కరిస్తారా అని? ఆ సందర్భంగా చెప్పడం జరిగింది.
ఉ.8.50

It is not unparliamentary.

SRI K.R.SURESH REDDY: Let him take back those words, Madam.

SRI D.SRINIVAS (Nizamabad) : Madam, that cannot go on record.

MADAM SPEAKER: That will not go on record.

శ్రీ ఇ.పెద్దిరెడ్డి: అధ్యక్షా, నేను వేరే ఇంటెన్షన్‌తో మాట్లాడలేదు. దానియొక్క వాస్తవ పరిస్థితులు, అందులో వేరే ఇంటెన్షన్ ఎవరికీలేదు. పడేయాలాని ఇంటెన్షన్ వారికి కూడా లేదు. It has happened. That's all. సురేష్‌రెడ్డిగారు చెప్పినట్టుగా పర్యాటకులను ఆకర్షించడానికి వీలుగా బుద్ధ పూర్ణిమ అథారిటీ ద్వారా ఇంకా ఎక్కువ ఫ్రండ్లీ ప్రాజెక్ట్స్ కూడా టేకప్ చేయడం జరిగింది. చార్లీస్‌కొరియా ఇచ్చినటువంటి కన్‌సల్టు రిపోర్టు ప్రకారంగా ఇవి అన్నీ గ్రౌండ్ స్టేజిలో ఉన్నాయని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. కేవలం బౌద్ధమతానికి సంబందించిన వారి కొరకే కాకుండా వచ్చే పర్యాటకులందరికి ఎన్‌వైరన్‌మెంట్ క్రియేట్ చేసేటటువంటి ప్రయత్నం జరుగుతోందని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను.
ఆంజనేయులు గారు ఇప్పటివరకు సర్క్యూట్స్ ఫైనలైజ్ చేశారా అని అడిగారు. ఇప్పటివరకు 52 సర్క్యూట్స్ ఐడింటిఫై చేయడం జరిగింది. ఎక్స్‌క్లూజివిలీ బుద్దిష్టు సెంటర్సు కొరకు కాకుండా 52 సర్క్యూట్స్ వస్తున్నాయో అ సెంటర్సు అన్నీ కూడా కలుపు కుంటూ 52 సర్క్యూట్స్‌ను ఐడింటిఫై చేయడం జరిగింది. ఎక్కడైతే 13 సర్క్యూట్స్‌ను మనం అనుకుంటున్నామో అక్కడ ఎమినిటీస్‌ను కూడా క్రియేట్ చేసే వర్కు ఇప్పటికే ఆర్క్యాలజీ డిపార్టుమెంటు ద్వారా జరుగుతోంది. అప్పలసూర్యనారాయణగారు ముఖ్యమంత్రిగారు ఇంటర్‌ఫియర్ కావాలని చెప్పడం జరిగింది. ఈ మధ్య కాలంలో చైనా, జపాన్, తైవాన్ నుంచి వచ్చిన డెలిగేట్సును అందరిని కూడా ఈ యొక్క మాన్యుమెంటు అన్నీ వారియొక్క ఎయిడ్ ద్వారా కొన్ని ప్రాంతాలలో టేకప్ చేయమని కోరడం జరిగింది. వారియొక్క ఎఫర్టు కూడా ఇప్పటికే పెట్టడం జరిగింది. ఐఒఎస్ ద్వారా 3 సెంటర్సు తీసుకోవడం జరుగుతోంది. ముఖ్యమంత్రిగారి ఎఫర్టు అని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ అయ్యాజి వేమ మానేపల్లి శ్రీ రెడ్డి సత్యనారాయణ , పర్వాడ విషయం, శ్రీ అచ్చన్నాయుడు దంతవరంకోట విషయంలో, ఈ యొక్క కేంద్రాలు అభివృద్ది పర్చమని వారు చెప్పడం జరిగింది. దాని ప్రకారం చేయడం జరుగుతుంది. మొన్న జరిగినటువంటి పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో ఏమైనా ప్రాజెక్ట్స్ అగ్రిమెంటు జరిగాయా అని సురేష్‌రెడ్డిగారు అడగడం జరిగింది. క్రియేటివ్ ఐడియాస్ ద్వారా ముందుకు వచ్చేటటువంటి కాంపిటేటివ్ లేనటువంటి ఈ 13 ప్రాజెక్ట్స్ ఎంఒయుఎస్ ద్వారా పూర్తి చేయడం జరుగుతుంది. వీటి విలువ సుమారు 323 కోట్లరూపాయలని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను. చాలా ప్రాజెక్ట్స్ ఇవాళ కాంపిటీటివ్‌గా ఉండడంవల్ల ఎంఒయుల ద్వారా చేసే విధానం కాకుండా పోటీ తత్వం ద్వారా అందులో నాణ్యతను, బాక్‌గ్రౌండ్ , ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఒపినీయన్ ప్రకారం వాటి అన్నిటిని ఫైనలైజ్ చేయాలని అనుకుంటున్నాము. వీటి అన్నీటి విలువ సుమారు 1000 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. 2,3 మాసాల్లో ఆ ప్రాజెక్ట్స్ అన్నీ అగ్రిమెంటు చేయడం జరుగుతోందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. భారత దేశంలోనే ఒక టూరెస్టు హబ్‌గా టూరెస్టు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారబోతోంది. మనందరం కలసి చేస్తునటువంటి ప్రయత్నం ఎంతవరకు దోహద పడుతుందో అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

MADAM SPEAKER: Question No62(.673) is postponed at the request of the Member.

## అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎస్.సి. డిగ్రీ కోర్సు

ప్రశ్న నెం .63(1642 )

శ్రీ ఎం .బుద్ధప్రసాద్ (అవనిగడ్డ): గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బి.ఎస్.సి. కోర్సు లేనందువల్ల అవనిగడ్డలోని పేద విద్యార్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ, సదరు కోర్సును అభ్యసించడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తున్న విషయం నిజమేనా,

ఆ. సదరు కళాశాలలో బి.ఎస్‌సి డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టడానికి ఏదేని ప్రతిపాదన వున్నదా,

ఇ. అయితే, దానిని ఎప్పుడు ప్రవేశపెడతారు?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు)

అ. అవునండి.

ఆ. అవునండి.

ఇ. అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి కోర్సును ప్రవేశపెట్టడానికి సంబంధించిన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఎం .బుద్ధప్రసాద్:అధ్యక్షా, అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎస్‌సి కోర్సు లేనందువల్ల పేద విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో పేద , మధ్యతరగతి వర్గాలు వారు అధిక సంఖ్యలో ఉన్నారు. వారు బి.ఎస్‌సి చదవడానికి మచిలీపట్నం కాని మువ్వ కాని వెళ్ళవలసి ఉంటుంది. దీనివల్ల ఆర్థిక భారం అధికమై బాధపడుతున్నారు. అవనిగడ్డలో డిగ్రీ కళాశాల కట్టి 25 సంవత్సరాలు కావస్తున్నా బిఎస్.సి. కోర్సు తెచ్చుకోలేకపోయామనే బాధ ఇవాళ నియోజకవర్గంలో ప్రజలందరిలోను ఉన్నది. కార్పస్ ఫండ్ కట్టే స్తోమతలేని గ్రామీణ ప్రాంతం . తరచు ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే ప్రాంతం .కార్పస్ ఫండ్‌కు ఎగ్జెంప్షన్ ఇచ్చి బిఎస్‌సి కోర్సు ప్రవేశ పెట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. బిఎస్‌సి కోర్సు ఎప్పుడు ప్రారంభిస్తారో తెలపాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు :- అధ్యక్షా, ప్రభుత్వ నిబంధ నల ప్రకారం బి.ఎస్.సి కోర్సు కావాలనుకొన్నప్పు డు 6లక్షల 40 వేల రూపాయలు కార్పస్ ఫండ్ చెల్లించవలసిన అవసరం ఉన్నది. కాబట్టి ప్రభుత్వం ఒక కొత్త కళాశాల కోర్సు పెట్టాలనుకున్నప్పుడు స్టాఫ్ విషయంలో 5 లక్షల 75 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. నాన్ టీచింగ్‌కు లక్షా 80 వేల రూపాయలు ఖర్చు అవుతుంది, లాబరేటరీ ఎక్విప్‌మెంటుకు 7 లక్షల 45 వేల రూపాయలు అవుతుంది. కనుక కార్పస్ ఫండ్ కాలేజీ కమిటీ వాళ్లు ఇస్తే మిగతా అన్నీ కూడా ప్రభుత్వ పరంగా భరించి చేద్దామని అనుకున్నాము. లెక్చరర్సు కూడా రిడిప్లాయిమెంటు ద్వారా అవనిగడ్డకు ఇవ్వాలని అనుకున్నాము. కార్పస్ ఫండ్ వైవ్ గురించి ఇదివరకే పరిశీలించడం జరిగింది. కాదని తెలియచేయడం జరిగింది. కార్పస్ ఫండ్ వాళ్లు కట్టినట్లయితే మిగతా 15 లక్షల రూపాయలు వరకు ప్రభుత్వం భరించి వచ్చే విద్యా సంవత్సరం నుంచి బి.ఎస్‌సి కోర్సు స్టార్ట్ చేయడానికి ఏమాత్రం అభ్యంతరం లేదు. దీని విషయంలో గౌరవ శాసన సభ్యులు, గతంలో ఉన్న మాజీ మంత్రివర్యులు కూడా పలు పర్యాయాలు చెప్పడం జరిగింది. కార్పస్ ఫండ్ వైవ్ చేసే విషయం కొంచెము ఇబ్బంది కరమైన సమస్య .

## అనంతపురం జిల్లాలో పోలీసుస్టేషన్ల సంఖ్య పెంపుదల

ప్రశ్న నెం .(64)1530

శ్రీ పల్లె రఘునాథ్‌రెడి (నల్లమడ): గౌరవనీయులైన హోం మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ. అనంతపురం జిల్లాలో పోలీసు స్టేషన్ల సంఖ్యను, ప్రస్తుతమున్న పోలీసు స్టేషన్లలోని పోలీసు సిబ్బంది సంఖ్యను పెంచాలను ప్రతిపాదన ఏదైనా కలదా,

ఆ. అయినచో, ఆ పనిని ఎప్పటిలోగా చేస్తారు?

హోంశాఖ మాత్యులు (శ్రీ టి.దేవేందర్‌గౌడ్)

అ. అవునండి.

ఆ. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, అనంతపురం జిల్లాలో అనంతపురం, తాడిపత్రి, ధర్మవరం,గుంతకల్, హిందూపూర్, కదిరి పట్టణాలలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు అవసరమైన చోట్ల మహిళా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదా? ఉంటే ఏ దశలో ఉన్నది. రాష్ట్ర జనభా పోలీస్ నిష్పత్తి ప్రకారం అనంతపురం జిల్లాలో జనాభా పోలీసు నిష్పత్తి పరిశీలిస్తే అనంతపురం జిల్లాలో ఉండే పోలీసుల సంఖ్య చాలా తక్కుగా ఉన్న మాట వాస్తవమేనా? పోలీసు సంఖ్యను పెంచేదానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? అనంతపురం జిల్లాలో హత్యలు, నేరాలు అధిక సంఖ్యలో ఉన్నందువల్ల శాంతి భద్రతలు పరిరక్షణ ముందు జాగ్రత్తగా బందోబస్తు నిర్వహించడానికి వీలుగా ఎపిఎస్‌పి బెటాలియన్ ఏర్పాటు చేసేటటువంటి ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? అనంతపురం జిల్లాలో అధిక ప్రాశస్త్యం ప్రాముఖ్యం గల పుటపర్తి వున్నది. ఇక్కడకు దేశవిదేశాల నుంచి ప్రముఖులు వస్తున్నారు. ప్రొటోకాల్ పాటించే దానికి అధికారులు సమర్దవంతంగా పనిచేసే దానికి వీలుగా వాహనాలు కూడా తక్కువగా ఉన్న మాట వాస్తవమేనా? ఈ వాహనాలు సమకూర్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? పెరిగిన జనాభా దృష్ట్యా నేరాల దృష్ట్యా పోలీసు స్టేషన్లు ఆధునీకీకరణ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? దయచేసి ఈ విషయాల పై సమధానం చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు అనంతపురం జిల్లాలో పోలీసులయొక్కస్ట్రెంథ్ పెంచే దానికి అవకాశం ఉన్నదా అని అడిగారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ ,కదిరి,ధర్మవరం, గుంతగల్, అనంపురంలలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్సు కావాలని తాడిపత్రిలో మహిళా పోలీసు స్టేషన్ కావాలని , అనంతపురం, కదిరి, ధర్మవరం లోపల పోలీస్ కంట్రోల్ రూమ్‌లు స్ట్రెంథన్ కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అక్కడ ఉన్న మాన్ పవర్‌ను ఏ విధంగా వాడుతున్నారు? రాష్ట్రంలో ఉన్నటువంటి పోలీస్ సంఖ్యను వారు అడగడం జరిగింది. ఎపిఎస్‌పి వారి యొక్క బెటాలియన్ మాకు కావాలని అడిగారు. అది ఇప్పుడు ప్రభుత్వ పరిశీనలో లేదు. పుటపర్తి లోపల వాహనం కావాలని అడిగారు. వాహనాలు మోడరైజేషన్‌లో అక్కడ ఇవ్వడం జరుగుతుంది చెప్పి మీద్వారా తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న మాన్‌పవర్‌ను ఆడిట్ చేయమని చెప్పాము. మొత్తం 85 పోలీస్ ఫోర్సును ఎంత ఎఫెక్ట్వుగా వీళ్లు వాడుతున్నారు, ఏ విధంగా ఉన్నారు అనేది ఒకటి. మాన్‌పవర్ ఆడిట్ జరుతావున్నది అదే విధంగా వర్కులోడ్ కూడా ఒకసారి రిడిస్ట్రిబ్యూషన్ ఏదైనా సాధ్యమవుతుందా అది కూడా చేయమని చెప్పాము. కొన్ని పట్టణాలు విపరీతంగా పెరిగిపోయాయి ఎప్పుడో ఏర్పాటు చేసినటువంటి పోలీసు స్టేషన్సు. కనుక ఉన్నటువంటి ఫోర్సును మొత్తం కూడా రిడిస్ట్రిబ్యూషన్ చేసుకోడానికి ఉన్న అవకాశాలను పరిశీలించమని చెప్పాము. ఆ విధంగా రిఎలోకేషన్ ఆఫ్ ది పోలీసు స్టేషన్ ఏదన్నా అయితే అది కూడా చూడమని చెప్పాము. కనుక ఉన్నటువంటిస్ట్రెంథ్‌లో ఎఫెక్టివ్‌గా మ్యాగ్జిమమ్ వాడుకొని పని చేయించడానికి ప్రయత్నం చేస్తున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.9.00

శ్రీ కె. జయరాం (సింగనమల) : అధ్యక్షా, మండల స్థాయిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో ఉన్న పోలీసుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. ఎమర్జన్సీగా ఉన్నప్పుడు పోలీసులు కావలసి వచ్చినప్పుడు సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా అనంతరపురం జిల్లాలో పోలీసులు కోర్టు డ్యూటీకి వెళ్లినప్పుడు స్టేషన్‌లో పోలీసుల సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వస్తే ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి (రాయదుర్గ) : అధ్యక్షా, అనంతపురం జిల్లాలో జనాభా పెరిగినంతగా, నేరాలు పెరిగినంతగా పోలీసుల సంఖ్య పెరగటంలేదు. గతంలో అనంతపురం జిల్లాలో సర్కిల్ పోలీస్ స్టేషన్లు ఇచ్చే ప్రతిపాదన చేశారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్లను 1994లో ప్రపోజ్ చేయటం జరిగింది. ఆ ప్రపోజల్ ఎందుకు ఫుల్‌ఫిల్ చేయలేదు? హోం మినిస్టర్‌గారు ఇప్పుడు చెప్పిన లిస్ట్‌లో వాటిని కూడా ఇన్‌క్లూడ్ చేసుకుని అక్కడ రూరల్ పోలీస్ స్టేషన్లు ప్రారంభించాలి. మా జిల్లాలో ఎక్కువగా నేరాలు జరుగుతున్నాయి. దానికి తోడు లాకప్ డెత్స్ కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. వాటన్నింటినీ నివారించటానికి ఒక ప్లాన్ తీసుకుని పోలీస్ స్టేషన్ల సంఖ్యను పెంచి నేరాలు లేకుండా చేయాల్సినఅవసరం ఉన్నది. అటువంటి ప్రతిపాదన ఏమైనా ఉన్నదా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉన్నటువంటి పోలీసుల సంఖ్య సరిపోవటం లేదని చెప్పారు. వాస్తవమే, కొన్ని పోలీస్ స్టేషన్లలో పోలీసుల సంఖ్య తక్కువగా ఉన్నది. ఇంతకుముందు నేను చెప్పినట్లు ఉన్నవారిని రీఎడ్జస్ట్‌మెంట్ చేయటం, రీలొకేషన్ చేయటం చేస్తున్నాము. అవసరాన్ని బట్టి ఉన్నటువంటి వారిని మార్చటం జరుగుతోంది. గౌరవసభ్యులు కోరినట్లు రాయదుర్గం, కళ్యాణదుర్గంలలో రూరల్ పోలీస్ స్టేషన్స్ ఏర్పాటుచేసే అంశాన్ని మిగిలిన పోలీస్ స్టేషన్లు ఏర్పాటుచేసేప్పుడు పరిశీలిస్తాము. ప్రస్తుతం ప్రభుత్వ దృష్టిలో ఏ పోలీస్ స్టేషన్ పరిధినైనా ఎక్స్‌టెండ్ చేయటంగాని, క్రొత్త పోలీస్ స్టేషన్లు నెలకొల్పడంగాని లేదని మీద్వారా తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER: Question No.65(1638) postponed at the request of the member. Now, Questions No.1168, Minister for Women and Child Welfare.

## ఐ.సి.డి.ఎస్. పథకం క్రింద పనులను అమలుచేయకపోవుట

ప్రశ్న నంబరు.66 (1168)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల): గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐ.సి.డి.ఎస్.) కేవలం కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వలన పటిష్టవంతంగా అమలుజరగటం లేదన్న మాట వాస్తవమేనా?

ఆ) అనేక కోట్ల నిధులు లభ్యంగా ఉన్నప్పటికీ ఈ పథకం క్రింద అనేక పనులను సత్వరమే అమలుచేయలేకపోతున్నారని, దీని ఫలితంగా ప్రపంచబ్యాంకు ఇందుకోసం కేటాయించిన నిధులు నిరుపయోగం అవుతున్న మాట కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఇందుకు బాధ్యులైన అధికారులపై ఒక విచారణను నిర్వహించి వారిపై కఠిన చర్య తీసుకుంటారా?

మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి ఎస్. సరస్వతి):

అ) ఐ.సి.డి.ఎస్. కార్యక్రమం పటిష్టవంతంగా అమలుజరగడంలేదన్న మాట వాస్తవం కాదు. ఐ.సి.డి.ఎస్. 251 ప్రాజెక్టులలో అమలుజరుగుతున్నది. ఇందులో 36,877 అంగన్‌వాడీ కేంద్రాలు, 26 లక్షలమంది శిశువులు, 6 లక్షలమంది మహిళలు ప్రయోజనం పొందుతున్నారు. ఐ.సి.డి.ఎస్.లో ఈ క్రింది కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు:
పౌష్టిక ఆహారాన్ని అందించడం, హెల్త్ చెకప్స్, రెఫరల్ సర్వీసులు, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్, తల్లులకు ఆరోగ్యం మరియు పౌష్టికాహారం, టీకాలను వేయడం.
ఆ) ప్రపంచబ్యాంకు క్రింద ఐ.సి.డి.ఎస్.ను 1999-2000 నుండి అమలుపరచడం జరుగుతున్నది. 2000 సంవత్సరం ఆఖరి వరకు రూ.155.90 కోట్ల మొత్తాన్ని వినియోగించుకోవడమైనది. రీఇంబర్స్‌మెంట్‌గా కేంద్రప్రభుత్వం ద్వారా ప్రపంచబ్యాంకు నుండి కోరిన నిధులలో కేంద్రప్రభుత్వం కేవలం రూ.133.74 కోట్ల మొత్తాన్ని మాత్రమే విడుదలచేసింది. అందుచేత, ప్రపంచబ్యాంకు నిధులను వినియోగించుకోలేదని చెప్పడం వాస్తవం కాదు.
ఇ) పై పరిస్థితుల దృష్ట్యా అధికారులపై చర్య తీసుకోవాలనే ప్రశ్నే ఉత్పన్నం కాదు.

డా. జి. కుతూహలమ్మ (వెపంజరి) : అధ్యక్షా, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్స్ క్రింద నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను నడుపుతున్న వారికి జీతాలు సక్రమంగా ఇవ్వటంలేదన్న విషయం వాస్తవమేనా? ఈ కేంద్రాలు కొందరు ఉద్యోగస్తులకు బంగారు బాతుల్లాగా తయారయ్యాయి. అటువంటి కేసులు ఎన్ని? నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ ఎన్ని కేసులు బుక్‌చేశారు? వాటిపై తీసుకున్న చర్యలు ఏవి? ఉదాహరణకు గంగాధర్ నెల్లూరు మండలంలో ఐ.సి.డి.ఎస్. కేంద్రం ఉన్నది. అంగన్‌వాడీ కేంద్రానికి పుస్తకాలు, సబ్బులు, బిస్కట్స్ మొదలైనవి సప్లై చేసే సప్లయర్ సి.పి.డి.ఓ. సంతకం ఫోర్జరీ చేసి రూ.10 లక్షలు ఇండియన్ బ్యాంక్‌నుండి డ్రా చేసిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే మీరు తీసుకున్న చర్యలేమిటి? ఎన్ని ప్రపంచబ్యాంకు నిధులు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్‌ల కోసం కేటాయించారు? కేటాయించిన నిధులను ఎన్ని ప్రాజెక్ట్‌లకు ఖర్చుచేశారు? ఎన్ని ప్రాజెక్ట్‌లకు ఇంకా ఈ నిధులు ఖర్చుకాకుండా ఉన్నాయి? ప్రపంచబ్యాంకు నిధుల ద్వారా లేక ప్రభుత్వ కేటాయింపుల ద్వారా ఎన్ని అంగన్‌వాడి కేంద్రాల భవనాల నిర్మాణం చేపట్టారు? ఏయే జిల్లాలో ఎన్నెన్ని నూతన భవనాల నిర్మాణం చేపట్టారు? అవి ఎంతవరకు పూర్తయ్యాయి? ఇంకా పూర్తికావలసినవి ఎన్ని ఉన్నాయి?

శ్రీమతి ఎస్. సరస్వతి: మేడమ్ స్పీకర్, గౌరవ శాసనసభ్యురాలు అడిగిన మొదటి ప్రశ్న అంగన్‌వాడి వర్కర్స్ శాలరీస్ విషయం గురించి అడిగారు. శాలరీస్ సరైన టైమ్‌లోనే పే చేయటం జరుగుతోంది. గంగాధర్ నెల్లూరు మండలంలోని అంగన్‌వాడి కేంద్రంలో దుర్వినియోగం అయిన నిధుల గురించి అడిగారు.

డా. జి. కుతూహలమ్మ: దుర్వినియోగం జరగటం కాదు, ఫోర్జరీ సంతకంతో డబ్బు తీసుకోవటం జరిగింది. అధికారుల సంతకాన్ని ఫోర్జరీ చేసి పసిపిల్లల కోసం కేటాయించిన రూ.10 లక్షలు ప్రజాధనాన్ని సప్లయర్ తీసుకోవటం జరిగింది. అటువంటి సప్లయర్‌పైన ఎటువంటి చర్య తీసుకుంటారు? ఆ నిధులను ఎట్లా రాబడతారు?

శ్రీమతి ఎస్. సరస్వతి: ఏ అధికారులైతే ఈ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారో వారిపై చర్య తీసుకుంటాము?

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : ఈ విషయం మీ దృష్టికి ఇంతవరకు రాలేదా?

శ్రీమతి ఎస్. సరస్వతి: ఎందుకు రాలేదు, వచ్చింది.

డా. జి. కుతూహలమ్మ: అధ్యక్షా, ఇది జరిగి 3, 4 నెలలు అయినది. డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో దీనిగురించి అడగటం జరిగింది. చిత్తూరు జిల్లాలోని పత్రికలు అన్నింటిలోనూ ఇది వచ్చింది. అయినప్పటికీ ఇది ప్రభుత్వ దృష్టికి రాలేదంటే ఎట్లా? ప్రతి విషయం పత్రికలు చూసి ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి తప్పులు రెక్టిఫై చేస్తున్నారు. పసిపిల్లల కోసం కేటాయించిన రూ.10 లక్షలు ఫోర్జరీ సంతకం చేసి తీసకున్న సప్లయర్‌పైన ఎటువంటి చర్యలు తీసుకుంటారు? అతని కాంట్రాక్ట్ రద్దుచేయటం, ఆయన వద్దనుండి ఆ మొత్తం రికవర్ చేయటం చేస్తారా లేక మరేవిధంగా చేస్తారో తెలియచెప్పాలి. అతనిపైన క్రిమినల్ కేసు కూడా బుక్‌చేయాలి.

శ్రీమతి ఎస్. సరస్వతి: అక్కడ జరిగిన విషయం మా దృష్టికి వచ్చింది. ఈ విషయం పేపర్స్‌లో వచ్చిన అనంతరం దీనిపై ఎంక్వయిరీ వేయటం జరిగింది. రిపోర్ట్ వచ్చిన వెంటనే అధికారులపై చర్య తీసుకుంటామని తెలియచేస్తున్నాను. 251 ఐ.సి.డి.ఎస్. స్కీమ్స్ నిర్వహించటం జరుగుతోంది. ఇందులో ప్రపంచబ్యాంకు ద్వారా 1999-2000 సంవత్సరానికి 42 ప్రాజెక్ట్‌లు, 2000-01 నాటికి 35 ప్రాజెక్ట్‌లు, 2001-02 నాటికి 35 ప్రాజెక్ట్‌లు, 2002-03 నాటికి 30 ప్రాజెక్ట్‌లు, మొత్తం 142 ప్రాజెక్ట్‌లు ప్రపంచబ్యాంకు అసిస్టెన్స్ క్రింద నిర్వహించాల్సి ఉన్నది.
ఉ.9.10

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్) : అధ్యక్షా, ప్రపంచబ్యాంకు నిధుల ద్వారా అమలుజరుగుతున్న ఐసిడిఎస్ ప్రాజెక్టులకు ఒక నెల మాత్రమే ఫీడింగ్ సప్లై చేశారు.తరువాత బంద్ అయ్యింది. వరంగల్ జిల్లాలో అటువంటి ప్రాజెక్టులు ఎన్ని వున్నాయి? రాష్ట్రంలో ఎన్ని వున్నాయి? ఫీడింగ్ ఎప్పటి నుంచి సప్లై చేస్తారు? రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో ఇంకా గ్రామ శివారు తండాలు, హ్యామ్లెట్స్‌లలో ఈ అంగన్ వాడీ కేంద్రాలు మంజూరు చేస్తారా? అంగన్‌వాడీ సెంటర్స్ భవనాలు లేకుండా నడుపబడుతున్నాయి. మీరు ఇచ్చే యాభై రూపాయల కిరాయికి ఇళ్లు దొరకడం లేదు. కిరాయిని కనీసం రెండు వందల రూపాయల వరకైనా పెంచాలని కోరుతున్నాను. మిగతా వాటి భవనాల నిర్మాణం ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రే కల్) : అధ్యక్షా, పౌష్టికాహారానికి సంబంధించిన నిధుల విషయం గురించి ఒక విషయం మనవి చేస్తాను. నకిరేకల్‌లో పౌష్టికాహారానికి సంబంధించి నెలకు రూ.50వేల చొప్పున సంవత్సరానికి రూ.6లక్షలు ఖర్చు పెట్టడానికి బదులు ఒకటే నెలకు పౌష్టికాహారం వచ్చింది. ఈవిధంగా రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి వుందా? అంగన్‌వాడీ బిల్డింగులకు సంబంధించి ఎన్నింటికి బిల్లులు చెల్లించారు? అలా చెల్లించకుండా వున్నందువల్ల మదర్స్ కమిటీ వాళ్లు బిల్లుల కోసం తిరుగుతున్న మాట వాస్తవమేనా? ప్రపంచబ్యాంకు నిధులతో సరఫరా అవుతున్న పౌష్టికాహారానికి ఇచ్చే డబ్బు ఖర్చు చేయడం లేదనే విమర్శ వస్తున్నది. గతంలో కొంతమంది పెద్దలు పౌష్టికాహారాన్ని పంచకుండా పశువులకు వేసినట్లు దాఖలాలున్నాయి. ఆవిధంగా చేస్తే, ప్రపంచబ్యాంకు నుండి వచ్చే నిధులు కూడా అవకాశాలు లేకుండా పోతాయి.

శ్రీ కె.విశ్వనాథం (ఉంగుటూరు) : అధ్యక్షా, 1999-2000 సంవత్సరంలో ప్రారంభించిన అంగన్‌వాడీ కేంద్రాలలో గత సంవత్సరం ఆగస్టు నెల మాత్రమే పౌష్టికాహారాన్ని అందించిన మాట వాస్తవమేనా? అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన సూపర్‌వైజర్లు వారికి సంబంధించిన ప్రాంతాల్లో వుండకుండా దూరప్రాంతాల నుండి వస్తూ అక్కడంటే ఇక్కడని, ఇక్కడంటే అక్కడని డ్యూటీ చేస్తున్నట్లు చెప్పి తప్పించుకుంటున్నారు. 2000-2001 సంవత్సరంలో 38 అంగన్‌వాడీ కేంద్రాల భవనాలను పూర్తి చేస్తామన్నారు. మార్చి నెల వస్తున్నది కాని ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ పి. లక్ష్మయ్య (జనగాం) ః అధ్యక్షా, అంగన్‌వాడీ కేంద్రాలు సమర్థవంతంగా అమలుజరుగుతున్నాయని చెప్పిన మాట వాస్తవం కాదు. అయితే డిపార్టుమెంటులో ఎంప్లాయిస్ మీద డిసిప్లినరీ యాక్షన్స్ కొన్ని వందల మీద ఉన్నట్లు మాకు సమాచారం . వారి మీద డిసిప్లినరీ యాక్షన్ ఇంతవరకు ఎందుకు తీసుకోలేదు? ఈ కార్యక్రమం పటిష్టవంతంగా అమలు జరుగుడం లేదనే దానికి ఇది నిదర్శనం కాదా? గత రెండు సంవత్సరాల కాలంలో ఈ ప్రోగ్రాం క్రింద అమలుజరుపుతున్న 42 ప్రాజెక్టులలో ఏదో ఒకటి రెండు మాసాలు మాత్రమే ఈ ప్రోగ్రాం నిర్వహించబడుతోంది. అది కూడా జన్మభూమి వంటి కార్యక్రమాలు జరిగినపుడు మాత్రమే నిర్వహిస్తున్నారు. దాదాపు 22 మాసాల నుండి ఆ కార్యక్రమాన్ని అమలుజరుపడం లేదు. ఈ కార్యక్రమం కోసం మంజూరైన రూ. 155 కోట్లలో, అందులో రూ.133 కోట్లు కేంద్రప్రభుత్వం ఇచ్చింది. అసలు మనం ఖర్చు పెట్టవలసింది ఎంత? ఖర్చు పెట్టగలిగింది ఎంత? కేంద్రప్రభుత్వం ఇవ్వడం లేదనే మాట చెప్పడం కాదు కాని ఈ విషయాలు కూడా చెబితే సందర్భోచితంగా వుంటుంది. 2000-2001 సంవత్సరం నుంచి ప్రారంభం అయ్యే అయ్యే ప్రాజెక్టులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ అయ్యాజి వేము మానేపల్లిః అధ్యక్షా, ఈ అంగన్‌వాడీ వర్కర్స్ కు ఇచ్చే వేతనం కేంద్రప్రభుత్వంతోబాటు రాష్ట్రప్రభుత్వం కూడా ఏమైనా కలిపి ఇచ్చే అవకాశం వుందా? ఈ కేంద్రాల ఏర్పాటు విషయంలో మథర్స్ కమిటి వారు రాజకీయాలు ఉపయోగించి గ్రామ ప్రాంతాల్లో పెట్టకుండా మెయిన్ రోడ్డులో ఈ కేంద్రాలు పెట్టడం వల్ల కూలీలకు వెళ్లే కుటుంబాలకు సంబంధించిన పిల్లలు ఈ కేంద్రాలలో చేరడానికి వీలు లేకుండా పోతోంది. కాబట్టి వీటి ఏర్పాటుకు ఒక నిర్దిష్టమైన విధానం ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎస్.సరస్వతిః అధ్యక్షా, రెడ్యానాయక్‌గారు వరంగల్ జిల్లాలో ఎన్ని ప్రాజెక్టులున్నాయని అడిగారు. వరంగల్ జిల్లాలో మొత్తం 132 కేంద్రాలున్నాయి. మారేపాడులో 42 కొత్త ప్రాజెక్టులను ఎస్ఎన్‌పి క్రింద ఇస్తున్నాం . గత జన్మభూమిలో రూ.12.5కోట్లను మంజూరు చేసి దీన్ని ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. కొత్తగా శాంక్షన్ ఇచ్చిన 35 ఐసిడిఎస్ ప్రాజెక్టులకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేయడంలో కొంతవరకు డిలే అయిన మాట వాస్తవమే.దానిని శాంక్షన్ చేసిన వెంటనే ఇంప్లిమెంటు చేయడానికి చర్యలు తీసుకుంటాం . అంగన్‌వాడీ బిల్డింగులకు సంబంధించి దాదాపుగా 8816 శాంక్షన్ చేయడం జరిగింది. కంప్లీట్ అయినవి 7082, లింటల్ లెవెల్‌లో 268, ఫౌండేషన్ లెవెల్ 203 లో వున్నాయి. అదేవిధంగా కొంతమంది అధికారులు చేస్తున్న అక్రమాల గురించి గౌరవ సభ్యులు చెప్పారు. వారిపై ఎంక్వైరీ చేసి తగిన చర్య తీసుకుంటాం . గత రెండు సంవత్సరాల నుంచి ఎస్ఎన్‌పి గురించి అడిగారు. ఈ ప్రోగ్రాంకు ఎపి ఫుడ్స్ నుంచి, కేర్ నుంచి 88 ప్రాజెక్టులను టేకప్ చేస్తున్నాం . కొత్త ప్రాజెక్టులకు స్టేట్ గవర్నమెంటు ద్వారానే ఈ ఎస్‌న్‌పి ప్రాజెక్టును నిర్వహించబోతున్నాం .

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) ః అధ్యక్షా, ఐసిడిఎస్‌లకు సప్లై చేసే ఆహారం చాలా దుర్వినియోగం అవుతున్న విషయం వాస్తవమేనా? వీటిని చాలా సెంటర్లలో అద్దె భవనాల్లో నడుపుతున్నారు. వాటికి పర్మనెంట్ స్ట్రక్చర్స్ కల్పిస్తున్నారా? లేదా? కొత్త బిల్డింగులను శాంక్షన్ చేస్తున్నారా?

ఉ 9.20

శ్రీమతి ఎస్.సరస్వతిః అధ్యక్షా, మేము ఎస్ఎన్‌పి ప్రోగ్రామును టేకప్ చేస్తున్నామనే విషయాన్ని ఇంతకుముందే చెప్పాను. ఎ.పి.ఫుడ్స్ నుంచి కేర్ ద్వారా స్టేట్‌గవర్నమెంట్ ఎస్ఎన్ పి ప్రోగ్రామును నిర్వహిస్తోంది . గౌరవసభ్యురాలు మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలకు బిల్డింగులు లేవని చెప్పారు. ఫేజ్డ్ మేనర్‌లో ఈ అంగన్‌వాడీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ చేస్తున్నాం. కొన్ని తండాలలో అంగన్‌వాడీ కేంద్రాలకు బిల్డింగులు లేవని కూడా చెప్పారు. ట్రైబల్ ఏరియాస్‌లో పాపులేషన్ అయిదు వందలకంటె

తక్కువగా వున్న విలేజెస్‌లో కూడా అంగన్‌వాడీ బిల్డింగులను కన్‌స్ట్రక్షన్ చేయడానికి మేము సిద్ధంగా వున్నాం . ఈవిధంగా దాదాపు ట్రైబల్ ఏరియాస్‌లో ఇప్పటివరకు 29 ప్రాజెక్టులు వున్నాయని గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

## జంతువులలో ''ట్రైపారోసోమియాసిస్'' వ్యాధి

**క్వశ్చన్ నెం . 67(1542)**

**డా.జి.ఉమ (తెనాలి) :** గౌరవనీయులైన పశు సంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని జంతువులకు ట్రయిపోరోసోమియాసిస్ అనే వ్యాధి సోకుతున్న మాట నిజమేనా?
ఆ) అయితే, రాష్ట్రంలో ఈ వ్యాధిని నివారించి, పులులు, తదితర జంతువుల ప్రాణాలను కాపాడడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పశు సంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి(శ్రీ నిమ్మల కిష్టప్ప)**

అ) ''ట్రయిపోరోసోమియాసిస్'' అనే వ్యాధి రాష్ట్రంలో అక్కడక్కడ ప్రబలి వుంది. అంతకు మినహా, వ్యాధి అంతటా వ్యాప్తి చెందుతున్నదనే మాట వాస్తవం కాదు.
ఆ) వ్యాధిని నివారించి, నియంత్రించడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నది.

**డా.జి.ఉమః** అధ్యక్షా, రాష్ట్రంలో ఈ ట్రయిపోరోసోమియాసిస్ అనే వ్యాధి సోకిన పశువుల సంఖ్య ఎంత? పశువులు ఏమైనా మరణించాయా? వ్యాధి సోకిన పశువులకు ఎంత సమయంలో వైద్య సహాయం అందించివలసిన అవసరం వుంది? ముందు జాగ్రత్తగా డాక్టర్లు చర్యలు తీసుకోవడానికి వారికి ఏమైనా సూచనలు ఇవ్వడం జరిగిందా? ఈ వ్యాధి రాకుండా ప్రివెంట్ చేయడానికి వ్యాక్సినేషన్ కనుగొన్నారా? వ్యాధి నివారణకు మందులు వాడవలసిన అవసరం వుంది కాబట్టి ఆ మందులు అన్ని ప్రభుత్వ పశు వైద్య శాలల్లో అందుబాటులో వున్నాయా? లేవా? ఈవిషయాల గురించి దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డిః** అధ్యక్షా, ఈ వ్యాధిని అరికట్టడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రిగారు తన సమాధానంలో చెప్పారు. ఈవిషయం గురించి ప్రశ్నలోనే చాలా స్పష్టంగా అడగడం జరిగింది. Action taken by the Government to prevent the disease and save the lives of tigers and other animals in the state. ఈరోజు అడవుల్లో వున్న పులులకు, అడవి జంతువులకు ఈ వ్యాధి ఎంతవరకు వ్యాపించిందనే విషయాన్ని సర్వే చేయడానికి మీదగ్గర ఏదైనా యంత్రాంగం వుందా? వుంటే, మీరు ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? మన రాష్ట్రంలో ఈ పద్ధతి కనిపించడం లేదు కాని ప్రక్క రాష్ట్రాల్లో అడవి జంతులకు వచ్చే వ్యాధులను కంటెయిన్ చేయడానికి ఫారెస్ట్ డిపార్టుమెంట్ మరియు యానిమల్ హజ్‌బెండ్రీ వాళ్లు ఇద్దరూ కలసి కొన్ని చర్యలు తీసుకుంటున్నారు. అటువంటి కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో వుండే లైవ్‌స్టాక్ అంటే ఇళ్లలో వుండే పశువులతోబాటు అడవిలో వున్న జంతువులకు కూడా వర్తింపజేయడానికి మీరు ఏమైనా చర్యలు తీసుకుంటారా?

**శ్రీ నిమ్మల కిష్టప్ప (గోరంట్ల) :** అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ఉమగారు అడిగిన దానికి సంబంధించి, రాష్ట్రంలో ఈ సంవత్సరం అనంతపురం జిల్లాలో దాదాపు నాలుగు గ్రామాల్లో ఎనిమిది పశువులకు ఈ వ్యాధి సోకింది. పశువులు మరణించిన సందర్భాలు ఎక్కడా లేవు . ఈవ్యాధిని ప్రివెంట్ చేయడానికి వ్యాక్సినేషన్ కనుగొన్నారా? అని అడిగారు. వ్యాక్సినేషన్ అంటూ ఏమీ లేదు. వ్యాధి వచ్చిన తర్వాత నయం చేయడానికి మందులున్నాయి. మందులు వాడడం వల్ల ఈ వ్యాధి నయం అవుతోంది.

అదే విధంగా సురేష్‌రెడ్డిగారు మాట్లాడుతూ, అడవిలో వుండే పులులకు తదితర జంతువులకు ఈవ్యాధి సోకుతోందన్నారు. ఈవిషయం గురించి ఫారెస్ట్ డిపార్టుమెంట్ వారు చూసుకుంటారు. మనం దీన్ని టేకప్ చేయడం లేదు. ఇతర రాష్ట్రాల్లో ఫారెస్ట్ డిపార్టుమెంట్ మరియు యానిమల్ హజ్‌బెండ్రీ వాళ్లు ఇద్దరూ కలసి చర్యలు తీసుకుంటున్నారని వారు చెప్పారు. ఆ పద్ధతి ఈ రాష్ట్రంలో లేదు. అడవిలో వున్న జంతులకు వ్యాధులు సోకితే ఫారెస్ట్ డిపార్టుమెంట్ వారే సెపరేట్‌గా ఆ జంతువులకు ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

**శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డిః** పులుల గురించి, అడవిలో వున్న ఇతర జంతువుల గురించి కూడా క్వశ్చన్‌లో అడగడం జరిగింది. దానికి మంత్రిగారు సరైన సమాధానం చెప్పడం లేదు.

**మేడమ్ స్పీకర్ః** మీరు( యానిమల్ హజ్‌బెండ్రీ), ఫారెస్ట్ డిపార్టుమెంట్ వాళ్లు కలిసి కోఆర్డినేట్ చేసుకుంటారా? అని వారు అడిగారు.

**శ్రీ నిమ్మల కిష్టప్పః** అధ్యక్షా, నేను నా నా సమాధానంలో అడవిలో వున్న పులుల గురించి, జంతువుల గురించి సమాధానం చెప్పలేదు, కేవలం లైవ్‌స్టాక్ గురించే చెప్పాను, దయచేసి గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. అయితే అడవుల్లో ఎక్కడైనా జంతువులకు ఇటువంటి వ్యాధులు వచ్చినపుడు ఫారెస్ట్ డిపార్టుమెంట్ వారు మన విబిఐ ద్వారా బ్లడ్ శ్యాంపిల్స్ పంపించి వ్యాధి నిర్ధారణ చేసుకోవడం జరుగుతోంది. ఆవిధంగా యానిమల్ హజ్‌బెండ్రీ, ఫారెస్ట్ డిపార్టుమెంట్ కోఆర్డినేట్ చేసుకుంటున్నాయని మనవి చేస్తున్నాను.

**శ్రీమతి జి. మరియా కుమారి (నిడుమోలు) :** మేడమ్ స్పీకర్, జంతువులకు సోకుతున్న ట్రయిపోరోసోమియాసిస్ అనే వ్యాధి మనుష్యులకు కూడా సోకే అవకాశం ఏమైనా వుందా? వుంటే మనం తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? దయచేసి మంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

**డా .ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డిః** అధ్యక్షా, ఈ ట్రియిపోరోసోమియాసిస్ అనే రోగం బ్యాక్టీరియల్ డిసీజా, లేక వైరల్ డిసీజా? మంత్రిగారు తెలియజేయాలి. అసలు దానికి మందు వుందా? ఈ ట్రయిపోరోసోమియాసిస్ వల్ల అఫెక్ట్ అయిన పశువులకు, అదేవిధంగా అడవుల్లో అఫెక్ట్ అయిన జంతువులకు ఏవిధంగా ట్రీట్‌మెంట్ చేస్తారు? వాటిని పట్టుకుని ట్రీట్‌మెంట్ చేస్తారా? లేక వాటి వెంటబడి చేస్తారా? మంత్రిగారు దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్) :** అధ్యక్షా, అదిలాబాదు జిల్లాలో ఈ ట్రయిపోరోసోమియాసిస్ వ్యాధి వల్ల పశువులు, అదేవిధంగా గొర్రెలు చాలా చనిపోయాయి. వాస్తవానికి అదిలాబాదు జిల్లాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోకంటె ఎక్కువగా యానిమల్ పాపులేషన్ వుంది. కాని రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కంటే ఇక్కడ పశువైద్య శాలలు మాత్రం చాలా తక్కువగా వున్నాయి. ఈవిధంగా వ్యత్యాసం ఎందుకు వుందో మంత్రిగారు చెప్పాలి. అదిలాబాదు జిల్లాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోకంటె పులుల సంఖ్య ఎక్కువగా వుంది. కాబట్టి ఇటువంటి వ్యాధులు పులులకు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలి. కొంతమంది నార్త్ ఇండియా నుంచి

పులులను వేటాడి వాటిని హతమార్చి చర్మాన్ని తీసుకొని పోయి అమ్ముకుంటున్నారు. కాబట్టి దీన్ని అరికట్టడానికి ఫారెస్ట్ డిపార్టుమెంట్ వారితో కలిసి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అదేవిధంగా మాజిల్లాలో పశువైద్య శాలలు ఎందుకు తక్కువగా ఏర్పాటు చేశారో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ నిమ్మల కిష్టప్ప:** అధ్యక్షా, గౌరవసభ్యురాలు మాట్లాడుతూ, పశువులకు సోకిన ఈ వ్యాధి మనుష్యులకు కూడా సోకే అవకాశం వుందా? అని అడిగారు. వాస్తవానికి పశువులనుంచి మనుష్యులకు ఈ వ్యాధి సోకే అవకాశమే లేదు. అదేవిధంగా గౌరవసభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఈరోగం ఏవిధంగా వస్తుంది అని అడిగారు. వ్యాధి సోకిన జంతువులో వున్న లిబనోసిస్ అనే కీటకం మరో జంతువును కుట్టడం వల్ల ఇది వ్యాప్తి చెందుతుంది. అలాగే ఇంద్రకరణ్ రెడ్డిగారు మాట్లాడుతూ, పశువైద్యశాలలను పెంచుతారా? పులుల ప్రొటెక్షన్, వాటి చర్మాల గురించి అడిగారు. పులుల విషయం ఫారెస్ట్ మినిష్టర్‌గారు చెబుతారు, ఇపుడు ప్రశ్న ట్రయిపోరోసోమియాసిస్ మీద కాబట్టి పశువైద్య శాలల గురించి సెపరేట్‌గా మరో ప్రశ్న వేస్తే సమాధానం చెప్పడం జరుగుతుంది.

**శ్రీ డి.నాగేందర్:** స్పీకర్ మేడమ్, నాకు ఒక చిన్న సందేహం వుంది. అసలు ఈ ట్రయిపోరోసోమియాసిస్ అంటే ఏమిటో మంత్రిగారు చెబుతారా? అదొక్కటే నా సందేహం, ఎందుకంటే మంత్రిగారు యానిమల్ హజ్‌బెండ్రీ పోర్ట్‌ఫోలియోను నిర్వహిస్తున్నారు కాబట్టి అదేమిటో చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ పి.నిమ్మల కిష్టప్ప:** ఏదైనా పశువుకు ఈ వ్యాధి వచ్చినపుడు, నాగేందర్‌గారిని నావెంట తీసుకెళ్లి ఆ వ్యాధి ఏమిటో చూపిస్తాను.

**MADAM SPEAKER:** Question No.1641 is postponed at the request of the Member. Now, it is 9.30 A.M. and now onwards I will allow only single supplementary.

## శారీరక వికలాంగులకు రిజర్వేషన్లను అమలుచేయకపోవుట

**క్వశ్చన్ నెం .69(2037)**

**సర్వశ్రీ జి.ఎస్.ఎస్.శివాజి (సోంపేట) , కె.అచ్చన్నాయుడు, పి.రాములు (అచ్చంపేట) :** గౌరవనీయులైన గిరిజన, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో వికలాంగులకు రిజర్వేషను నియమాన్ని సక్రమంగా అమలుచేయడం లేదన్న మాట నిజమేనా?

ఆ) అయితే, అందుకుగల కారణాలేమిటి?

ఇ) ఇతర సంక్షేమ కమిటీలతో సమానంగా వికలాంగుల సంక్షేమం నిమిత్తం రిజర్వేషన్ నియమాలను, ఇతర సహాయక చర్యలను పటిష్టవంతంగా అమలుచేయడాన్ని పర్యవేక్షించడం కోసం వికలాంగులకు ఉద్దేశించిన ఒక ప్రత్యేక లెజిస్లేటివ్ కమిటిని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా?

**గిరిజన, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎం .మణికుమారి):**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు

ఇ) 1995, వికలాంగుల చట్టంలోని నిబంధనలను అనుసరించి వికలాంగుల సంక్షేమం కోసం రిజర్వేషను నియమాన్ని, ఇతర సహాయ చర్యలను పటిష్టవంతంగా అమలు చేయడాన్ని పర్యవేక్షించడానికి గిరిజన సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి ఛెయిర్‌పర్సన్‌గా రాష్ట్రసమన్వయీకరణ కమిటీని, రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీని ఏర్పాటు చేయడమైనది.

ఉ.9.30

శ్రీ కె . అచ్చన్నాయుడు : వికలాంగులకు రిజర్వేషన్‌ను 3 నుంచి 5 శాతానికి కేంద్ర ప్రభుత్వం పెంచుతున్నట్లు తెలిసింది . దానిని మన ప్రభుత్వం కూడా ఆలోచిస్తున్నదా? ఈరోజు రాష్ట్రంలో 25 లక్షల మంది వికలాగులు వున్నారు . ఈరోజు ప్రభుత్వం వైద్య రంగంలో, పోలీసు రంగంలో , విద్యారంగంలో ఉద్యోగాలను భర్తీచేయడం జరుగుతోంది . భర్తీచేసిన ఉద్యోగాలలో ఖచ్చితంగా వికలాంగులకు కేటాయించిన రిజర్వేషన్ సరిగా పాటించడం లేదు . మంత్రిగారి సమాధానంలో పాటిస్తున్నట్లు చెప్పారు . పాటిస్తే ఈ ఉద్యోగాల్లో ఎంతశాతం రిజర్వేషన్స్ పాటించారు? ఇంతవరకు ఎన్ని ఉద్యోగాలు వికలాంగులకు కేటాయించారు . రాష్ట్రంలో వికలాంగులకు సంబంధించిన పాఠశాలలు చాలా వున్నాయి . ఇంతవరకు వా టికి నిధులు మంజూరు కాక వారు చాలా దయనీయ స్థితిలో వున్నారు . కాబట్టి మంత్రిగారు వెంటనే చొరవతీసుకుని మానవతా ధృక్పథంతో ఆ పాఠశాలలకు నిధులు మంజూరు చేసి, ఆదుకోవాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇళ్ల కేటాయింపుల్లో కూడా వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పించే ఆలోచన ప్రభుత్వం దగ్గర వుందా? వీటికి అన్నిటికి స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీమతి ఎం . మణికుమారి : గౌరవసభ్యులు అడిగిన విధంగా త్రి పర్సెంటు రిజర్వేషన్ అమలు జరుగుతున్నది . కేంధ్ర ప్రభుత్వం లో చేసినట్లయితే ఆ విధంగా తప్పకుండా ఇక్కడ కూడా చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను . 3 పర్సెంటు రిజర్వేషన్ అన్ని డిపార్టుమెంట్లులో అమలు జరుగుతున్నది . మొన్న 2000 సంవత్సరంలో డిఎస్‌సిలో 1282 పోస్టులను వారికి నోటిఫైచేయడం జరిగింది . అందులో 999 మందిని భర్తీచేయడం జరిగింది . మిగిలిన వాటిని పరిశీలిస్తాము . అదేవిధంగా వికలాంగులకోసం ప్రత్యేకమైన ఆఫీసుల్లో విధులను సక్రమంగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో వెంటనే ఆపోస్టులలో పంపించడం జరుగుతున్నది .

## కేబుల్ ఆపరేటర్లు ఎలక్ట్రిక్ స్థంభాలను వాడుకొనుట

ప్ర . నెం . 70(1323)

శ్రీ .డి . నాగేందర్: గౌరవనీయులైన ఇంధ న శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) కేబుల్ ఆపరేటర్లు విద్యుత్ స్థంభాలన వినియోగించుకొనేందుకు ప్రభుత్వం ఏదైనా అనుమతిని ఇచ్చిందా?

ఆ) అయితే, ఏ ప్రాతిపదికపై అనుమతిని ఇచ్చింది .

**ఇంధన శాఖ మంత్రి (శ్రీ కె. సుబ్బారాయుడు ) :**

అ) ఎపి . ట్రాన్సుకో ఎటువంటి నిర్దిష్టమైన అనుమతిని ఇవ్వనప్పటికీ, కేబుల్ ఆపరేటర్లు విద్యుత్ స్థంబాలను వినియోగించుకుంటున్నారు .

ఆ) ఎపి . ట్రాన్సుకో ముఖ్యమైన నగరాలు, పట్టణాలలో ఫైబర్ ఆప్టిక్ కేబుల్ నెట్‌వర్కు ద్వారా సమాచార వ్యవస్థను ఏర్పాటుచేయడం ఎంతవరకు సాధ్యమో అనే విషయాన్ని పరిశీలిస్తున్నది . దానివల్ల, ఆ వ్యవస్థను వాయిస్, వీడియో, రిమోట్ మీటర్ రీడింగ్, డేటా , లోడ్ మేనేజ్‌మెంటు మొదలైనటువంటి అనేక ప్రయోజనాలకు ఉపయోగించవచ్చును . స్థంబాలను ఏదేని ఒకానొక ప్రయాజనం కోసం ఉపయోగించడానికి అప్పగించడం వాంఛనీయం కాదనీ, భవిష్యత్తులో బహుళ ప్రయోజక కార్యకలాపాల వినియోగానికి అవరోధంగా పరిణమించవచ్చునని కనుగొనడం జరిగింది . అయితే, ప్రస్తుతం వినియోగించు కుంటున్నందుకు సబబైన తాత్కాలిక అద్దెలను నిర్ణయించే అంశం ఎపి . ట్రాన్సుకో పరిశీలనలో వుంది .

శ్రీ డి . నాగేందర్ : మేడమ్ స్పీకర్ , మీరు సప్లయి చేసే ఎలక్ట్రిసిటి పోల్స్ సబ్‌స్టాండర్డుగా వున్నాయి . కండక్టర్సును బేర్‌చేసి కెపాసిటి వాటికి లేదు . అంత భారాన్ని మోయలేనప్పుడు, అదనంగా ఈ కేబుల్ వైర్స్ రావడం అవన్ని కూడా, చాలా రకరకాలుగా వున్నాయి . మంత్రిగారు ఇదే సభలో దీని గురించి ఒక చట్టాన్ని తెస్తామని చెప్పారు . ఇటువంటి ఆపరేటర్సుపై ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సు వేయాలి . దాని వల్ల లోకల్‌బాడీస్‌కు, మునిసిపాలిటిస్‌కు, కార్పొరేషన్స్‌కు ఆదనంగా ఆదాయం వచ్చే అవకాశం వుంది . కాబట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు . మీరు ఇప్పటివరకు కమ్మర్షియల్ టాక్సు డిపార్టుమెంటుకు, ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సు వేయడానికి ఏమైనా డైరెక్షన్స్ ఇచ్చారా? హైదరాబాదు సిటిలో ఏవి అయిత్తె మెయిన్ రోడ్డు మీద వున్న పోల్సు ను అండర్‌గ్రౌండు కేటుల్స్ వేసి ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం దగ్గర వుందా? ఇంటర్నల్ వైర్స్ వల్ల ఈ ఏరియాలలో ఎక్సిడెంట్సు జరిగి ఎన్నో ప్రాణాలు పోయిన సందర్భాలున్నాయి . కాబట్టి, అండర్‌గ్రౌండు కేబుల్స్ ద్వారా డొమెస్టిక్ కన్స్యూమర్స్‌కుగాని, కమర్షియల్‌వారికి గాని స్ట్రీట్ లైట్లను అండర్‌గ్రౌండు కేబుల్స్ ద్వారా ప్రొవైడ్‌చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె . సుబ్బారాయుడు : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినట్లుగా పోల్సు అన్ని కూడా నాణ్యత లేకుండా వుంటె, ఖచ్చితంగా చర్య తీసుకుంటాము . ఎటువంటి అనుమానం లేదు . ఎల్‌టి . లైను పోలు 25 అడుగులు వుంటుంది . దీనికి ఎవరు అయినా కేబుల్ వేసుకుంటె, పై నుంచి మూడున్నర అడుగుల కిందికి, మరియు గ్రౌండు నుంచి 1 8 అడుగుల ఎత్తుకు పెట్టుకునే విధంగా ఖచ్చితంగా విధానాలున్నాయి . ఎవరు అయినా ఆలాచేయకపోతే వారి మీద ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాము . అయితే, ఈ కేబుల్ ఆపరేటర్స్ ఈనాడు కాదు 1992 నుంచి దీన్ని ఈ విధంగా పోల్సును ఉపయోగించుకునే విషయం గౌరవసభ్యులకు తెలియచేసుకుంటున్నాను . ముఖ్యంగా, కొన్ని ప్రాంతాలలో పోల్సు లేకుండా అండర్‌గ్రౌండు కేబుల్సు వేయాలని చెప్పడం జరిగింది . కొన్ని సిటిస్‌లో కొన్ని కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడ అండర్ గ్రౌండు కేబుల్స్ వేయడం జరిగింది . ఇది ఖర్చుతోకూడుకున్న పని . దాని గురించి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది .

శ్రీ డి . నాగేందర్ : మేము ఏమిచెప్పుతున్నామంటె, పైన కండక్టర్సు వుండడం, తరువాత వీరి వైర్లు వుండడం వల్ల ఎక్సిడెంట్సు జరుగుతున్నాయి . అండర్ గ్రౌండు కేబుల్స్‌ను అసెంబ్లిముందు, బుద్ధపూర్ణిమ, నెక్లెసు రోడ్డు ప్రాంతాలలో వేయడం జరిగింది . అట్లాగే అన్ని చోట్ల వేయాలి . సబ్‌స్టాండర్డు పోల్సు లేవని చెప్పారు . నేను

చూపిస్తాను . రస్టుపట్టిపోయాయి . వంగిపోయాయి . కాబట్టి మీరు దయచేసి, అండర్‌గ్రౌండు కేబుల్ సిస్టమ్ ద్వారా కరెంటును సప్లయి చేసే ఆలోచన వుందా? డబ్బు లేదు అన్న సంగతి – బ్యాంక్రప్టు అన్న సంగతి అందరికి తెలిసిందే .

శ్రీ కె . సబ్బారాయుడు : ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, అండర్‌గ్రౌండు సిస్టమ్ ఎంతవరకు చేయగలమో ఆలోచించి చేయడానికి తప్పనిసరిగా ప్రయత్నం చేస్తాము . ఎల్‌టి పోల్సు 25 అడుగులు ఉంటుంది . హెచ్‌టి పోల్సు 32 నుంచి 41 అడులుగు హైటు వుంటుంది . ఇటువంటి పరిస్థితుల్లో కేబుల్స్ పైనుంచి కిందికి మూడున్నర అడుగులు కిందికి వేయాలి . అలాగే లాండు నుంచి పైకి 1 8 డుగులలో వేయాలి . అపుడు ప్రమాధాలు జరగడానికి అవకాశం వుండదు . అ విధంగా లేకుంటె, వెంటనే వాటిని తొలగించడానికి ఏక్షన్ తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . కొన్ని చోట్ల వంగిపోయిన , పడిపోయిన పోల్సు వుండవచ్చు . అవి 30 – 40 సంవత్సరాల క్రితం వేసినవి వుండవచ్చు . అటువంటి పోల్సును తక్షణమే మార్పు చేసి, కొత్తవి ఏర్పాటు చేస్తామని తెలియచేస్తున్నాను .
ఉ.9.40

## కర్నూలు జిల్లా బన్నూరు వి.ఎ.ఓ.చే అనుసూచిత జాతి (చెంచు)కి చెందిన వ్యక్తిపై దౌరజన్యం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.70–ఎ( 2783 ఆర్).

సర్వశ్రీ బి. రాజశేఖర రెడ్డి (నందికొట్కూరు) , పి. పుల్లారావు (చిలకలూరిపేట) , వై. వీరాంజనేయులు (సత్తెనపల్లి) గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) కర్నూలు జిల్లా, జె.బంగ్లో మండలం, బన్నూరు గ్రామ పరిపాలక అధికారి షెడ్యూలు తెగల (చెంచు) కులానికి చెందిన వ్యక్తిపై దౌర్జన్యం చేసిన విషయం నిజమేనా?

ఆ) అయితే, ఆ విషయంపై తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్)**

అ) అవునండీ.
ఆ) ఐ.పి.సిలోని 34వ సెక్షనుతో పాటు 355,506,323 సెక్షన్లు మరియు ఎస్.సి మరియు ఎస్.టి చట్టంలోని 3 (1) x సెక్షన్ల క్రింద జె.బంగ్లో పోలీసు స్టేషనులో 21.11.2000 తేదీన నేరం నెం.55–2000గా ఒక కేసును నమోదు చేయడమైనది. ఈ కేసు దర్యాప్తులో ఉన్నది.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి ః మేడమ్ స్పీకర్, జె.బంగ్లో మండలంలో గల బన్నూరు గ్రామ వి.ఎ.వొ దాదాపు 3 నెలల క్రితం ఒక చెంచు కమ్యూనిటీకి చెందిన చెంచు వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని తన ఇంటికి తీసుకుపోయి, తన యొక్క తలార్లతో పాటు తీసుకుపోయి, చెప్పుతో కొట్టి, కులం పేరుతో దూషించిన కేసు నమోదయింది. దీనిని మంత్రి గారు కూడా అంగీకరిస్తున్నారు. ఇంత వరకూ చార్జిషీటు కూడా పెట్టలేదు. దాదాపు 90 రోజులు ఇప్పటికి అయింది. అయినా ఛార్జిషీటు పెట్టకపోవడమే కాకుండా, ఇంత వరకూ వి.ఎ.వొను అరెస్టు చెయ్యలేదు. వి.ఎ.వొ కొట్టిన తరువాత కేసు రిజిస్టర్ అయిన తరువాత, మేజిస్ట్రేటు వద్దకు తీసుకుపోయి 164 రూల్ క్రింద స్టేట్‌మెంట్ రికార్డు చేశారు, అయినా దాని మీద కూడా ఇంత వరకూ యాక్షన్ తీసుకోలేదు.

వి.ఎ.వొ మీద ఇంతవరకూ యాక్షన్ తీసుకోకపోవడం వల్ల అక్కడి ట్రయిబల్స్‌కు ఏ మాత్రం రక్షణ లేదు అనే విధంగా అన్ని గ్రామాలలో ప్రచారం ఉంది. అతని మీద యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది.దానికి ఎందుకు డిలే జరుగుతోంది? హోం మంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఎప్పుడు అతడిని అరెస్టు చేస్తారు? ఎస్.టిలకు న్యాయం చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌ః అతను కంప్లయింట్ చెయ్యగానే వెంటనే కేసు రిజిస్టర్ చేశారు. ఇన్వెస్టిగేషన్‌లో ఉంది. ఎవిడెన్స్ లభించక, కొంత లేటయింది అనే సమాచారం నాకు పంపారు. సభ్యులు నా దృష్టికి తెచ్చారు కనుక వెంటనే నేను మాట్లాడి, తగిన విధంగా చర్య తీసుకోమని చెప్పడం జరుగుతుంది.

## నెల్లిమర్ల పి హెచ్.సి.కి వైద్యులను, సిబ్బందిని పోస్టు చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 70–బి(2783– వి).

శ్రీ పి. సాంబశివ రాజు (సతివాడ) , డా. జి. కుతూహలమ్మ గౌరవ నీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 1994 లో 30 పడకల ఆసుపత్రి స్థాయికి పెంచిన విషయం నిజమేనా?
ఆ) స్థాయిని పెంచిన ఆసుపత్రి భవనం పూర్తి అయిందా?
ఇ) అయితే, తగినంత మంది డాక్టర్లను, సిబ్బందిని నియమించారా?
ఈ) లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

### ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( డా. ఎస్. అరుణ)

అ) అవునండీ
ఆ) అవునండీ
ఇ) లేదండీ
ఈ) అదనపు సిబ్బంది, పరికరాల మంజూరు కోసం ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

శ్రీ పి. సాంబశివరాజుః మేడమ్, నెల్లిమర్ల, విజయనగరం జిల్లాలో ప్రధాన పట్టణం. అర్బన్ ఏరియా. ప్రభుత్వం పి.హెచ్.సిని అప్‌గ్రేడ్ చేసి 30 పడకల హాస్పటల్‌గా చేశారు. రు. 70 లక్షలు ఖర్చు చేసి, విశాలమైన భవనాన్ని నిర్మాణం చేశారు. కానీ దానికి కావలసిన సిబ్బందిని, డాక్టర్స్‌ను ఈ రోజుకీ మంజూరు చెయ్యలేదు. నేను శాసన సభ ఎన్నికలయిన దగ్గర నుంచీ పర్స్యూ చేస్తున్నప్పటికీ, ఆ ప్రతిపాదనలు ఆమోదం కాలేదు. దాని వల్ల రోగులకు ఇబ్బందిగా ఉంది. వారు బయటకు వెళ్లవలసి వస్తున్నది. భవనం కూడా వాడకం లేక పాతపడిపోతున్నది. త్వరగా సిబ్బందిని మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటారా? డాక్టర్లను ఎప్పుడు నియామకం చేస్తారు?

డా. ఎస్. అరుణః 1994లో ఈ పి.హెచ్.సిని 30 పడకల హాస్పటల్ క్రింద మంజూరు చేశారు.రు. 160 లక్షలతో బిల్డింగ్ నిర్మాణం చేశారు. 2.12.2000న అప్‌గ్రేడ్ అయిన తరువాత సంబంధిత శాఖకు ఆ భవనాన్ని అప్పగించారు. 14 పి.హెచ్.సిలకు సిబ్బందిని ఇవ్వాలని ప్రతిపాదనలు వచ్చాయి. అవి పరిశీలనలో ఉన్నాయి. తొందరలోనే ప్రయత్నాలు జరుతాయి.

శ్రీ పి. సాంబశివరాజుః ఈ ప్రతిపాదనలు మంజూరు చేసే లోగా ఆల్టర్‌నేటివ్ సర్వీస్‌స్టాఫ్ అంటే డాక్టర్స్, మిగతా సిబ్బంది, పారా మెడికల్ స్టాఫ్‌ను పోస్ట్ చెయ్యడానికి చర్యలు తీసుకుంటారా?

డా. ఎస్. అరుణః అది కూడా ఎక్సర్‌సైజ్ చేశాము. ఎక్కడయినా  ముగ్గురు, నలుగురు డాక్టర్లు ఉంటే, డిప్లాయ్ చేసి, ఏర్పాటు చెయ్యాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. పారా మెడికల్ స్టాఫ్‌ని కూడా కాంట్రాక్ట్ బేసిస్ మీద నియమించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

డా.  జి. కుతూహలమ్మః రాష్ట్రంలో 1994లో పి.హెచ్.సిలను 30 పడకల హాస్పటల్ స్థాయికి పెంచడం జరిగింది. కొన్నిటికి బిల్డింగ్స్ మంజూరు చెయ్యడం, కొన్ని నిర్మించడం, కొన్నిటిని హ్యాండోవర్ చెయ్యడం అన్నీ జరిగాయని చెప్పారు.  ఈ మధ్యన మేము పి.ఎ.సి కమిటీతో విజయనగరానికి వెడితే, అక్కడ చాలామంది మహిళలు వచ్చి, హస్పిటల్‌లో డాక్టర్స్ లేక విశాఖపట్నం వెళ్లవలసి వస్తున్నదని, దాని వల్ల గ్రామీణులకు చాలా ఆర్థిక భారం కలుగుతోందని, వెంటనే సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలని చెప్పారు. మంత్రిగారు అన్నారు. త్వరలో సిబ్బందిని వేస్తామన చెప్పారు. డాక్టర్స్‌ను, పారా మెడికల్ సిబ్బందిని ప్రభుత్వం ఇటీవల ప్రకటిస్తున్న విధంగా, ప్రయివేటుగా అంటే కాంట్రాక్ట్ బేసిస్ మీద నియామకం చేస్తారా? లేకపోతే ప్రభుత్వ పరంగానే నియామకం చేస్తారా? 1994 తరువాత ఎన్ని పి.హెచ్.సిలను 30 పడకల హాస్పటల్ స్థాయికి పెంచారు? ఎన్నిటిని భవన నిర్మాణాల కోసం మంజూరు చేశారు, ఎన్నిటికి నిధులు విడుదల చేశారు, ఎన్నిటికి భవనాలను నిర్మించడం పూర్తి అయింది అనే వివరాలు చెబుతారా? 30 పడకల హాస్పటల్ స్థాయికి పెంచిన వాటిలో ఎక్స్‌రే ప్లాంట్స్, ఖరీదయిన యంత్రాలను మంజూరు చేస్తున్నారు. వాటిని ఆపరేట్ చేసి, ఉపయోగానికి తెచ్చే విధంగా సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తారా?

డా. ఎస్. అరుణః నెల్లిమర్లకు సంబంధించి అడిగారు. ఆ సమాధానం చెప్పాను. కుతూహలమ్మ గారు అడిగిన దానికి ఆల్‌రెడీ చెప్పాను. అప్‌గ్రేడ్ చేసిన వాటికి ఎక్స్‌రే మెషిన్స్ అన్నీ కూడా కిర్లోస్కర్ కంపెనీ ద్వారా తెప్పించాము. వాటిని కంబైన్డ్ ఇన్స్‌పెక్షన్‌కు పంపాము. అది పూర్తి కాగానే ఇస్తాము. నిధులు ఉన్నాయి. వెంటనే పంపేందుకు చర్యలు తీసుకుంటాము. డాక్టర్స్ నియామకాలకు సంబంధించి 626 మంది డాక్టర్స్‌ను రూరల్ ఏరియాస్‌కు పంపాలని ప్రతిపాదిస్తే, 50 శాతం మంది జాయిన్ అయినారు, చాలా మంది జాయిన్ కాలేదు. దాని వల్ల కాంట్రాక్ట్ బేసిస్‌లో రాబోయే కాలంలో  డాక్టర్స్ కొరత తీర్చడానికి నియామకాలు చేసుకోవాలని ఆలోచిస్తున్నాము. ఆ రకంగా చేస్తే రూరల్ ఏరియాస్‌లో మహిళలకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. 50 శాతం మందిని కాంట్రాక్ట్ బేసిస్‌లో నియామకం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మేడమ్ స్పీకర్ః  జీరో అవర్.

**సభా కార్యక్రమము**

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి): మేడమ్, నేను ప్రివిలేజ్ నోటీసు ఇచ్చాను. 148 రూల్ క్రింద బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ ఇన్ ది హవుస్ ఇచ్చాము. దానిపై చెప్పనివ్వండి. We have given a privilege notice under rule 148 for breach of privilage of the House.

Madam Speaker: Yes. I have received it. Please resume your seat.

SRI Y. RAMAKRISHNUDU: I have received the copy of the privilege notice given by the Hon'ble Members regarding the differences between Economic Survey of 1999-2000 and Economic Survey of 2000-2001. We have got them verified. Whatever the Members had pointed out is absolutely correct. For the lapse I express my apology. So, with regards the same I would like to place my statement on the Floor of the House.

ఉ. 9.50

Madam Spaker, I wish to bring to your kind notice that there is some controversy on the data furnished in the Economic Survey Report 2000-2001 pertaining to Foreign Direct Investment. It was reported that 606 FDI proposals were received with an investment of Rs. 967475.41 lakhs and 167 units were grounded with an investment of Rs. 111381.88 lakhs from the year 1991 to till 1999 as furnished by Commissioner of Industries (Table-4.9 at para 65 of Economic Survey 1999-2000). However, in the Economic Survey Report of 2000-2001 it was reported that 518 FDI proposals were received with an investment of Rs. 1057874.08 lakhs and 142 units were gone into production with an investment of Rs. 175284.19 lakhs (Tablke-6.9 at para 68 of Economic Survey 2000-2001). Thus there is a variation in the figures furnished in the reports. Having realised the mistake in figures furnished for the year 1999-2000 a thorough verification was done by Commissionerate of Industries, rectified the mistakes and finally gave the actual figures for 2000-2001. The mistake committed during the year 1999-2000 is regretted and there is no intention whatsoever to mislead the Hon'ble Members on this issue. I assure the Hon'ble Speaker that such mistakes will not recur in future.

DR. G. CHINNA REDDY: Not only the total. మీరు ఇయర్‌వైజ్ స్టాటిస్టిక్స్ చదవండి.

మేడమ్ స్పీకర్ : మినిస్టర్‌గారు చెప్పవలసింది చెప్పారు.

డా. జి. చిన్నారెడ్డి : మంత్రిగారు టోటల్స్ చదువుతున్నారు. ఇయర్‌వైజ్ స్టాటిస్టిక్స్ చదవమంటే నేను చదువుతాను. మీరు నిన్నటి రోజున ఇంగ్లీష్‌లో ప్రచురించిన బడ్జెట్ స్పీచ్ కరెక్టు అని, తెలుగు బుక్ తప్పు అని చెప్పారు. ఆ తరువాత ఎకనామిక్ సర్వేలో ఎఫ్.డి.ఐ. స్టాటిస్టిక్స్‌ల్లో తప్పులు దొర్లాయి. బడ్జెట్‌కు ఒక శాంక్టిటి ఉంటుంది. ఇక్కడమే ఇలా ప్రభుత్వం తరఫున ల్యాప్సెస్ జరుగుతుంటే ఎట్లా? ప్రతి దినం ఇలా ఒక్కొక్క ఎర్రాటా ఇచ్చుకొంటూ పోతే ఎట్లా? Madam Speaker, you please direct the Hon'ble Minister for Finance to revise the figures and they present it to the august House.

SRI Y. RAMAKRISHNUDU: As the Hon'ble Member pointed out, there was variation in the figures. The figures are corrected and we have reissued them and published them in the Economic Survey Report for the year 2000-2001.

DR. G. CHINNA REDDY: Action must be initiated against the officers who are responsible for such mistakes.

శ్రీ డి.నాగేందర్ : మేడమ్, చిన్నారెడ్డిగారి ఉద్దేశ్యం ఏమిటంటే, దీనికి ఎవరయితే బాధ్యుల్లో వారి మీద యాక్షన్ తీసుకోమని. మంత్రిగారు దీనికి బాధ్యులు కాదని మాకు కూడా తెలుసు.

SRI Y. RAMAKRISHNUDU: The Economic Survey Report is in no way concerned with the Budget document. However, as a matter of convention, this report is presented to the august House. The variations are corrected and necessary action will be initiated against the concerned officers.

## జీరో అవర్

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు) : మేడమ్ నేను చెప్పబోయే అంశం మున్సిపల్ శాఖ మంత్రిగారికి సంబంధించినది. మంత్రిగారు ఇక్కడ లేరు.

మేడమ్ స్పీకర్ : ఎవరో ఒకరు నోట్ చేసుకొంటారు. మీరు చెప్పండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అధ్యక్షా, నెల్లూరు నియోజకవర్గం మొత్తం కూడ 99 శాతం మున్సిపల్ పరిధిలోనే ఉంది. 44 వార్డులతో దాదాపు 66 చ.కి.మీ. విస్తీర్ణం కల్గి, 3,50,000 జనాభాను కలిగి ఉన్నది. అయితే ఈ పట్టణంలో దాదాపు 15 రోజుల నుండి ప్రజలు ముఖ్యంగా చిన్న పిల్లలు కలరా, డయేరియా వ్యాధికి గుర్తై ఆసుపత్రి పాలవుతున్నారు. వివిధ హాస్పిటల్స్‌లో ఇప్పుడు దాదాపు 200 నుండి 400 మంది పిల్లలు అడ్మిట్ అయి ఉన్నారు. ఎక్కువుగా ఈ చిన్న పిల్లలు రేబాల హాస్పిటల్, రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలో ఎక్కువుగా అడ్మిట్ అయి ఉన్నారు. అదే విధంగా దొడ్డ సుబ్బారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్‌లో సెలైన్ బాటిల్స్ లేనందు వల్ల బయట నుండి కొనుక్కొని వచ్చే వారికి మాత్రమే అక్కడ చికిత్స చేయడం జరుగుతున్నది . దీనికంతటికి ముఖ్య కారణం నెల్లూరు పట్టణంలో గార్బేజీని రోజుల తరబడి తీయకుండా అట్లాగే నిలవ ఉంచుతున్నారు. అంతేకాకుండా త్రాగే నీటిని క్లోరినైజేషన్ చేయనందువల్ల కూడ ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలో నల్గొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో కూడ నెలకొని ఉన్నాయి. హైదరాబాద్‌లో కూడ అలాగే ఉంది. ఎం.ఎల్.ఏ.ల హాస్టల్స్‌కు సప్లయ్ చేసే మంచి నీటిని కూడ క్లోరినైజేషన్ చేయడం లేదు. నెల్లూరు పట్టణంలో ఉన్న గార్బేజీని 15 రోజుల నుండి తీయకపోవడానికి కారణం మున్సిపల్ కమీషనర్, స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త తనను తిడుతున్నాడు ఇక్కడ ఉండి లాభం లేదనుకొని, మున్సిపల్ కమీషనర్ హైదరాబాద్ వచ్చేశాడు. అదే విధంగా కమీషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయకపోతే మేము రాజీనామా చేస్తామని ఛైర్‌పర్సన్ కూడ హైదరాబాద్‌కు వచ్చేసింది. అదే విధంగా హెల్త్ ఆఫీసర్, మున్సిపల్ కమీషనర్ లేకుండా నేను ఎందుకు ఇక్కడ ఉండి తిట్లు తినాలి అని ఆయన సెలవు పెట్టి తన స్వంత ఊరుకు వెళ్లిపోయాడు ......

మేడమ్ స్పీకర్ : ఎం .ఎల్.ఏ.గారు అసెంబ్లీకి వచ్చేశారు....

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అవునమ్మా, ఎం.ఎల్.ఏ. అసెంబ్లీకి వచ్చాడు. మంత్రిగారేమో, మక్కాకు వెళ్లిపోయాడు . ఇక ఏ విధంగా అక్కడి ప్రజల్ని ఆదుకొంటారు?

మేడమ్ స్పీకర్ : మినిస్టర్‌గారు వచ్చిన తరువాతే అడగవలసింది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : నేను ఏమి చేస్తానమ్మా, ఇప్పుడు కలరా వచ్చింది. తరువాత రమ్మంటే రాదు కదా!

శ్రీ టి. సీతారామ్ : గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లతాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : ఈయన మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఏమి చేయలేదు. అన్నీ చేస్తామన్నారు. నీ కెందుకు వివేకానందరెడ్డి , 15 రోజుల్లో చేస్తాను కదా అని చెప్పారు. ఈ విషయమై యుద్ధ ప్రాతిపదిక మీద వెంటనే చర్యలు తీసుకోమని చెప్పండి.

శ్రీ టి.సీతారామ్ : అధ్యక్షా, ఈ విషయాన్ని మున్సిపల్ మరియు వైద్య ఆరోగ్యశాఖకు చెందిన ఉభయ శాఖల మంత్రులు, అధికారులు పరిశీలించి, యాక్షన్ కోసం వెంటనే చర్యలు తీసుకోమని చెప్పడం జరుగుతుంది.

جناب سید سجاد:- محترمہ اسپیکر صاحبہ میں آپکی توجہہ حیدآباد میٹروواٹرورکس اینڈ سیوریج بورڈ کی جانب مبذول کروانا چاہتا ہوں. میرے حلقہ کاروان کے وارڈ نمبر 13 میں بہت غریب لوگ رہتے ہیں جن کو پینے کا پانی نہیں ملتا- حکیم پیٹ جو سائبر یا ہائی ٹیک سٹی کے بازو آتا ہے وہاں پر بھی پینے کی پانی نہیں ہے - ایک طرف تو آپ حیدرآباد کو ہائی ٹیک سٹی بنانے کا دعوی کرتے ہیں تو دوسری طرف عوام کو پینے کا بھی میسر نہیں ہے- مغل کے نالہ میں عوام مین لائن کو تبدیل کرنے کے لئے پانچ (-/5) روپیے تک دینے کی سکت نہیں رکھتے کیونکہ وہاں کہ عوام بہت غریب ہیں - میرا حکومت سے مطالبہ ہیکہ وہاں کام کے لئے فنڈ جاری کیا جائے کیونکہ ہم کو وہاں جانے کے لئے ایک مسلہء پیدا ہو رہا ہے وہاں پر عوام پانی کے لئے ترس رہے ہیں- شہر حیدآباد ایک تاریخی شہر ہے اور یہاں عوام کو پینے کا پانی تک میسر نہیں ہے- حکومت کو کرشنا سے پانی لانے کیلئے کئی بار توجہ دلائی گئی- میں حکومت سے مطالبہ کرتا ہوں کہ سٹی ایم ایز کی ایک meeting بلائیں تاکہ پینے کے پانی کا مسلہء حل ہو سکے اور حیدرآباد واٹرورکس اینڈ سیوریج بورڈ کو کام کے لئے فنڈس جاری کریں تاکہ جو مسائل پیدا ہوئے ہیں ان کی یکسوئی ہو سکے اور ہم اپنے حلقہ میں جا سکیں-

ఉ. 10-00

SRI K. VIJAYARAMA RAO: Madam Speaker, I have noted down the matter mentioned by the Hon'ble Member and I will see that it will be passed on to the concerned Minister for taking necessary action.

SRI D. NAGENDER: Are you not aware of this problem. You are also representing the Hyderabad City.

MADAM SPEAKER: Let the Minister answer.

SRI K. VIJAYARAMA RAO: Madam Speaker, the Hon'ble Member has raised the point during the Zero Hour. The matter which he has raised, will be brought to the notice of the concerned Minister for taking necessary action.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) :-అధ్యక్షా, ఇవాళ రాష్ట్రంలో జోగినీ వ్యవస్థ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. మొన్న 17వ తారీఖున మహబూబ్‌నగర్ జిల్లా బొమ్మారావుపేట మండలం పోలెపల్లి గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ జాతరలో ఒక దళిత యువతిని తాడుకు వేలాడదీసి హీనాతి హీనంగా లాగుతూ వుంటే అక్కడ వుండే అధికారులు, మరియు జాతర నిర్వహించే అధికారి కూడా కళ్లు అప్పగించి చోద్యం చూస్తున్నారు తప్ప ఎవ్వరు అడ్డుకోలేదు. అనేక వేల మంది గుంపులుగా చేరి దానిని తిలకిస్తున్నారు. ఒకప్పుడు ఈ జోగినీ వ్యవస్థను నివారించడానికి చట్టం తీసుకువచ్చారు. ఆ చట్టం

చుట్టమై కూర్చుని దళిత, గిరిజన, బలహీన వర్గాల మహిళలను అతి హీనంగా చిత్రవథ చేస్తున్నది. ఆ జోగినీ వ్యవస్థను ఇంకా కొనసాగిస్తున్నారు. దానిని రూపుమాపడానికి ఏమైనా చట్టం చేశారా? ఎందుకంటే ఇది ఎక్కడో మారుమూల ప్రాంతంలో జరగలేదు. హైదరాబాదుకు అతి దగ్గరలోని మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఈ వ్యవస్థ కొనసాగుతోంది. మొన్న పోలెపల్లిలో జరిగిన జాతరలో ప్రత్యంక్షంగా చూశాము. ఆ వ్యవస్థను నివారించడానికి ఏమైనా చర్య తీసుకున్నారా, లేదా?

శ్రీమతి కె. పుష్పలీల :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకోవడం జరిగింది. తగు చర్య తీసుకుంటాము.

శ్రీ కోటా శ్రీనివాసరావు (విజయవాడ-తూర్పు) :-అధ్యక్షా, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం క్రింద గల కృష్ణా, గుంటూరు జిల్లాలలో గల 224 ఎకరాల చిల్లర భూములను లీజుకు ఇవ్వడం జరిగింది. అందులో విజయవాడకు సంబంధించి నంతవరకు 96 ఎకరాల 78 సెంట్లు స్థలాన్ని లీజుకు ఇచ్చారు. ఈ లీజుకు ఇచ్చిన దానిలో 13 ఎకరాల చిల్లర సుమారుగా 14 ఎకరాల వరకు డ్రై ల్యాండ్ క్రింద డిక్లేర్ చేసి కేవలం సంవత్సరానికి రూ. 12,500లు మాత్రమే 50 సంవత్సరాలకు లీజు కాంట్రాక్ట్‌కు ఇవ్వడం జరిగింది. ఇప్పటికి 25 సంవత్సరాలు అయింది. అయితే ఈ 14 ఎకరాలలో విద్యాసంస్థలు, మరియు ఇతరత్రా వ్యాపార సంస్థలు పెట్టి కోట్లాది రూపాయల ట్రాన్సాక్షన్ ఇందులో జరుగుతూ వున్నది. లీజు సంవత్సరానికి రూ. 12,500లు మాత్రమే చెల్లించుతున్నారు. ఇది చాలా తక్కువ ఎమౌంటని మనవిచేస్తున్నాను. ఆ స్థలం వున్నది వున్నట్లుగా 50 కోట్ల రూపాయల విలువ చేస్తుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు రూ. 300లు శిస్తు కట్టే ఇళ్లకు రూ. 3,500లు, రూ. 4,000లు ఆర్థిక పరిస్థితిని బట్టి వసూలు చేస్తున్నారు. డ్రైనేజ్ సిస్టంను కానీ, వాటర్ వర్క్స్‌ను కానీ, రోడ్స్‌ను కానీ మెరుగుపరచడం కోసం శిస్తులను 20 చిశాతం , 30 శాతం పెంచి ప్రజల దగ్గర వసూలు చేస్తున్నారు. రూ. 50 కోట్ల విలువ కలిగిన ఈ ఆస్తి మీద కేవలం రూ. 12,500లు లీజు వసూలు చేయడం అనేది చాలా తక్కువ అని మనవిచేస్తున్నాను. 50 కోట్ల రూపాయల విలువ చేసే ఈ భూమి లీజు సుంకాన్ని కనీసం ఎకరాకు 2 లక్షల రూపాయలైనా వసూలు చేయవచ్చని మనవిచేస్తున్నాను. లేదంటారా, ఈ 50 కోట్ల రూపాయల విలువ చేసే స్థలాన్ని అమ్మి వచ్చిన డబ్బును బ్యాంకులో వేస్తే దేవస్థానానికి సంవత్సరానికి మెనిమమ్ 50 లక్షల రూపాయల ఆదాయం వస్తుంది. అ డబ్బుతో సాంఘిక సంక్షేమానికి సంబంధించిన భవనాలు నిర్మించవచ్చు, పేదసాదలను ఆదుకోవచ్చు, వైద్య, విద్యా సంస్థలు నిర్మించవచ్చు, లేదా భక్తుల కోసం దేవస్థానం యొక్క సౌకర్యాలను పెంచవచ్చని మనవిచేస్తున్నాను. వీటన్నిటిని మెరుగుపరిస్తే ఈ దేవస్థానం కూడా టి.టి.డి.తో సరితూగుతుందని మనవిచేస్తున్నాను. ప్రజంట్ రేటునుబట్టి వచ్చే ఆదాయానికి తగ్గట్టుగా లీజు పెంచాలని, దానికి తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, చాలా సంతోషం. 50 సంవత్సరాలు కాదు మేడమ్. గత ప్రభుత్వాలలో 90 సంవత్సరాల వరకు లీజుకు ఇచ్చిన సంఘటనలు వున్నాయి. గౌరవ సభ్యులు చెప్పినది నోటు చేసుకున్నాను. వారిని సహకరించమని కోరుతున్నాను. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి కూడా వచ్చింది. విచారణ సంఘం వేశాము. వారు ఇంకా వివరంగా వ్రాసి ఇస్తే దాని మీద కఠినంగా చర్యలు తీసుకోడానికి అవకాశం వుంటుంది.

శ్రీమతి పి. బాపనమ్మ (ప్రత్తిపాడు) :- అధ్యక్షా, శంఖవరం మండల రౌతులపూడి గ్రామంలో 30 పడకల హాస్పటల్‌లో మందులు సరిగ్గా రావడం లేదు. అన్ని హాస్పటల్స్‌కు రూ. 70,000లు ఇస్తే మాకు మాత్రం రూ.30,000ంలు ఇస్తున్నారు. అదీ గాకుండా నలుగురు డాక్టర్స్ వుండవలసిన చోట ఒక్క డాక్టరే వున్నారు.

ఉ.10. 10

హాస్పిటల్‌లో ఎక్స్‌రే ప్లాంట్ యిస్తామని యింతవరకు యివ్వలేదు. శంఖవరం పిహెచ్‌సిలో నలుగురు డాక్టర్స్ వుండ వలసింది ఒక డాక్టరే వున్నారు. ఆయనకు కూడా కాలు విరిగి కాకినాడ హాస్పిటల్‌లో వున్నారు. ఈ విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకురావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: సభ్యులు చెప్పిన వివరాలు నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి పంపిస్తాము.

శ్రీమతి మోచర్ల జోహార్ (ఆచంట) : మేడం స్పీకర్, ఇది ఆర్ అండ్ బి మంత్రిగారికి సంబంధించిన అంశం . నా నియోజకవర్గంలో ఆర్ అండ్ బి వంతెన నిర్మాణం జరుగుతోంది. అక్కడ టోల్ గేట్ ట్యాక్స్ వసూలు చేయడం జరుగుతోంది. దీనికి కొంత కాలపరిమితి పెట్టడం జరిగింది. నా నియోజకవర్గంలోని పెనుమాల, మేడపాడు గ్రామాల్లో టోల్‌గేట్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. సుమారు నాలుగు సంవత్సరాలుగా ఇది వసూలు చేస్తున్నారు. ఇందువల్ల రైతులు యిబ్బందులు పడుతున్నారు. అక్కడ వెహికిల్స్ కూడా చాలా తక్కువగా తిరుగుతూ వుండడంవల్ల టోల్ గేట్ రద్దు చేస్తారా? దీని కాల పరిమితి ఎంతో తెల్పవలసిందిగా కూడా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు: గౌరవ సభ్యురాలు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. దాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MADAM SPEAKER: All papers are deemed to have been laid on the Table of the House.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the G.O.Ms.No.226, G.A. (Ser.A) Department, dt.1-7-2000 with which an amendment issued to the A.P.Public Service Commission Regulations, 1963, in compliance with Article 320(5) of the Constitution of India.

2. A copy of 30th Annual Report & Accounts of A.P.State Agro Industries Development Corporation Limited for the year ended 31st March, 1999, in compliance with Section 619(A) of the Companies Act, 1956.

3. A copy of 37th Annual Report of A.P.Industrial Development Corporation Limited for the year 1997-98, in compliance with Section 619(4) of the Companies Act, 1956.

4. A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 23rd February, 2001.

మేడమ్ స్పీకర్: పిటిషన్స్ లేవు. రెండు 304 నిబంధన క్రింద యిచ్చిన నోటీసులు, నాలుగు రూల్ 74 క్రింద యిచ్చిన నోటీసులు డిస్కషన్ కొరకు వున్నాయి. సభ్యులు సహకరిస్తే యివన్నీ పూర్తి చేయడం జరుగుతుంది. అన్ని పార్టీలకు చెందిన సిగ్నెటరీస్ ఒక్కొక్కరి చొప్పున మాట్లాడితే, మంత్రిగారి రిప్లయ్ తరువాత క్లారిఫికేషన్స్ కొరకు అవకాశం యివ్వడం జరుగుతుంది.సభ్యులు మూడు లేదా ఐదు నిముషాల్లో ముగిస్తే అన్నీ కంప్లీట్ చేయడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను.

SRI Y.RAMAKRISHNUDU: I request the Hon'ble Speaker to take up the Budget discussion at least today because today is the 3rd day since the Budget has been presented.

MADAM SPEAKER: Shall I postpone the matters posted under Rule-304?

SRI Y.RAMAKRISHNUDU: I am not requesting for the postponement of the matters posted under Rule 304.

MADAM SPEAKER: I am postponing the first matter posted under Rule 304.

SRI K.R.SURESH REDDY: What is being postponed?

MADAM SPEAKER: The first matter posted under Rule 304, i.e. Development of Tourism in the State is postponed. Now let us take up the second matter posted under Rule 304.

## 304 వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశములు
## రాష్ట్రంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ గురించి

శ్రీమతి పి. జె. అమృతకుమారి (పాలకొండ) : అధ్యక్షా, రైతులకు భూమిపై హక్కు కల్పించాలనే భావనతో , రైతులు ఎవరి చేతిలోను మోసపోకూడదనే వుద్దేశంతో, అంతే కాకుండా రైతులు సులభంగా రుణసదుపాయం పొందడానికి వీలుగా , సన్నకారు, చిన్నకారు రైతులను గుర్తించడానికి వీలుగా , రైతులకు రావలసిన రాయితీలను కల్పించడం కోసం, రైతులకు ఎంతో మేలు చేయాలనే తపనతో మునుపెన్నడు ఏ ప్రభుత్వం చేయని విధంగా, వినూత్న రీతిలో కార్యక్రమాన్ని తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టి పట్టేదారు పాస్ బుక్స్‌ను ప్రవేశపెట్టినందుకు యావత్ రైతాంగం ఈ ప్రభుత్వానికి ఎంతో రుణపడి వుందనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఇటువంటి బృహత్తర కార్యక్రమం ఆచరణలో అనుకున్న లక్ష్యం మేరకు ఫలితాలను యివ్వలేకపోవడానికి కారణం అధికారుల అలసత్వం కాకూడదు. ఈ రాష్ట్రంలో యింకా ఎంతమందికి పట్టేదారు పాస్‌బుక్స్ యివ్వవలసి వున్నది? ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో ఎంతమందిని అర్హులుగా గుర్తించారు? అందులో ఎంతమందికి ఈ పాస్‌బుక్స్ యివ్వడం జరిగింది? ఇంకా ఎంతమందికి యివ్వవలసి వున్నది? వాటిని ఎప్పటిలోగా యిస్తారు? రైతులు 10 - 1 అడంగల్ కూడా కావాలని అడుగుతున్నారు. దానికొరకు ప్రభుత్వం ఏమి చర్యలు చేపట్టబోతున్నది? సమాధానం చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పట్టేదారు పాస్‌బుక్స్‌కు సంబంధించి పంపిణీలో జరిగిన లోపాలను గురించి గతంలో తెలియజేయడం జరిగింది. ప్రత్యేకించి 1989లో మొదలైన కార్యక్రమానికి సంబంధించి యిస్తామని చెప్పిన పాస్‌బుక్స్ సంఖ్య 98,34,734 కాగా 91,22,705 పట్టేదారు పాస్‌బుక్స్‌ను మాత్రమే పంపిణీ చేసినట్లు పత్రికల్లో వచ్చింది. మా జిల్లా వరకు చూసినప్పుడు పాస్‌బుక్స్ యిచ్చినట్లు చూపుతున్నారు. కానీ వివివోస్, ఆర్‌ఐలు మొదలైన అధికారుల దగ్గరే అవి వుండిపోయాయి తప్ప పంపిణీ జరగలేదు. కొన్ని ప్రత్యేక విషయాలను, వాస్తవాలను రెవిన్యూ మంత్రిగారికి తెలియజేయడం జరిగింది. పట్టేదారు పాస్‌బుక్స్‌కు సంబంధించి సర్వే నంబర్స్ ఎంట్రీ విషయంలో కానీయండి, భూమి విస్తరణ విషయంలో కానీయండి జరిగిన అవకతవకలను గురించి జన్మభూమి కార్యక్రమం సందర్భంగా రైతాంగం తెలియజేయడం జరిగింది. రైతాంగం తెలియజేసిన విషయాలకు సంబంధించి జిల్లాలవారీగా తీసుకొని సర్వే నంబర్స్ సరిగా వున్నదీ, లేనిదీ, విస్తరణ సరిగా

జరిగిందీ లేనిదీ తెలియజేస్తారా? వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి రెవిన్యూ అధికారులు రెక్టిఫై చేశారో లేదో పరిశీలించి రెక్టిఫై కానట్లయితే రెక్టిఫై చేయించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. పట్టేదారు పాస్‌బుక్స్ తీసుకొని రుణసహాయం కొరకు బ్యాంక్స్‌కు వెళ్లినప్పుడు , ఆ పుస్తకాల్లో లొసుగులు వున్నాయని కొన్ని కమర్షియల్ బ్యాంక్స్ ఆనర్ చేయని పరిస్థితి వస్తుంది. కనుక ఆ రకంగా కాకుండా పూర్తి వివరాలు వుండే విధంగా వాటిని రెక్టిఫై చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. నా నియోజకవర్గంలోని వేములపల్లి మండలం ,సీఖియా తాండాలో పట్టేదారు పాస్ బుక్స్ పంపిణీ చేయని పరిస్థితి వున్నందున నేను జిల్లా కలెక్టర్ గారితో చెప్పడం జరిగింది. కలెక్టర్ గారు, సిబ్బంది రెక్టిఫై చేయడం కోసం చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏజన్సీ ప్రాంతాలలో కానీయండి, యితర ప్రాంతాలలో కానీయండి డిస్‌ప్యూట్స్ పేరుతో రెవిన్యూ అధికారులు అన్నీ సరిగా వున్నా పట్టేదారు పాస్‌బుక్స్ యివ్వని పరిస్థితి వుంది. అక్కడి వారు కనీసం రుణ సౌకర్యం కూడా పొందలేని పరిస్థితి వుంది. దీన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను. లెక్కలు మాత్రం సక్రమంగానే వుంటున్నాయి. కానీ పత్రికల ద్వారా వచ్చే వార్తలు ఆందోళనకరంగా వుంటున్నాయి. '' పది లక్షల పాస్‌బుక్స్ గల్లంతు, ఆచూకీ కోసం సర్వే '' .
ఉ.10.20

''రైతుల లక్ష్యం – అధికారుల నిర్లక్ష్యం, అలంకార ప్రాయంగా పట్టేదారు పాసు పుస్తకాలు , కోట్లు కుమ్మరించిన పథకానికి నిలువెల్లా తూట్లు, ప్రయోజనం కోల్పోయిన పట్టేదారు పాసు పుస్తకాలు, పనికి రాని పాసు పుస్తకాలు, ఫైల్సులో మగ్గుతున్న టైటిల్‌డీడ్స్, ఏప్రిల్ లోగా రైతులకు పాసు పుస్తకాలు, రెవిన్యూ అధికారులకు సి. ఎమ్ గారి ఆదేశం '' అని ఇలా చాలా వచ్చాయి. చాలా ఏప్రిల్స్ కూడా వచ్చి పోయాయి. '' స్తబ్దుగా పాసు పుస్తకాల పంపిణీ పథకం, 8 సంవత్సరాలకు కొలిక్కి వస్తున్న పాసు పుస్తకాల పంపిణీ '' . అధ్యక్షా, ఈ విషయాలన్నీ పేపర్లలో వచ్చిన వాస్తవాలు. కనీసం రెవిన్యూ మంత్రి గారు సూ మోటోగా యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది. ఇది రెక్టిఫై కాలేదు. ఇప్పటికైనా సరే మనం అనుకున్న లక్ష్యం చేరిందా, లేదా, పాసు పుస్తకాలు రైతులకు అందాయా లేదా అని చూస్తే బాగుంటుంది. అది పేపర్ వరకే పరిమితం కావడం, పేపర్ గణాంకాల వరకే మిగులుతున్నది. ఆ గణాంకాల వరకే మిగలడం వల్ల ఏ లక్ష్యం కోసం నిర్దేశించామో ఆ లక్ష్యం నెరవేరడం లేదు.

( డా. ఎమ్. వి. కృష్ణారావు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

పైగా కొంతమంది రెవిన్యూ అధికారులు, పైరవీ కారులు వారి పబ్బం గడుపుకోవడానికి యాంటీ డేట్స్‌తో పాసు పుస్తకాలను అనేక రకాలుగా గోలు మాలు చేస్తున్న పరిస్థితి ఉంది. దీనిని గమనించి రెక్టిఫై చేయవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్) :– అధ్యక్షా, మన రాష్ట్రంలో పట్టేదారు పాసు పుస్తకాల వ్యవస్థను ప్రవేశ పెట్టాలని దీని వల్ల ఈ రాష్ట్రంలో రైతాంగం యొక్క ప్రయోజనాలు నెరవేరాలని గతంలో 1980లో 1989 లో 1993 లో కూడా ఈ యొక్క రెవిన్యూ హక్కు పత్రాల యొక్క చట్టాలలో నిబంధనలు మార్పు చేసి ఈ పట్టేదారు పాసు పుస్తకాలను రైతులకు అందించాలని, దీన వల్ల రైతులకు తమ యొక్క ఆస్థి హక్కులను సంపూర్ణంగా పొందాలని ఏ కారణంచేతనైనా వారికి ఉన్న తరతరాల ఆస్థులకు సంబంధించి సరయిన హక్కు పత్రాలు లేకపోయినప్పటికీ ఈ పట్టేదారు పాసు పుస్తకాల వల్ల సంపూర్ణమైన అధికారాన్ని, హక్కును ఆ రైతు పొందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పట్టేదారు పాసు పుస్తకాలకు రూపకల్పన చేయడం జరిగింది. అయితే ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా ఇంచుమించు 15 సంవత్సరాల నుంచి కూడా ఈ యొక్క పట్టేదారు పాసు పుస్తకాలను రైతాంగానికి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుని 1,05,03,359 మంది రైతు కుటుంబాలకు ఇవ్వాలని, దీనికి ఒక నిర్దుష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించడం కూడా జరిగింది. ఇది గత సంవత్సరం డిసెంబరు మాసాంతానికి 99,69,724 పట్టేదారు పాసు పుస్తకాలను రైతాంగానికి అందించడం జరిగింది. అంటే 94 శాతం ఈ యొక్క పట్టేదారు

పాసుపుస్తకాలను రాష్ట్ర రైతాంగానికి అందించాము ఇంకా కేవలం 5.5 శాతం మాత్రమే 5,33,635 పాసు పుస్తకాలను మాత్రమే మేము ఇవ్వాలని ఈనాడు మంత్రి గారు వారు ఇచ్చిన సమాధానంలో ఉంది. అయితే నేను ఈ సందర్భంలో మనవి చేసేది ఈ 5,33,635 పట్టేదారు పాసు పుస్తకాలు అన్నవి మీకు వచ్చిన సమాచారం ప్రకారం మీరు ఈ సమాధానం ఇచ్చారు కానీ ఈనాడు మా ప్రాంతాలలో చూస్తే మండలాలలో జరిగే సమావేశాలలో, గతంలో జరిగిన జన్మభూమి సమావేశాలలో ఏ గ్రామానికి వెళ్లినా పట్టేదారు పాసు పుస్తకాలు అందలేదని, పాసు పుస్తకాలు లేనందున బ్యాంకులలో, ఇతర సహకార సంస్థలలో కాని మేము రుణాలు పొందలేక పోతున్నామని వందలాది మంది రైతులు అర్జీలు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలక్టర్ల ద్వారా పంపించడం జరిగింది. మీరు ఇచ్చిన లెక్కలకు దీనికి పొంతన కుదరడం లేదు. అంతే కాదు రైతు జన్మభూమి కార్యక్రమాలలో మండలాల్లో దాదాపు 5 రోజుల పాటు మేము కూడా ఆ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఏ గ్రామానికి వెళ్లినా రెవిన్యూ అధికారులను రైతాంగం నిలదీసి అడిగింది మాకు పట్టేదారు పాసు పుస్తకాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఎందుకు ఈ రైతు జన్మభూమికి వస్తున్నారు అని రైతాంగం అంతా మండల అధికారులను నిలదీసిన సందర్భాలు ఉన్నాయి. ఈ పరిస్థితిలో ఉంటే కేవలం 94-95 శాతం పట్టేదారు పాసు పుస్తకాలను ఇవ్వడం జరిగింది ఈ రైతాంగానికి ఇంకా కేవలం 5.5 శాతం మాత్రమే ఇవ్వాలని అనుకోవడం మీ సమాధానంలో చెప్పిన దానిని ఈ సందర్భంగా ఎంతవరకు సమంజసం అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ యొక్క అంకెల గారడీ చాలా ఉంది. మీకు రెవిన్యూ డిపార్టుమెంటు నుంచి జిల్లా కలక్టర్ల దగ్గర నుంచి, జిల్లా రెవిన్యూ అధికారుల నుంచి మీకు వస్తున్న సమాచారం ఖచ్చితంగా లేదు. దీనికి సరైన సమాచారాన్ని తెప్పించుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా కొరవ ఉన్న మిగతా ఇవ్వవలసిన పట్టేదారు పాసు పుస్తకాలను రాబోయే 2001 సంవత్సరానికి మార్చి 31 వ తేదీకి పూర్తి చేయాలని ఒక లక్ష్యంగా పెట్టుకున్నాము అని మంత్రి గారు సమాధానంలో చెప్పడం జరిగింది. ఈ మార్చి 31 లోపల ఇంచుమించు ఫిబ్రవరి ఆఖరిలో చేస్తాము అన్నారు. ఇంకా నెలా 10 రోజులు మాత్రమే మన ముందు ఉంది. ఒక నెలలో కొరవా పాసు పుస్తకాలు రైతాంగానికి అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? రెవిన్యూ వ్యవస్థలో క్రింది స్థాయి అధికారులలో ఎన్నో లోటుపాట్లు ఉన్నాయి. మండల స్థాయిలో ఎమ్ఆర్ఓ లు కాని, విఆఒలు కాని రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కానీ వారు చేసే అక్రమాలకు అంతూపొంతూ లేకండా ఉంది. రైతాంగాన్ని ఎన్నెన్నో ఇబ్బందులు పెడుతున్నారు. ఈ రికార్డులు అన్నీ కూడా వారికి ఆస్థి హక్కులు కల్పించడంలో కాని, బదలాయించడంలో కాని, రైతాంగానికి ఇవ్వడంలో కాని ఎన్నో ఇబ్బందులు కల్పిస్తున్నారు. రైతులు వందల వేల రూపాయలు ఖర్చు చేస్తే కానీ పట్టేదారు పాసు పుస్తకాలు రాని పరిస్థితి ఉంది. మీకు కావాలంటే కొన్ని ఉదాహరణలు చెబుతాను. నెల్లూరు జిల్లాలో అప్ల్యాండ్ ప్రాంతంలో రాపూరు, ఆత్మకూరు,, వెంకటగిరి, ఉదయగిరి ప్రాంతాలు చూస్తే వేలాది ఎకరాలు ఉన్న రైతాంగం సరయిన డాక్యుమెంట్సు లేక, సరయిన అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. రైతాంగానికి ఈనాడు పట్టేదారు పాసు పుస్తకాలే ఆధారం అని చెప్పి అడుగుతుంటే ఆ ప్రాంతంలోని ఎమ్ఆర్ఓలు, విఆఒలు రైతాంగానికి సహకరించక వారిని ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కొంతమంది అధికారులు పట్టేదారు పాసు పుస్తకాలు మీకు కావాలి అనుకుంటే పాసు పుస్తకాలు మా దగ్గర లేవు మీరు ఎక్కడనుంచి అయినా తెచ్చుకుంటే వాటిని ఫిలప్ చేసి ఇస్తాము అని రైతులకు చెప్పిన సందర్భాలు ఉన్నాయి. చాలా మండలాలలో ఈ పాసు పుస్తకాలు కావాలని రైతులు ఎమ్ఆర్ఓలకు కంప్లయింట్ చేస్తే ఆ పాసు పుస్తకాలు లేవు మాకు ప్రభుత్వం పంపినప్పుడు మేము వాటిని పూర్తి చేసి ఇస్తాము అంటున్నారు. పక్క మండలాలలో మీకు ఏదైనా అవకాశం ఉంటే అక్కడ ఎక్సెస్ ఉంటే ఎమ్ఆర్ఓల దగ్గరకు వెళ్లి ఈ పట్టేదారు పాసు పుస్తకాలు తెచ్చుకోండి మేము దానిని తయారు చేసి ఇస్తాము అంటున్నారు. ప్రతి రైతుకు పట్టేదారు పాసు పుస్తకం కావాలంటే 1000 నుంచి 2000 రూపాయల వరకు ఖర్చు చేసి పాసు పుస్తకాలు తెచ్చుకోవలసిన పరిస్థితి ఉంది. ఎన్నో లక్షల పట్టేదారు పాసు పుస్తకాలు రైతులకు ఇచ్చాము ఇంక పెద్దగా ఇవ్వవలసిన అవసరం లేదు అని చెప్పడం సరయినది కాదు. ఈ సందర్భంగా మంత్రి గారిని కోరుతున్నాను. మీరు మళ్లీ ఎంక్వయిరీ చేయించండి. మండలాల వారీగా రిపోర్టులు తెప్పించి ఎన్ని కంప్లయింట్స్ జన్మభూమి కార్యక్రమంలో వచ్చాయో వెరిఫై చేయమని మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా ఈనాడు ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో ఈ యొక్క పట్టేదారు పాసు పుస్తకాలు జెన్యుయిన్ రైతులు ఎవరైతే ఉన్నారో నిజమైన రైతులు పట్టేదారు పాసుపుస్తకాలు కావాలని అడిగితే ఇవ్వడానికి ఎన్నో సంవత్సరాలు పడుతున్నాయి. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గూడూరు డివిజన్‌లో మనుగోలు, చిల్లకూరు, వాకాడు, కోట మండలాలలో అసైన్‌మెంట్ పుస్తకాలనే పట్టేదారు పాసు పుస్తకాలుగా ఇచ్చే పరిస్థితి ఉంది. దానికి కారణం అక్కడ ఉన్న అధికారుల యొక్క సమయస్ఫూర్తి వారి చిత్తసుద్ధి అనుకుంటే పొరపాటు.

ఉ.10.30

అక్కడున్న ప్రభుత్వ భూమిని ఈనాడు రొయ్యల పెంప కేంద్రాలకు వాడుతున్నారు. ఆక్వా కల్చర్ అక్కడ జాస్తి అయ్యింది. బినామీ పేర్లతో పట్టాలు ఇచ్చి, వేలాది రూపాయలు తీసుకుని, బోగస్ పట్టాదారు పుస్తకాలు ఇస్తున్నారు. కొంతమందిని కోర్టుకు పోయి స్టే తెచ్చుకోమని రెవెన్యూ అధికారులే సలహాలిస్తూ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. రెవెన్యూ మినిస్టరు గారిని ఎంక్వయిరీకి ఆర్డరు వేయమనండి. గూడూరు డివిజన్లో మనుగోడు, వాకాడు, కోట, చిల్లకూరు, మండలాల్లో పట్టాదారు పాసు బుక్స్ 4 –5 సంవత్సరాల నుంచి ఇచ్చినవి, బినామీ పేర్లతో బెనిఫిషరీస్ ఇచ్చారు. దీనిని ఎంక్వయిరీ చేయించండి. బోగస్ పట్టాదారు పాస్ బుక్స్ ఎక్కడైతే ఇచ్చారో వాటిని ప్రభుత్వం రద్దు చేసి, స్వాధీనం చేసుకుని, ఎవరైతే భూములు లేని నిరుపేదలున్నారో వారికి బదలాయించడానికి ప్రయత్నం చేయవలసిందిగా మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

ముఖ్యంగా, ఎక్స్ సర్వీస్‌మెన్ పేరుతో ఎక్స్‌మిలిటరీ ఆఫీసర్సు పేరుతో బినామీ పట్టాలు గూడూరులో వేలాది ఇవ్వడం జరిగింది. ఈనాడు ప్రభుత్వం దగ్గర కూడా మాజీ సైనికాధికారుల, సైనికుల వివరాలు, లెక్కలూ ఉన్నాయో లేవో నాకు తెలియదు గాని గూడూరు డివిజను ఎమ్మార్వో వద్ద మాత్రం ఖచ్చితమైన లెక్క ఉంది. ఎక్కడెక్కడ నుంచో మాజీ సైనికోద్యోగుల పేర్లతో బినామీ పట్టాలు ఇష్యూ చేస్తూ, పాస్‌బుక్స్ ఇస్తూ లక్షలాది, కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని దుర్వినియోగం చేసే పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వ భూమి బదలాయించడంలో దుర్వినియోగాన్ని అరికట్టాలని కోరుతున్నాను. ఇప్పటివరకూ జరిగిన లావాదేవీలను సస్పెన్షనులో పెట్టి, నిలుపుదల చేసి ఎంక్వయిరీ చేయాలని కోరుతున్నాను.

ఆఖరుగా, ఒకటి రెండు విషయాలు. నేను తమ ద్వారా మంత్రి గారిని కోరేది, గతంలో రెవెన్యూ మినిస్టర్సుగా ఉన్నవారు ప్రతి జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేవారు. పట్టాదారు పాస్ బుక్స్ విషయంలోను, రెవెన్యూ భూముల విషయంలోనూ లక్షలాది అంశాలను ఈ రెవెన్యూ సదస్సులలో సాధించడం జరిగింది. అందుకని తమ ద్వారా రెవెన్యూ మంత్రి గారిని కోరేది, కనీసం ఈ అసెంబ్లీ సమావేశాలు అయిన తర్వాత ప్రతి జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించండి. గ్రామాలలో నిరుపేదలను రెవెన్యూ, మండల అధికారులు అణగదొక్కుతున్నారు. వారికి ప్రత్యక్షంగా సరైన న్యాయం చేయడానికి రెవెన్యూ సదస్సులు ప్రతి జిల్లాలో నిర్వహించవలసినదిగా మంత్రి గారికి సూచన చేస్తున్నాను.

అందుకే ఆఖరుగా అడిగేది, పట్టాదారు పాస్‌బుక్స్ వల్ల రైతాంగానికి లాభం చేకూరేలా, ఎవరైనా బ్యాంక్సుగాని, ఫైనాన్షియల్ ఏజెన్సీస్ గాని వారికి సహాయం చేయదలచినపుడు ఈ పట్టాదారు పాసుబుక్స్ ముఖ్యమైన సౌకర్యంగా ఉండాలని, ఆ విధంగా భూహక్కు కల్పించవలసిందిగా కోరుతున్నాను. మన రాష్ట్రానికి తమిళనాడు రాష్ట్రానికి కొంత వ్యత్యాసం ఈ విషయంలో ఉంది. ఈనాడు ఏ బ్యాంకుకైనా పట్టాదారు పాస్‌బుక్స్ తీసుకువెళ్లి ఈ భూములకు లోన్ ఇవ్వమని అడిగితే, కనీసం మన కోఆపరేటివ్ బ్యాంక్సులో కూడా, ఋణం మంజూరు కావడం లేదు. కొల్లేటరల్ సెక్యూరిటీ అడుగుతున్నారు. ఇతర గ్యారంటీస్ అడుగుతున్నారు. దీని వల్ల రిజిస్ట్రేషన్సు అన్నిటిపై అధికభారం అవుతోంది రైతాంగానికి. అందుకనే, తమ ద్వారా మంత్రి గారి దృష్టికి తెచ్చేది, తమిళనాడులో పట్టాదారు పాసు పుస్తకాలు రిజిస్టర్డు డాక్యుమెంట్సుగా ట్రీట్ చేసి ఋణ సదుపాయం కల్పిస్తున్నారు. అక్కడి ప్రభుత్వంలో ఉన్న ఈయొక్క ఆలోచనా విధానాన్ని మన రాష్ట్రం అమలు చేసి, దానికి చట్టంలో మార్పులు చేయండి.

ప్రత్యేకమైన రిజిస్ట్రేషను లేకుండా ఈ పట్టాదారు పాసు పుస్తకాలను హక్కు పత్రంగా భావించి, ఋణ సదుపాయం కల్పించే ప్రయత్నం చేయాలని మంత్రి గారు ఆ విధంగా చర్యలు తీసుకోవాలని, రాబోయే కాలంలో ప్రతి జిల్లాలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి, రైతాంగం పడే బాధల నుంచి వారిని విముక్తి చేసి, ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో ఉన్న అక్వా కల్చర్ కోసం గత నాలుగైదు సంవత్సరాలుగా జరిగిన బినామీ ట్రాన్సాక్షన్సును అన్నింటినీ వెంటనే నిలుపుదల చేయమని కలెక్టరుకు ఆదేశాలు ఇవ్వండి. ఇచ్చిన పట్టాదారు పాస్‌బుక్స్‌ను నిలుపుదల చేయమని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు :- అధ్యక్షా, ఇప్పటికి 94.92 శాతం రాష్ట్రంలో పట్టాదారు పాస్ బుక్స్ ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, ప్రత్యేకించి నెల్లూరు జిల్లాలో 99.65 శాతం ఇవ్వడం జరిగింది. నల్గొండ జిల్లాలో 100 శాతం ఇవ్వడం జరిగింది. దీనిపైన చాలా సీరియస్‌గా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది because it is helpful to the farmers. అయితే కొన్ని సమస్యల వల్ల పూర్తిగా ఇవ్వలేకపోతున్నాము. దానికి గల కారణాలు పరిశీలిస్తే, కోర్టు లిటిగేషన్సు, కుటుంబ తగాదాలు కనిపిస్తున్నాయి ఈనాము భూములు, లోన్సు యొక్క డిస్‌ప్యూట్స్ అక్కడక్కడ కనిపిస్తున్నాయి. అన్‌రిజిస్టర్డు సేల్స్ ట్రాన్సాక్షన్సు కనిపిస్తున్నాయి. కొంత ఇనిస్టిట్యూషన్ హోల్డింగ్సు కూడా ఉన్నాయి. రైతులనుంచి non-submission of photos by the farmers కూడా ఒక కారణం. బి-ఫారం పట్టాలు అక్కడక్కడ ఇల్లీగల్‌గా ట్రాన్స్‌ఫర్ చేసిన చోట్ల అది ఒక ప్రాబ్లెం. Transfers between tribals and non-tribals మాకు కనిపిస్తున్నాయి. గౌరవసభ్యులు చెప్పిన విషయాలలోనిది ఏమంటే కొన్ని చోట్ల రైతులకు ఫిజికల్‌గా అందడం లేదని. అయితే కొన్ని చోట్ల వారికి తెలియకపోవచ్చు. Illiteracy is also one factor. So, we were thinking whether it is possible to modernise this. ప్రభుత్వం వద్ద నున్న ఇన్‌ఫర్మేషను కంప్యూటరైజ్ చేసి,' నెట్ ' పైన పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. We would like to see how far we can make this thing totally open, Sir. ప్రతి నెల ప్రభుత్వం కూడా రెవ్యూ చేస్తోంది. ఇక్కడిచ్చిన ఫిగర్సు 31 డిసెంబరు వరకూ as against December ,2000 అని ఈ ఫిగర్స్ ఇచ్చారు. రైతు జన్మభూమిలో 77,633 పట్టాదారు పాస్‌బుక్స్ ఇచ్చాము. ప్రతి నెల ఇది రెవ్యూ చేస్తున్నాము. We are examining that. Government in principle also రెవెన్యూ సదస్సులు కూడా దీనికి దోహదం చేస్తున్నాయి కనుక ఈ రెవెన్యూ సదస్సులను ఇంకా పెట్టడానికి గ్రౌండు వర్కు ప్రిపేర్ చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ . 10 . 40

If any specific instances are brought to our notice where VAOs or MROs are not taking action on the issue of pattedar passbooks, we will definitely take action. కొన్ని నెగిటివ్ క్యాప్షన్స్ గౌరవసభ్యులు చదివి వినిపించారు . వారు స్పెసిఫిక్‌గా రాస్తే I will also get that matter looked into. బ్రైబరీ గురించి అన్నారు . లంచాలు ఉండకూడదు . We would like to develop a transparent system, an accountable system and a system that is responsible. దాని గురించి ఏమన్నా ఐడియా వుంటే రాసి పంపితే I will definitely look into the matter. బినామీ, మిలటరీ ట్రాన్సాక్షన్స్ అన్నారు . I don't think that all the ex-military persons who get land in Andhra Pradesh can be treated as benami. ఏదన్నా స్పెసిఫిక్ కేసు ఉంటే we can have a look at it. But we cannot brand all the ex-military persons as benami holders. I think it is uncharitable. అది అన్ చారిటబుల్ అని తమరిద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తూ, అమృతకుమారి గారు ఇవన్నీ ఇవ్వాలని అన్నారు . In the month of December, we had to give 5,33,635 passbooks. We have also given 77633 passbooks. ఇంకా ఇవ్వాల్సి ఉంది . ఇవ్వడానికి మేము ప్రయత్నం చేస్తున్నామని తమరిద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తూ, నమస్కారం చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ జి . రామకృష్ణా రెడ్డి (పెద్దపల్లి) : అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న పట్టాదారు పాసుపుస్తకాల నిర్ణయం చాలా మంచిదే . ఈ పట్టాదారు పాసు పుస్తకాల టైటిల్ డీడ్స్ ఇవ్వడంలో ప్రభుత్వం అనేక సంవత్సరాలు తాత్సారం చేస్తూ వచ్చారు . వీటిలో కొన్ని ఉదాహరణలు మీద్వారా రెవిన్యూ మంత్రిగారి దృష్టికి తేదలచుకున్నాను . 99 శాతం నల్గొండ జిల్లాలో ఇచ్చామని చెబుతున్నారు . మిగతా 23 జిల్లాల్లో ఉన్న పరిస్థితులను వారు చెప్పలేకపోయారు . మా కరీంనగర్ జిల్లాలోని నా పెద్దపల్లి కాన్స్టిట్యుయెన్సీలోని ముప్పలతోట మండలంలో గత 4 సంవత్సరాల నుండి ఒక్క పాసుబుక్ కూడా ఇవ్వకుండా రెవిన్యూ సిబ్బంది అక్కడి ప్రజలను చాలా ఇబ్బంది పెడుతున్నారు . గత మూడు జన్మభూమి కార్యక్రమాలలో నేను స్వయంగా వెళ్లి ప్రయత్నం చేసినా పట్వారీ, ఆర్ ఐ, ఎంఆర్వో అనేక ఇబ్బందులు పెట్టి పాసుపుస్తకాలు ఇవ్వలేదు . రుణాలు గానీ , ఇతర అభివృద్ధి కార్యక్రమాలు గాని రైతులకు సంబంధించి పాసు పుస్తకాలకు ప్రభుత్వం ముడి పెట్టిన సంగతి ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను . కాబట్టి దీనిని వెంటనే పరిష్కరించాలి . పుస్తకాల ఇస్యూలో అనేక సమస్యలున్నాయని అన్నారు . ఏదన్నా డిస్ప్యూట్ వుంటే దానిని ఆసరాగా తీసుకుని రైతుకు పాసు పుస్తకాలు ఇవ్వకుండా రెవిన్యూ సిబ్బంది ఇబ్బంది పెడుతున్న విషయాలు అనేకం వున్నాయి . జన్మభూమిలో రెవిన్యూ సదస్సులు , గ్రామ సదస్సులు నిర్వహించినపుడు ప్రభుత్వం వివాదాలు, ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వం సిబ్బందికి డైరెక్షన్ ఇచ్చి పాసు పుస్తకాలు ఇప్పించితే తప్ప రైతులకు న్యాయం జరగదు . ఇన్ని సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు పాసు పుస్తకాలు ఇవ్వలేదు . రెవిన్యూ డిపార్ట్మెంట్ను వీలయినంత త్వరగా వైండప్ చేస్తే తప్ప గ్రామాలలో తగాదాలు తీరవు . రెవిన్యూ డిపార్ట్మెంట్ ఉన్నంతవరకు ఈ భూ వివాదాలు పరిష్కారం కావు . ఈ వివాదాలు పరిష్కారం చేసి ఎప్పటిలోగా పుస్తకాల ఇస్యూ పూర్తి చేస్తారు ? దీనిపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారు ? పాసు పుస్తకాలు ఇచ్చిన తరువాత వారు ఏ రుణ సదుపాయం పొందాలన్నా అవి వారికి బ్యాంకు బుక్లాగా పనిచేస్తుంది కాబట్టి వాటిని పూర్తిగా ఇస్యూ చేసిన వెంటనే రెవిన్యూ డిపార్ట్మెంట్ను వైండప్ చేయాలని కోరుతున్నాను . చెన్నారెడ్డిగారి ప్రభుత్వం నుండి ఇప్పటివరకు పాసు పుస్తకాలు ఇవ్వలేకపోతున్నారు అంటే ఈ డిపార్ట్మెంట్ను ప్రభుత్వం ఏ విధంగా పునరుద్ధరించాలని భావిస్తున్నది ? ప్రస్తుతం నెలకొని వున్న పరిస్థితులను పూర్తిస్థాయిలో ఆలోచించి, వాస్తవాలను గమనించి, చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి) : అధ్యక్షా, పాసుపుస్తకాల ఇస్యూ సింపుల్, ఆషామాషీ కాదు . కోర్టుకు ఉండే జుడీషియల్ పవర్స్, క్యాజీ జుడీషియల్ పవర్స్ ఎంఆర్వో లకు ఇవ్వడం జరిగింది . వారు కేవలం మెట్రిక్యులేషన్ కంటే ఎక్కువ చదివిన వారు ఉండరు . అటువంటి వారికి టైటిల్ ఏమిటో, డీడ్ అంటే ఏమిటో, లీగాలిటీ అంటే ఏమిటో తెలియని పరిస్థితి వుంటుంది . అటువంటి పరిస్థితిలో కోర్టుకు వుండే అధికారాలు తీసివేసి ఎంఆర్వోలకు ఇచ్చి ప్రజలు వారి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి పాసుపుస్తకాలు తీసుకోవలసిన పరిస్థితి వుంది . ఆ విధంగా లేకపోతే టైటిల్డీడ్ రావడంలేదు . దానికి లింకుగా దానిపై ఎటువంటి లోను తీసుకోవడం గాని, అమ్మడం గానీ చేయడానికి వీలులేదు . ఈ విధంగా ప్రతిదానికి ప్రభుత్వం దయాదాక్షిణ్యాల మీద ఉండే పద్ధతి మంచిది కాదు . మన రెవిన్యూ మంత్రిగారు రూల్స్ రెగ్యులేషన్స్ బాగా చెబుతారు . వారిని నేను శంకించడంలేదు . దురదృష్టకరం ఏమిటంటే, నా నియోజకవర్గం ఇందుర్తిలోని కొహెడ మండలంలో ఎంఆర్వోకు ఎన్నోసార్లు చెప్పడం జరిగింది . ఫ్యామిలీ డిస్ప్యూట్స్, ట్రైబల్, నాన్ ట్రైబల్ కొన్ని, కొనుగోళ్లలో అన్ రిజిస్టర్డ్ టైటిల్ డీడ్స్ ఈ విధంగా ఉన్న స్టాటిస్టిక్స్ అన్నీ పబ్లిష్ చేయమనండి . నాకు తెలిసినంతవరకు ఎటువంటి లిటిగేషన్లు లేకున్నా కూడా అధికారులు కరప్షన్కు అలవాటుపడి పేదివారిని, ఇవ్వనివారిని తిప్పి ఇబ్బంది పెడుతున్నారు తప్ప పాసుబుక్ల ఉద్దేశ్యం నెరవేరడంలేదు . ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడంలేదు . అక్షర సంక్రాంతికి ఏ విధంగా కటాఫ్ డేటుపెట్టి చేస్తున్నారో అదేవిధంగా దీనికి రెండు మూడు మాసాలనే కటాఫ్ డేటు పెట్టి ఆ లోపల మొత్తం ఇస్యూ చేయాలని కోరుతున్నాను .

డా . జి . కుతూహలమ్మ : అధ్యక్షా, పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు ఇవ్వడం అనే కార్యక్రమం ప్రారంభించి సమారు 1980, 1990, 1993 నుండి కూడా ఈ వ్యవస్థను రివైజ్ చేసి రెండు మూడుసార్లు మెరుగులు దిద్ది కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పటి నుండి ఈ వ్యవస్థ అమలులోకి వచ్చింది . మంత్రిగారు తమ జవాబులో పుస్తకాల ఇష్యూకు సంబంధించి రైతులు అడంగల్ వంటి సమాచారాలు సరిగా ఇవ్వనందున జాప్యం జరిగిందనీ, డిపార్ట్‌మెంటల్ డిలే కాదని చెప్పడం జరిగింది . కుటుంబ తగాదాలు ఆధారం చేసుకుని, కోర్టు కేసులు పరిష్కారం కాకుండా ఉన్నందున లేట్ అవుతోందని చెప్పలేదు . స్పెసిఫిక్‌గా చెబితే తప్పకుండా చర్య తీసుకుంటామని మంత్రిగారు మనవిచేశారు . నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను . నా నియోజకవర్గంలోని వి . కొత్తకోట, పూతలపట్టు మండలం, పేట అగ్రహారం రెవిన్యూ గ్రామాలకు సంబంధించి విషయం ఒకటి 16వ తేది పేపర్లో కూడా వచ్చింది . ' నకిలీ పుస్తకాలతో టోకరా ' ఆ సమాచారం మంత్రిగారికి కూడా వచ్చి ఉంటుంది . దానిని ఆధారం చేసుకుని ఈ వివిఓలు మోసపూరితంగా నకిలీ పుస్తకాలు ముద్రించి అమ్ముతున్నారు .

ఉ.10.50

మరి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ క్రెడిట్ కార్డ్ రుణ సహాయం ద్వారా రుణాలను పొందే సౌకర్యం వుంది. ఒక రైతు రు.5,000 నుంచి రు.50,000 వరకూ రుణాలను పొందే అవకాశం వుంది. నకిలీ పుస్తకాలను తయారుచేసిన పేట అగ్రహారం వి.ఎ.ఒ. పేరు కూడా నా దగ్గర వుంది, అది మీకు పంపిస్తున్నాను, మంత్రిగారు కూడా దానిని చూడవచ్చు. ఈ వి.ఎ.ఒ. సుమారు 15 మంది రైతులను మోసగించి, క్రెడిట్ కార్డ్ ద్వారా పాకాల స్టేట్ బ్యాంక్‌లో ఒక్కొక్క పాస్‌బుక్ మీద రు.25,000/- రుణం మంజూరు చేయించుకున్నాడు. ఆ వి.ఎ.ఒ.మీద పత్రికలలో వచ్చిన సమాచారంపై స్పందించి జాయింట్ కలెక్టర్‌గారు వి.ఎ.ఒ.ను సస్పెండ్ చేయడం జరిగింది. కాని సస్పెన్షన్ అతనికి సరియైన శిక్ష కాదు. అతనిపై క్రిమినల్ కేసు పెట్టాలి, స్టేట్ బ్యాంక్ నుంచి తీసుకున్న రుణాల మొత్తాలను కూడా ఆయన నుంచి వసూలు చేయాలని కోరుతున్నాను.

కుటుంబ తగాదాలను ఆధారంగా చేసుకుని, హక్కుదారులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను ఇవ్వకుండా వీరి స్థాయిలోనే, లంచాలను తీసుకుని, ఆస్థులను విభజించి, కేసులను పరిష్కరించి, పట్టాదారు పాస్ పుస్తకాలను ఇవ్వడం జరుగుతోంది. ఇది చాలా అన్యాయం. ఇందువల్ల నిజంగా హక్కుదారులైన రైతులకు, వంశపారంపర్యంగా వారికి కలిగే హక్కులకు భంగం కలుగుతోంది. అందువల్ల మంత్రిగారు తగు శ్రద్ధ వహించి, ఈ విషయంలో సరియైన చర్యలను తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు రెవిన్యూ సదస్సులను నిర్వహించడం గురించి వారి సమాధానంలో చెప్పడం జరిగింది, చాలా సంతోషం. జిల్లాలో రెవిన్యూ సదస్సులు జరిగినపుడు మంత్రిగారూ, సంబంధిత అధికారులందరూ వుంటారు కాబట్టి చాలా సమస్యలను పరిష్కరించే అవకాశం కూడా వుంటుంది. నేను ఎక్స్-సర్వీస్‌మెన్ గురించి చెప్పినపుడు, జనరలైజ్ చేసినట్లుగా చెప్పడం జరిగింది. నేను స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. గూడూరు డివిజన్‌లోని మనుగోలు మండలంలో వేలాది ఎకరాల భూమిని లక్షలాది రూపాయలకు బినామీ పేర్లతో ఇతరులకు అమ్ముకుంటున్నారు. ఎందుకంటే, అసైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్ ఒక శాసన సభ్యుడు అనేది నేను వేరే చెప్పనక్కరలేదు.

నా దృష్టికి  ఇటువంటివి చాలా తీసుకురావడం జరిగింది.  ఆ ప్రొఫార్మాలో మేము సంతకాలు పెట్టకుండా రిటర్న్ చేయడం జరిగింది.  ఇప్పటికే ప్రభుత్వ భూములన్నీ ధారాదత్తం అయిపోయాయి.  బినామీ పేర్లతో, దళితుల పేర్లతో, ఎక్స్–సర్వీస్‌మెన్ పేర్లతో, గిరిజనుల పేర్లతో, అసైన్‌మెంట్ పట్టాస్ ఇవ్వడం జరిగింది.  పట్టాలు ఇవ్వకపోయినా, వారు భూములను స్వాధీనం చేసుకుంటున్నారు.  ఆ తరువాత ప్రొఫార్మాను సంతకాల కోసం మాకు పంపిస్తున్నారు.  అందువల్ల ఈ ఇష్యూస్‌పై జిల్లా అధికారులతో ఎంక్వైరీ చేయించమని చెప్పండి.  విలువైన వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నారు.  దానిని నిలుపుదల చేయించండి, జరిగిన బినామీ ట్రాన్‌జాక్షన్స్‌ను సరిదిద్దే పరిస్థితిని నెలకొల్పమనండి.

అసలు పట్టాలు వుండి, రిజిస్టర్డ్ డాక్యుమెంట్స్ వుండి, ఒక ఉమ్మడి కుటుంబంలో భాగాలను పంచుకుని మాకు పట్టాదారు పాస్‌పుస్తకాలను ఇవ్వమంటే, పాస్‌పుస్తకాలు లేవనో, ఫొటోలు లేవనో, రకరకాల కారణాలతో డిలే చేస్తున్న అధికారులు, ఈనాడు బినామీ పేర్లతో అసైన్‌మెంట్ చేయించుకున్నపుడు, అసైన్‌మెంట్ పట్టాలతో పాస్‌పుస్తకాలను కూడా ఇచ్చేస్తున్నారు.  నేను స్పెసిఫిక్‌గా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.  ప్రభుత్వ భూములు ఈ విధంగా దుర్వినియోగం అవుతున్నాయి, వాటిని రక్షించడానికి  అధికారులకు తగు ఆదేశాలను ఇవ్వండి, పట్టాదారు పాస్‌పుస్తకాల వ్యవస్థను ఇంకా మెరుగైన పద్ధతిలో రైతాంగానికి అందించే విధానాన్ని అన్వేషించమని మంత్రిగారిని కోరుతున్నాను.

డా.  ఎం.ఎస్.పార్థ సారథి  (కదిరి) :  అధ్యక్షా, గత శాసన సభా సమావేశాలలో కూడా 95 శాతం పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసామని మంత్రి అశోక్ గజపతిరాజుగారు  వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేసారు.  మేము మా నియోజక వర్గాలకు వెళ్లినపుడు,  అక్కడ పరిస్థితి వేరే విధంగా వుంది.  అయితే, మంత్రిగారు చెప్పింది వాస్తవం.  ఎలాగంటే,  5 సంవత్సరాల క్రిందట సంతకం చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా వాళ్ల రికార్డులలో ఇష్యూ చేసినట్లుగా వుంది.  పట్టాదారు పాస్‌పుస్తకాలు వి.ఎ.ఒ.ల దగ్గర కొన్ని వందల సంఖ్యలో వుండిపోయాయి.  ఆఫిషియల్ రికార్డ్స్ ప్రకారం ఇష్యూ అయినట్లుగా వుంది, గ్రౌండ్ లెవెల్‌లో రియాలిటీ వేరేగా వుంది.  రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసిన సందర్భంగా,  కలెక్టర్ గారితో మేమందరం కూర్చుని, ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ క్రింద  అనంతపురం జిల్లాలో 75,000 పట్టాదారు పాస్‌పుస్తకాలను ఒకే ఒక నెలలో ఇష్యూ చేయించడం జరిగింది.

అందుచేత రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేయించడం మంచిదే.  ఈ సందర్భంగా నేను ఒక చిన్న సజెషన్ ఇవ్వాలనుకుంటున్నాను.  ప్రాబ్లమ్ వున్న వాటికి కూడా ఫలానా ప్రాబ్లమ్ వుంది, ఆ ప్రాబ్లమ్ క్లియర్ అయ్యేటంతవరకూ  పట్టాదారు పాస్‌పుస్తకం  ఇవ్వబడదు  అని ఒక సర్టిఫికెట్ ఇస్తే, ఆ సమస్య సాల్వ్ అయిపోతుంది.  అప్పుడు  దానికి సంబంధించి, వి.ఎ.ఒ.లు లంచాలు తీసుకోవడం కోసం రైతులను తమ చుట్టూ తిప్పుకునే అవకాశం వుండదు.  అనంతపురం జిల్లాలో ఆ విధంగా చేసారు, దాదాపు అన్ని సమస్యలూ క్లియర్ అయిపోయాయి.  పట్టాదారు పాస్‌పుస్తకాలు లేని కారణంగా గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ వారికి రావు కాబట్టి  పట్టాదారు పాస్‌పుస్తకాలను ఇష్యూ చేయాలి.  కాకపోతే, ఫలానా కారణంతో పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇష్యూ కాబడలేదు అని చెబితే సరిపోతుంది.  దీనిని గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :  అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ విషయానికి వచ్చినపుడు 99.5%, 99% అని చెబుతున్నారు.  వారికి అధికారులు ఇచ్చిన, వారికి అందుబాటులో వున్న  గణాంకాలను చెబుతున్నారు, మేము కూడా వాటిని కాదని అనడం లేదు.  అయితే వాస్తవ పరిస్థితులను ఇంతకు ముందే వారి దృష్టికి తీసుకువచ్చాను.  నా నియోజక వర్గంలో రైతు జన్మభూమిని నిర్వహించిన సందర్భంగా అన్ని గ్రామాలనూ తిరిగాను.  ఏ గ్రామంలోనూ 80 నుంచి 85 శాతానికి మించలేదు.  గ్రామాల వారీగా రిపోర్ట్స్ వున్నాయి.  ఆ రిపోర్ట్స్‌ను మనం ఎం.ఆర్.ఒ.లు, ఆర్.డి.ఒ.ల ద్వారా తెప్పించుకోవచ్చు కాని అది మాత్రం జరగడం లేదు.

ఉదాహరణకు నోముల గ్రామంలో, రెక్టిఫికేషన్ కోసం గత 3, 4 జన్మభూముల నుంచి రెవిన్యూ అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. కాని వారు ఆ ప్రాబ్లమ్‌ను రెక్టిపై చేయడం కాని, పట్టాదారు పాస్‌పుస్తకాలను ఇవ్వడం కాని చేయడం లేదు. అనేక సందర్భాలలో వ్రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది. అలాగే ఏలూరు వెళ్లినపుడు అక్కడ చూసాను. గిరిజనుల భూములను గిరిజనేతరులు అనుభవిస్తున్నారు. అక్కడ పోలీసు రాజ్యమేలుతున్నారు. వారి భూముల దగ్గరకి ఎవ్వరినీ వెళ్లనివ్వడం లేదు. దానికి సంబంధించిన వివరాలను తెలుసుకొని, సమస్యను పరిష్కరించమని కలెక్టర్, ఆర్.డి.ఒ.లను కోరాను, కాని వారు చేయలేదు.

గ్రామాలలో ఇంతకు ముందు వుండే పెత్తందారీ విధానం పోయిన తరువాత వి.ఎ.ఒ.లు వచ్చారు. ఈ సందర్భంగా నేను మిమ్మల్ని కోరుతున్నాను, ఒకసారి రెవిన్యూ ఆఫీసును పరిశీలించండి. 10 సంవత్సరాల నుంచి అదే ఆఫీసులో పనిచేసే వారున్నారు. సర్వీస్ రూల్స్ ప్రకారం 3 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఒకే చోట పనిచేయకూడదు. కాని ఆ విధంగా కాకుండా ఎక్కువ సంవత్సరాల నుంచీ పనిచేస్తుండంవల్ల వారు పటేల్, పట్వారీల కంటె ఎక్కువ అయ్యారు. అందువల్ల వారు రైతాంగాన్ని వేరుశనగను పురుగు పట్టినట్లు పట్టుకున్నారు.

రెవిన్యూకు సంబంధించి, అవినీతి ఇంత అని చెప్పడానికే వీలు లేదు. ఎందుకంటే, మంత్రిగారు ఒకసారి చెప్పినట్లుగా పత్రికలలో చూసాను 'ఏ శాఖలో లేదు అవినీతి' అని. ఒకసారికి పది సార్లు వారి చుట్టూ తిరిగిన తరువాత, వారికి సమర్పించవలసిన ముడుపులు సమర్పించిన తరువాతనే పని అవుతుందనేది వాస్తవం. అవినీతి ఆరోపణలు మా ద్వారా వచ్చినా, పత్రికల వారి ద్వారా వచ్చినా, మనం రియాక్ట్ కావలసిన అవసరం వుంది. అందుచేత ఏదో ఒక చర్యను ఇనీషియేట్ చేసి, ఒక అధికారిపై చర్య తీసుకుంటే, ఇంకొకరు బెదురుతారు. అలా కానట్లయితే, మొన్న ఒకరు తిన్నారు, ఈవాళ నేను తింటే ఏమిటనే ఆలోచన వస్తుంది.

ఉ.11.00

రెవెన్యూభూములకు సబంధించి మాట్లాడుతున్నాను. పట్టాదార్ పాస్‌బుక్స్ ఇచ్చారు. కాదని అనడం లేదు. విఏవోల వద్ద ఉన్నాయి. మిత్రులు ఇందాక చెప్పారు. ఆ పాస్ బుక్స్ విఏవోల నుండి పంచారా లేదా వివరాలు తెలుసుకోండని అన్నారు. గ్రామ సభలలో చెప్పించాము. గతంలో ఉన్న రెవెన్యూ మంత్రి దేవేందర్‌గౌడ్‌గారి దగ్గరకి, నేను అప్పటి మా యం ఎల్.ఏ రాఘవరెడ్డిగారు వెళ్లాము. జన్మభూమికన్నా రెవెన్యూ సదస్సులు అయితే, పూర్తిగా విశ్లేషించి గ్రామానికి ఒక రోజో, రెండు రోజులో పెడితే ఆ సమస్య పరిష్కారం అవుతుంది, ప్రజలు అప్పటికప్పుడు అవి తేల్చుకుంటారుఅని అన్నాను. తండ్రి చనిపోతే విరాసత్ చేయవలసినా ఇప్పటివరకూ ఏమీ లేదు. రోజులు, నెలలు, సంవత్సరాల తరబడి ఉన్నా పరిస్థితులు అలాగే ఉన్నాయి. అది రెవెన్యూ అధికారుల డ్యూటీ. వారు చేస్తున్నారా అనేది చూడడానికి మైక్రోస్కోప్ కావాలా? జరుగుతున్నాయా, లేదా?

కొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో, మైదాన ప్రాంతాల్లో పాస్‌బుక్స్ విషయం డిస్‌ప్యూట్‌లో ఉంది. అన్నదమ్ముల వారసత్వ తగాదాలలో ఉండిపోయింది. As per ROR Act, Revenue Officers are having every right to declare as to who is the owner of the land. దానిప్రకారంగా, లిటిగేషన్ కరెక్ట్ చేయగలరు. ఇక్కడ ఎందుకు కాదు. కాబట్టి దయచేసి గ్రామాలలో రెవెన్యూ సదస్సులను పెట్టమనండి. డిస్‌ప్యూటెడ్ ల్యాండ్స్ ఎన్ని ఉన్నాయి, ఎవరు వాస్తవంగా సేద్యం చేస్తున్నారు, చేయడం లేదు అనేది చూసి ఆ ఆక్ట్‌లో ఉన్న అధికారాలను ఉపయోగించి రైతులకు మేలు చేయమనండి. అలా చేయడంలో వెనుకాముందు అవుతున్నారు. రైతులకు చెడు జరుగుతోంది. మంచి జరగడం లేదని చెప్పరు. చెడు జరుగుతోంది. దానిని కరెక్ట్ చేయవలసిన భాద్యత ఉంది. అది ఆలోచించవలసిన అవసరం ఉంది. పాస్ బుక్స్ పర్సంటేజ్‌ని మరొక్కసారి రెవెన్యూ

మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను. ఆన్ పేపర్ చూపించిన పర్సంటేజ్‌ని దయచేసి చూడమనండి. నియోజకవర్గానికయినాసరే, గ్రామాలవారీగా, సదరు ఏజెన్సీల ద్వారా అడగమనండి. మొత్తం రైతులు, పట్టాదార్ హోల్డింగ్స్ పంపిణీ చేసింది ఎన్ని అనేది ఒక పది గ్రామాలు చూసినట్లయితే మొత్తం తెలుస్తుంది.

నేను రెవెన్యూ సదస్సులో కట్టకూరు మండలంలో చూస్తే, ఒక గ్రామంలో 1400 రైతుల ఎంట్రీస్ ఉంటే, షుమారు సగమే వచ్చాయని తేలింది. కొన్ని అక్కడిక్కడ పోయాయి. అధికారుల వద్ద చూశారు. ఫలానావారు చేస్తున్నారని చెప్పడం వల్ల ప్రయోజనం వస్తుందని అంటేసరే. అన్ని పేపర్ల ద్వారా వచ్చాయి. You can react on this issue. మరొకసారి పరిశీలించమనండి. లొసుగులు ఆలోచించమనండి. ఒక్క అవినీతి అధికారి మీద చర్య తీసుకున్నట్లయితే మిగతా వారు సెట్‌రైట్ అవ్వడానికి వీలుంది. ఇది ఏలా ఉందంటే, యధా రాజా తథా ప్రజా అన్నట్లు ఉంది. అలా కాకుండా సరయిన పద్ధతిలో ఉండాలి.

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం) : ఈ పట్టాదార్ పాస్‌బుక్స్ మీద 304 ఇచ్చింది మేము. చివరకు క్లారిఫికేషన్ అడిగే పరిస్థితి వచ్చింది. మాట్లాడినవారే రెండుసార్లు మాట్లాడుతున్నారు. ఇప్పుడయినా అవకాశం ఇచ్చినందుకు సంతోషం . ప్రభుత్వం పట్టాదార్ పాస్‌బుక్స్ విషయంలో తీసుకున్న నిర్ణయం చాలా మంచిది. రైతులందరికి దీనివల్ల చాలా మేలు చేకూరుతుంది.ముఖ్యంగా రిజిస్ట్రేషన్స్, ట్రాన్సాక్షన్స్ , లోన్స్ మొదలయిన విషయంలో బాగా జరుగుతోంది. అయినప్పటికీ అక్కడక్కడ, ఈ లోపాలు ఉన్నాయి. ఇంకా పట్టాదార్ పాస్‌బుక్స్ ఇవ్వవలసిన పరిస్థితులు ఉన్నాయి. అన్నదమ్ములు ఎప్పుడో విడిపోయి ఆ పొలాలను ఇప్పటివరకూ సాగుచేసుకుంటున్న వారు ఉన్నారు. టైమ్‌బీయింగ్ పెట్టి అప్లికేషన్స్ పెట్టుకున్నప్పటికీ, కొంత మంది విఏవోలు అబ్జక్షన్స్ చెప్పడంవల్ల వారికి పాస్ బుక్స్ ఇవ్వలేదు. వారికి సమయం ఇచ్చి పట్టాదార్ పాస్‌బుక్స్ ఇచ్చే అవకాశం కల్పిస్తారా? పట్టాదార్ పాస్‌బుక్ సమయంలో టైటిల్ డీడ్ విషయంలో క్లారిఫికేషఫ్ ఇవ్వాలి. రిజిస్ట్రేషన్‌వద్ద పట్టాదార్ పాస్‌బుక్స్ ఉండి , టైటిల్‌డీడ్స్ లేకపోతే రిజిస్ట్రేషన్ జరగని పరిస్థితి ఉంది. పట్టాదార్ పాస్‌బుక్ అప్పుడు టైటిల్ డీడ్ అవసరమా, లేదా క్లారిఫికేషన్ ఇవ్వమనండి.

డీఫార్మ్ పట్టాలు ఇచ్చిన తరువాత రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో ఇన్‌కార్పొరేట్ కాకపోవడం వల్ల ఆ రైతులకు డీఫార్మ్ పట్టాలు ఇస్తున్నా, పట్టాదార్ పాస్‌బుక్స్ ఇవ్వడం లేదు. మా తీర ప్రాంతాల్లో కొంతవరకూ సమస్యలు ఉన్నాయి. ఇంతకు ముందే సభ్యులు రామనారాయణరెడ్డిగారు మాట్లాడారు. తీర ప్రాంతాల్లో సి.ఆర్.జడ్ పరిధిలో ఉందని, ఆ సాకుతో కొంత మందికి డబ్బులు ఇచ్చినా కూడా పాస్‌బుక్స్ ఇవ్వడంలేదు. విఏవోలు రాజకీయాలు చేయడం వల్ల జాప్యం జరుగుతోంది. మా ఏరియాలో కృత్తివెన్నుఅనే మండలంలో పడతడిక, తాడివెన్ను సొసైటీలు, ఇంతేరు సర్వే నెం:94, చిన్న పాండ్రాగ , బందరు మండలంలో తాణూరు, పెద్ద పట్టణంలో షుమారు 3,000 ఎకరాల వరకూ ఈ రోజు రైతులందరూ ఆక్రమణ చేసుకొని ఉన్నారు. కొంతవరకూ పట్టాలు ఇచ్చారు. ఇంకా కొంత మందికి పట్టాలు ఇవ్వాలి. వారికి పట్టాదార్ పాస్‌బుక్స్, టైటిల్ డీడ్స్ ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

మా ప్రాంతంలో కృత్తివెన్ను మండలంలో చిన్న పాండ్రాగ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ భూములు ఉన్నాయి. షుమారు 40, 50 సంవత్సరాల నుండి ఉన్నాయి. రైతులు ఆ భూములను సాగుచేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం వీరిని తొలగించే ప్రయత్నం చేస్తోంది. రైతులు ఆందోళన చెందారు. అంతా కలెక్టర్ వద్దకు వెళ్లాము. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో డీల్ చేసి ఆ విషయంలో పట్టాలు ఇవ్వడానికి అవకాశం కల్పిస్తే బాగుంటుంది. అక్కడ రైతులంతా ఒకటి, ఒకటిన్నర, రెండు ఎకరాల వరకూ సేద్యం చేసుకుంటున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని రైతులకు ఇస్తే, బాగా ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈనాడు పట్టాదార్ పాస్ బుక్స్ ఇచ్చినందువల్ల పూర్తిగా రైతులందరికి మంచి మేలు చేకూరింది. మంత్రిగారు నేను అడిగిన దానికి క్లారిఫికేషన్ ఇవ్వాలని తమ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. యం .వి. మైసూరారెడ్డి (కమలాపురం) : చాలా మంది సభ్యులు పట్టాదార్ పాస్‌బుక్స్ సక్రమంగా పంపిణీ జరగడంలేదనీ, రెవెన్యూ ఆఫీస్‌లో అవినీతి వల్ల పంపిణీ విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని చెప్పడం జరిగింది. నేను ఒక సూచన ఇవ్వదలచాను. ఈ పట్టాదార్ పాస్‌బుక్స్ ఎన్ని రావాలి, ఎవరికి చెందాలి , ఏ డిస్‌ప్యూట్స్ ఉన్నాయి, ఇవన్నీ రెవ్యూ చేయడానికి అసైన్‌మెంట్ కమిటీలు ఉన్నాయి. అసైన్‌మెంట్ కమిటీల సమావేశంలో ఈ పట్టాదార్ పాస్‌బుక్స్ పంపిణీ గురించి రెవ్యూ చేయడానికి ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ చేస్తారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర) : 1989లో ఈ పట్టాదార్ పాస్‌బుక్స్ ప్రారంభించడం జరిగింది. దాదాపు 12 సంవత్సరాలు అయ్యింది. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఇంకా 5 లక్షల చిల్లర ఇవ్వాలని అన్నారు. వీటన్నింటికి డెడ్ లైన్ డేట్ ఎప్పుడు. ఎప్పటిలోగా ఇవ్వగలుగుతారు? 100 శాతం ఇచ్చామనే డేట్ పెట్టగలుగుతారా. రీ సెటిల్‌మెంట్ ఆఫ్ ల్యాండ్స్ చేస్తామని గతంలో ఒకటికి రెండుసార్లు ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఈ రీసెటిల్‌మెంట్ చాలా అవసరము. జాయింట్ ఫామిలీస్ డివైడ్ అవ్వడంవల్ల చిన్న చిన్న ల్యాండ్ హోల్డింగ్స్‌వచ్చి సమస్యలు ఉత్పన్నం అయినాయి. రీ సెటిల్‌మెంట్‌కి ఇచ్చినట్లయితే, చిన్న చిన్న కబ్జాలన్నీ అంటే మూడు,నాలుగు చోట్లవి అన్నీ కలిపి ఒకే ప్రక్కన చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఉ.11.10

వీరికి ఆ స్టాంపు డ్యూటీ కట్టడానికి ఎగ్జమ్షన్ ఇస్తే అనేక వివాదాలు పరిష్కారం కావడానికి ఆస్కారం ఉంటుంది. ఇటువంటిదేమైనా యింప్లిమెంట్ చేయడానికి ఆలోచన చేస్తారా ? చేస్తే ఎప్పుడు యింప్లిమెంట్ చేస్తారు ?

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పినట్లు 94.92 శాతం పాస్‌బుక్స్ రాష్ట్రమంతటా ఇవ్వడం జరిగింది. కొందరు వార్ జిల్లాల గురించి అడిగారు. కరీంనగర్ జిల్లాలో 98.45 శాతం, అనంతపూర్ జిల్లాలో 89.72 శాతం ఇవ్వడమైనది. అసలు పాస్‌బుక్ అడగని వ్యక్తులు 8 జిల్లాల్లో పరిశీలిస్తే 27,349, నాన్ సబ్మిషన్ ఆఫ్ ఫోటోస్ 24,600. ఇలా ప్రతి క్యాటగిరిలో ఉంటుంది. రామునారాయణరెడ్డి జిల్లాకి వచ్చేసరికి 6 శాతం కేసులు, ఇంటర్ స్టేట్ డిస్‌ప్యూట్ వల్ల ఉండిపోయాయి. There are certain problems. అయితే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వం కృషి చేసింది. రెవ్యూ చేస్తోంది. We have every intention to do it. Because it is our accepted policy. అందరు సభ్యులు కూడా ఈ సౌకర్యాలు రైతులకు కలిగించాలని, అవినీతి జరుగుతోందని చెప్పారు. కొందరు సభ్యులు రెవెన్యూ శాఖను వైండప్ చేయాలని చెప్పారు. ఇది ఎట్లా ఉందంటే If I have head-ache I remove my head. I don't think it is a solution. It is not so simple. కాంప్లికేటెడ్ ప్రాబ్లం. కొన్ని చోట్ల అధికారులు మీరు చెప్పినట్లు వారి విద్యుక్త ధర్మాన్ని నిర్వహించడంలో లోపాలు ఉండే ఉంటాయి. అందుకోసమే ప్రభుత్వం క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చింది. ఈ గ్రామ చావడిల్లో, గ్రామ పంచాయితీల్లో, ఆసామీ వైజ్, సర్వే నెంబరు వైజ్ పబ్లికేషన్ చేయాలని ఒక ప్రొఫార్మా ఇచ్చారని తెలియజేస్తున్నాను. The pendency list in the village was given due publicity in the village and that news item appeared in papers. MROs were asked to complete the ROR works and scrutinise. We are reviewing it at the Cabinet level to redress these problems. We are also examining the feasibility of computerising the whole thing and putting it in the Internet. పాస్ బుక్స్ ఇచ్చినట్లు రికార్డుల్లో వ్రాసుకొన్నారు, కానీ అవి రైతుల వద్ద లేవని కొందరు చెప్పారు. రైతులకు అందాలనే ఐడియాతో 'రైతు సదస్సుల్లో' ఇంతకు ముందు చేశాము. దాని ద్వారా చాలా వరకు పరిష్కారమయ్యాయి. 'జన్మభూమి' లో కూడా పరిష్కారమయ్యాయి. ఇట్లా we are making every effort. However, we cannot say that all the problems relating to land are solved, అని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. డా.మైసూరారెడ్డి గారు రెవ్యూ గురించి చెప్పారు. I don't think it is the correct thing. విలేజీ వారీగా పబ్లికేషన్ చేసి గ్రామ సభల్లో పెట్టడానికి అసైన్‌మెంటు కమిటికి ఇవ్వడానికి we don't mind as it is a public document. All the Assignment Committees

will also have a look at it, అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే, అవుటర్ డేట్ రఘువీరారెడ్డి గారు ఇతర సభ్యులు ఫిక్స్ చేయమన్నారు. It is very difficult to fix an outer date because litigation cases are also there. How long these things will take? Nobody can say. ఎవరూ చెప్పలేరు. ఫ్యామిలీ డిస్‌ప్యూట్స్ 8 జిల్లాల్లో చూస్తే 19,144 ఉన్నాయి. దానికి a person like me cannot predict as to the time that will be taken for these disputes to be settlled. However, we are trying to overcome them, అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వీలైనంత వరకు అతి తొందరగా ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

SRI N. RAGHUVEERA REDDY: Re-settlement?

SRI P. ASHOKGAJAPATHI RAJU: What is re-settlement? What does it mean? మీరెదో టర్మినాలజీ వాడి నన్ను అర్థం చేసుకోండంటే ఎట్లా ?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- రీ సెటిల్‌మెంట్ అంటే re-surveying of the land. రీ సర్వే చేస్తే చిన్న చిన్న భూములు, హోల్డింగ్స్ ఉన్నాయో, నేను కానీ ఇంకొకరుకానీ ఉంటారు. We would like to have them in one place. రీ సెటిల్‌మెంట్ చేయడంలో బార్డర్ డిస్‌ప్యూట్స్ చాలా ఉన్నాయి. ప్రభుత్వ భూములను చాలా మంది ఆక్రమించుకొన్నారు. In between parties చాలా ఉన్నాయి. రీ సర్వే జరిగితే క్రైమ్ రేటు చాలా తగ్గుతుంది because of review. పల్లెల్లో చాలా క్రైమ్ ఉంది. రీ సర్వే, సెటిల్‌మెంట్ చేస్తే Ninetynine per cent of the village problems will get solved. అది చేస్తామని గతంలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. అప్పటి రెవెన్యూ శాఖ మంత్రి దేవేందర్ గౌడ్ గారు చెప్పారు. అది చాలా అవసరం. మొత్తం డబ్బు ఖర్చు మీరు పెట్టుకోవద్దు. రైతులు కూడా సగం డబ్బు పెట్టుకొంటారు. You please take up that issue.

SRI P. ASHOKGAJAPATHI RAJU: The thing, as I understand, envisages uprooting of certain people and trying to re-root them in different places. That will generate a lot of problem.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- మీరు దేవేందర్ గౌడు గారితో విషయం మాట్లాడి తెలుసుకోండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- రఘువీరారెడ్డి గారు చెప్పింది నాకు అర్థమయ్యింది. ఒక గ్రామంలోనే చిన్న చిన్న ప్లాట్స్ వివిధ స్థలాల్లో ఉండవచ్చు. ఒకే చోటకి రైతుని తీసుకురాగల్గితే మంచిదని, ఉపయోగకరంగా ఉంటుందనే కదా మీ ఉద్దేశ్యం. That means, another ryot has to be up-rooted to bring this ryot. There will be a lot of problem and it is not a simple problem అని నేను తప్పుగా అర్థం చేసుకొని ఉంటే ఉండవచ్చు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- మంత్రిగారు అర్థము చేసుకోవాలి. రీ సర్వే అండ్ రీ సెటిల్‌మెంట్ ఒక ఇష్యూ. బార్డర్ డిస్‌ప్యూట్స్ చాలా ఉన్నాయి. పార్టీలు ఒప్పుకోకపోతే మీరు నేనూ చేసేదేమీ లేదు. మేము గ్రామాలలో ప్రొద్దున లేచినప్పటి నుండి చూస్తే 10 మంది మా దగ్గరకు వస్తే అందు 8 మంది ల్యాండ్ డిస్‌ప్యూట్స్ కి సంబంధించిన వారు ఉంటారు. కాబట్టి, దయచేసి వీటన్నిటినీ సర్వే చేయించడం చాలా అవసరం. గతంలో ప్రభుత్వం వాలెంటరీగా ముందుకు వచ్చి రీ సర్వే తదితరాలన్నీ ప్రియారిటీ ఇచ్చి చేయాలని చెప్పారు. మొత్తం సొమ్ము ప్రభుత్వమే భరించాలంటే కష్టమౌతుంది. కాబట్టి రైతుల నుండి కూడా కొంత సొమ్ము మీరు తీసుకొని చేయండి.

ఉ.11.20

SRI P. ASHOKGAJAPATHI RAJU: I have no objection for a meeting. We can meet and discuss. There are issues to be discussed. In fact, we need that. The intention of the Government is to make transparent. It is also the intention of the Government that there should be no dis-honesty at every level. We need this type of meeting to get constructive suggestions. I am thankful for the suggestion of having a meeting. Our intention is to solve these problems at the earliest. That's why I am bringing it to the notie of the august House through you.

## ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయములు

## 1. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి

CHAIRMAN: The 1st and 4th matters relating to Calling attention to matters of urgent public importance in the List of Business are postponed.

Now, I request the Minister for Home to make a statement on 2nd Calling Attention matter.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సమస్య అత్యధికంగా పెరగడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతున్నది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి 1,14,058 కి.మీ రోడ్డు నెట్ వర్క్ వుంది. ఇందులో ప్రాథమిక రోడ్డు వ్యవస్థ 34,298 కి.మీ, సెకండరీ రోడ్డు వ్యవస్థ 1,28,622 కి.మీ. పెద్దతరహా జిల్లా రోడ్లతో సహా ఇతర రోడ్లు 27,37,080కి .మీ.వున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 1999 ఆఖరు వరకు నమోదైన వాహనాల సంఖ్య 33,42,492 వీటి సంఖ్య విపరీతమైన స్థాయిలో పెరుగుతూ వున్నది.

2000 సంవత్సరంలో దాదాపు 26,052 రోడ్డు ప్రమాదాలు జరిగాయి ఈ ప్రమాదాలలో 8,338 మంది మృతి చెందారు. 33,382 మంది గాయపడ్డారు.

రోడ్డు ప్రమాదాల గురించి అనేక అధ్యయనాలను జరిపి ప్రమాదాలకు దారితీసే విధంగా వున్న వివిధ కారణాలను గుర్తించడమయింది. లోపాలు గల రోడ్లు డ్రయివర్ల అజాగ్రత్త, లోపభూయిష్ట వాహనాలు, పాదచారులు, పర్యావరణ అంశాలు వంటివి ఇందులో వున్నాయి.

రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ట్రాఫిక్ సలహా సంఘం, జిల్లా స్థాయిలో జిల్లా ట్రాఫిక్ సలహా సంఘం మినహా, ప్రస్తుతం రాష్ట్ర వ్యవస్థ ఏదీలేదు. ప్రతి జిల్లా కమిషనరేటు, తమ స్వంత రోడ్డు ట్రాఫిక్ నియంత్రణ యంత్రాంగాలను రూపొందించుకున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికే కాకుండా, ప్రమాదాలకు లోనైన క్షతగాత్రుల విషయంలో సత్వరమే ప్రతిస్పందించి, భద్రతను కల్పించి, వైద్యసహాయం అందేట్టు చూడడానికి వీలుగా , చర్యలను ఆరంభించింది. ఈ దిశగా , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర రోడ్డు భద్రత అధారిటీని ఏర్పాటుచేసే ఒక బిల్లును తీసుకు రావాలని ప్రతిపాదిస్తున్నది. ప్రయాణీకులకు రోడ్లపై భద్రతను కల్పించడం కోసం కట్టుదిట్టమైన సమన్వయీకరణను తీసుకు రావడానికి సంబంధిత

సంస్థలన్నిటి ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రోడ్డు భద్రత అథారిటీలో వుంటారు. ఈ పథకం క్రింద పారా వైద్య సిబ్బంది, ప్రాథమిక చికిత్స సామగ్రితో ఒక సంచార గస్తీ వాహనం ఉంటుంది. ప్రతి వాహనం రహదారులపై 100 కి.మీటర్ల వరకు గస్తీలు తిరుగుతూ వుంటుంది అదేవిధంగా , రహదారుల వెంబడి వైద్య సౌకర్యాలను గుర్తించి వాటిని ట్రామాకేర్ సెంటర్లుగా నెలకొల్పడమవుతుంది వీటిని కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లపై ఏకీకృతం చేసి, ప్రమాదాల కేసులను నిర్వహించడానికి అనువైన సౌకర్యాలను కల్పించడమవుతుంది. కాలక్రమేణా ప్రమాదాలకు గురైన వ్యక్తులను విమానం ద్వారా స్పెషలిస్టు ఆసుపత్రులకు తరలించడానికై మెరుగైన చర్యలను తీసుకోవచ్చును.

రహదారుల వెంబడి అక్రమాక్రమణలను తొలగించడానికి, గుర్తించినట్టి రోడ్డు అలైన్‌మెంటు, ప్రమాదాలు జరిగే ప్రదేశాలలోని లోపాలను సరిదిద్దడానికి ఆంధ్రప్రదేశ్ రోడ్డు భద్రతా అథారటీకి అధికారమివ్వడ మవుతుంది. రహదారుల వెంబడి రిక్రియేషన్ సౌకర్యాలను ఏర్పాటు చేయడం కోసం ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుంది. దృశ్య శ్రవణ ప్రచార సాధనాలు, ఇతర పద్ధతులను ఉపయోగిస్తూ వినూత్న విద్యా కార్యక్రమాల ద్వారా రోడ్డు వాడకం దారులలో కూడా చైతన్యాన్ని తీసుకు వస్తుంది.

నిరంతరం పర్యవేక్షించి, రోడ్డు సాంద్రత మున్నగు వాటిని బట్టి, రోడ్డు ఇంజనీరింగులో లోపాలను సరిదిద్దడానికై సలహా ఇవ్వడానికి పరిశోధన , అభివృద్ధి విభాగానికి ఈ అథారిటీకి ఉంటుంది.

## 2. ఖమ్మం జిల్లా, లక్ష్మి నగర్ గ్రామం వద్ద లారీ ప్రమాదంలో మరణించిన కార్మికుల గురించి

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- 14.2.2001న సుమారు మధ్యాహ్నం 2 గంటల సమరుంలో లక్ష్మి నగర్ గ్రామం దగ్గర నూటంకల గ్రామ నివాసి 38 సంవత్సరాల రామయ్య కుమారుడు పాటిబండ్ల దుర్గారావు అనే డ్రైవరు ఎ.పి 20టి-6999 నెంబరు గల లారీని దురుసుగా అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డు కల్వర్ట్‌ను గుద్దాడు. ఫలితంగా లారి కాల్వలో బోల్తా పడిపోయింది. అందులో 33 మంది ప్రయాణీకులు ప్రయాణిస్తున్నారు. వారిలో దళితుడైన 30 సంవత్సరాల భూషణం గారి కుమారుడు , ముదుగు బాబురావు, 25 సంవత్సరాల బెంజిమిన్ కుమారుడు, మేసపాము రమేష్, అక్కడికక్కడే మృతి చెందారు. వీరిద్దరు కృష్ణాజిల్లా విస్సన్నపేట మండలం కార్లమండల గ్రామానికి చెందిన దళిత లేబర్లు. లారీలో ప్రయాణిస్తున్న మరో 23 మందికి కూడా గాయాలయ్యాయి. సమాచారం అందగానే తల్లాడ ఎస్.ఐ. ఆ సంఘటన స్థలానికి వెళ్లి ఆ లారీని తొలగించారు. గాయపడిన వారందరిని ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన 23 మందిలో 6 గురిని ఇన్‌పేషెంట్లగాను, మిగిలిన వారిని అవుట్ పేషెంట్లగాను చికిత్స చేయడమయినది. సంఘటన జరిగినప్పుడు లారీలో 33 మంది ప్రయాణిస్తున్నారు. లారీ ఖమ్మం జిల్లా జన్నారం గ్రామం నుండి కృష్ణా జిల్లా కొర్లమండల గ్రామానికి వెళుతున్నది.

14.2.2001 తేదీ సాయంత్రం 4 గంటల సమయంలో కొర్లమండల గ్రామ నివాసి గొల్లమండల వేంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదుపై ఐ.పి.సి 304,337 సెక్షన్స్ క్రింద తల్లాడ పోలీసు స్టేషనులో నేరం నెం . 25/2001 గా ఒక కేసు నమోదు చేయడమయినది. కొర్లమండల గ్రామస్తుడు దళితుడు అయిన 35 సంవత్సరాల పోతయ్య కుమారుడు గడ్డల సారయ్య 21.2.2001 వ తేదీ తెల్లవారు జామున 4 గంటలకు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

నిందితుడైన డ్రైవరును 15.2.2001 తేదీన అరెస్టు చేసి జుడిషియల్ కస్టడీకి పంపడమయినది. కేసును దర్యాప్తు చేయడం జరుగుతున్నది

శ్రీ ఎన్. స్వామి దాస్ (తిరువూరు) :- అధ్యక్షా, నా నియోజక వర్గానికి సంబంధించిన విస్సన్నపేట మండలం, కార్లమండల గ్రామానికి చెందిన 33 మంది కార్మికులు లారీలో ప్రయాణిస్తున్నారు. లారీ ఖమ్మం జిల్లా జన్నారం నుండి కృష్ణా జిల్లా కొర్ల మండల గ్రామానికి వెళుతున్నది. ఒక 10 రోజులు కూలి చేసుకుని తరువాత వారు లారీని పెట్టుకుని తమ ప్రాంతానికి ప్రయాణించ సాగారు. అందులో లేడీస్ క్యాబిన్‌లోనూ, మగవారు లారీలో పైకి ఎక్కారు. అయితే ట్రాఫిక్‌లో లారీని దురుసుగా నడుపుతున్న పాటిబండ్ల దుర్గా రావు లారీని కల్వర్ట్‌కు గుద్దడం జరిగింది. అతని నిర్లక్ష్యం వల్లనే లక్ష్మినగరుకు చెందిన వారు ప్రమాదానికి గురవడం జరిగింది. తల్లాడ మండలానికి 3 కి.మీ. సమీపంలో లారీ బోల్తాకొట్టడం జరిగింది. వెంటనే 14.2.2001 తేదీ సాయంత్రం 4 గంటల సమయంలో కొర్లమండల నివాసి గొల్లమండల వేంకటేశ్వర్లు తల్లాడ పోలీసు స్టేషనులో ఈ విషయమై ఫిర్యాదు చేయడం జరిగింది. లారీ ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రమాదంలో దళితుడైన 30 సంవత్సరాల భూషణంగారి కుమారుడు ముదుగు బాబురావు, 25 సంవత్సరాల బెంజిమెన్ కుమారుడు మేసాము రమేష్ అక్కడికక్కడే మృతిచెందారు. క్యాబిన్ లో వున్న స్త్రీలు డ్వాక్రా సంఘంలో సభ్యులు. వారు ఈత బుట్టలు అల్లడం చేస్తారు. అలాంటి వారు బాగా ప్రమాదానికి గురయ్యారు. వారు తీవ్ర గాయాలకు గురయ్యారు. క్యాబిన్‌లో వున్నటువంటి క్యాబిన్ మూలంగానూ, రేడియేటర్‌లోని ఆయిల్ మూలంగాను అవి ఒలికి వారిపై పడటంతో వారికి బాగా ప్రమాదం సంభవించింది.

ఉ.11-30

తీవ్రమైన గాయాలు అయి 60,70 శాతం కాలిపోయారు. ఇప్పుడు ఖమ్మం ఆసుపత్రిలో చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టులాడుతున్నారు. గడ్డలసారయ్య అనే అతన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం అతను 21-2-2001 మరణించడం జరిగింది. వీళ్లు అందరు కూడా పేద దళిత కుటుంబాలకు చెందినటువంటి ఒకే గ్రామస్థులు. వాళ్లు ఇప్పుడు చాలా దీనావస్థలో ఉన్నారు. వాళ్ల వృత్తి చేసుకొనేటటువంటి పరిస్థితిలో కూడా లేరు. వాళ్లయొక్క జీవన భృతికొ మేము అంతా చందాలు వసూలు చేసి 3 క్వింటాళ్ల బియ్యం, 10 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. తిండిలేనటువంటి నిరుపేదలు వాళ్లు . ఈత బుట్టలు అల్లుకొని అమ్ముకొనేటటువంటి వాళ్లు . వాళ్లని ప్రభుత్వం ఉదారంగా ఆదుకొని చనిపోయినటువంటి వారికి ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయలు, గాయపడినటువంటి కుటుంబానికి 50 వేల రూపాయల చొప్పున, కాళ్లు చేతులు విరిగినటువంటి వాళ్లకి ఉదారంగా ఆదుకొని ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుకుంటున్నాను. వాళ్లు మా నియోజక వర్గానికి చెందిన వారు. ఆ గ్రామంలో ఉన్నటువంటి పరిస్థితి పూర్తిగా అవగాహన చేసుకొని ఉదారస్వభావంతో ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.సత్యానందరావు (కొత్తపేట) : అధ్యక్షా, ఈ రోడ్డు ప్రమాద ల వల్ల సంవత్సరానికి సుమరుగా 8వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. సుమారు 33 వేల మంది గాయాలకు గురి అవుతున్నారు. ఈనాడు రోడ్లు వందలాది కోట్లరూపాయలు ఖర్చు పెట్టి చేస్తున్నప్పటికి ప్రమాదాల సంఖ్య మాత్రం ఏమాత్రం తగ్గించలేకపోతున్నాము. దానికి కారణం ప్రధానంగా లక్షలాది వాహనాలు ప్రతి సంవత్సరం కొత్తగా రావడం . గౌరవ నీయులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వందలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రోడ్లను అభివృద్ధి పర్చినా ప్రమాదాలు తగ్గక పోగా రోడ్లు బాగా ఉండడంవల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా రాష్ట్ర జనాభాతోబాటుగా సుమారుగా 36 లక్షలపైగా వాహనాలు వస్తున్నాయి. వేగవంతంగా ప్రయాణం చేయడమే ప్రధాన కారణంగా కనిపిస్తావున్నది.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ My Point of Order pertains to Rule 74 because our time is very less to discuss several issues which are on the agenda. So, I bring it to the notice of the House that we should go in accordance with the rules and procedures, otherwise, we may not complete our agenda which is for five hours and which is slated for the day's business.

చైర్మన్: వై. రామకృష్ణుడు,

SRI Y. RAMAKRISHNUDU: There is a difference between Rule 304 and Rule 74. రూలు 74 ప్రకారం కాల్ ఎటెన్షన్‌కు ఎవరు నోటీసు ఇచ్చినా సంబంధంచిన మంత్రిగారు స్టేటుమెంటు చేసిన తరువాత దాని మీద డిబేట్ జరగడానికి ఏవిధమైన స్కోప్ లేదు. ఎవరైనా కావాలని అనుకొంటే ఒక క్వొశ్చన్ కాని లేకపోతే క్లారిఫికేషన్ కాని అడగవచ్చు కాని కాల్ అటెన్షన్ మీద ఏదైనా క్వొశ్చన్ రూపంలో అడిగితే సరిపోతుంది . మనం 304లో చర్చించడానికి క్లారిఫికేషన్ అడగడానికి స్కోప్ ఉన్నది. కాబట్టి కాల్ అటెన్షన్ మీద డిబేట్ చేస్తే అది రియల్ ఎజండాకి మనకు టైము లేకుండా పోతుంది . అందుచేత ఐ request the Hon'ble Chairman to just follow the procedure.

శ్రీ బి.సత్యానందరావు: అధ్యక్షా, ఈ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతా సంస్థను ఏర్పాటు చేస్తున్నట్టు, దానికోసం ప్రత్యేకమైన బిల్లును తీసుకొనివస్తునట్టు మంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ రో డ్డు భద్రతా సంస్థ ద్వారా హైవే పెట్రోలింగ్, హైవే పోలీస్ స్టేషన్సు , ట్రాఫిక్ నియంత్రణకు రోడ్లు విస్తరణ ఇటువంటి ఏర్పాటు చేయడంతోబాటు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రిలో చేర్పించి వారికి సహాయం అందే విధంగా వారి ప్రాణాలు కాపాడుకోడానికి ఏదైనా సమాచార వ్యవస్థను, డ్రైవర్సు కోసం విశ్రాంతి గదులు, పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి రోడ్ల ప్రమాదాల నివారణకు కృ షి చేయాలని చెప్పి మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.కోటేశ్వరరావు () :అధ్యక్షా, ఈ నెల 14వ తేదీన తెల్లాడ మండలం ఏనుకూరు గ్రామం వద్ద ఘోరమైనటువంటి ప్రమాదం జరిగింది. లారి మీద ప్రయాణిస్తున్నటువంటి ప్రయాణీకులు అందురూ కూడా చిన్న కూలీలు, చేతి వృత్తులు చేసుకొనే జీవనాధారం ప్రధానంగా ఉండేటటువంటి వారు. ప్రక్కనే ఉన్నటువంటి తిరువూరు నియోజకవర్గం విసన్నపేట మండలానికి చెందిన వారు అంతా దాదాపు 10 రోజులుగా ప్రక్కనే ఉన్నటువంటి ఏనుకూరు మండలంలో ఉన్నటువంటి జన్నారం గ్రామానికి వెళ్లి వారి వృత్తికి పనికివచ్చేటటువంటి ఈతచువ్వలను కలక్టు చేసుకొని తిరిగి వాటిని వారి గ్రామాలకు తీసుకొనిపోయి, మామిడిపండ్లు ఎక్స్‌పోర్టు చేయడానికి కావలసినటువంటి బుట్టలు అల్లుకొని జీవనాన్ని గడిపేటటువంటి వారు. ఈ ప్రమాదంలో బాబురావు ,మేసపాము రమేష్ అక్కడికక్కడే మృతి చెందారు. ఇంకొకరు గడ్డల సారయ్య అనే అతన్నీ ఉస్మానియా ఆసుపత్రికి తీసుకొనివస్తే వైద్యం జరుగుతుండగనే వారు కూడా మరణించారు. చాలా ఘోరమైనటువంటి విషాదమైనటువంటి యాక్సిడెంటు జరిగింది. డ్వాక్రా సంఘాలకు చెందినటువంటి వారు కూడా ఉన్నారు. వారు ఇప్పుడు కూడా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచి వారికి వైద్య సౌకర్యం జరిపించడం జరుగుతోంది. ఇంకా కొంతమంది కాళ్లు చేతులు విరిగిపోయి వారు వృత్తిని చేసుకోలేనటువంటి పరిస్థితిలో ఉన్నారు. అందుకని ప్రభుత్వం వెంటనే వీరి రిస్కుకు రావలసినటువంటి అవసరం వుంది.
వీరికి ఆర్థికంగా సహాయం చేసి వారు వృత్తి పని చేసుకొనేటటువంటివరకు ఆర్థిక సహాయం కొనసాగించవలసిన అవసరం ఉన్నది. చనిపోయినటువంటి వారికి లక్ష రూపాయలకు తగ్గకుండా ఆపత్‌బంధు పథకం ద్వారా కాని లేకపోతే ఇంకా ఏమైనా పథకం ద్వారా కాని ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిన అవసరం ఉందని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. బాగా తీవ్రంగా గాయపడి ఇప్పటికికోలుకోలేనటువంటి పరిస్థితిలో ఉన్నవారికి ఏదో విధంగా ఆర్థిక సహాయం ఎక్స్‌గ్రేషియా రూపంలో అందించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రోడ్డు ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా నివారణకు కావలసినటువంటి చర్యలు తీసుకొని ప్రమాదాలు నివారించడానికి ఒక బృహత్తరమైన ఒక మంచి ప్రణాళిక ద్వారా కార్యక్రమాన్ని తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాగిత వెంకటరావు: అధ్యక్షా, ఈ యాక్సిడెంట్సు జరగడానికి ముఖ్యంగా లారీలు, ట్రాక్టర్సు , జనాన్ని తోలడానికి అవకాశం లేకపోయినా,ఇర్రెగ్యులర్‌గా జనాన్ని ఎక్కించుకోవడంవల్ల అతి వేగంగా పోవడంవల్ల ఎక్కువగా జరుగుతున్నాయి.

ప్రభుత్వం వారు వందలాది కోట్లరూపాయలు ఖర్చు పెట్టి మంచి రోడ్లు వేస్తున్నారు. అయినప్పటికి కూడా యాక్సిడెంట్సు ఇంకా జరుగుతున్నాయి. వేగాన్ని తగ్గించేటటువంటి విధానం ఒకటి ప్రభుత్వం వారు ఆలోచించాలి.
ను.11.40

శ్రీ కె. వెంకట్రావు: కం. : అదేవిధంగా లారీల మీద, ట్రక్స్ మీద జనాన్ని తోలే పద్ధతిని కూడా అరికట్టే ఆలోచన చేయాలి. ఈ మధ్యకాలంలో మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ''రోడ్స్ సేఫ్టీ అథారిటీ'' పేరుతో ఒక చట్టాన్ని తీసుకురాబోతున్నామని, దాని ద్వారా తప్పనిసరిగా యాక్సిడెంట్స్ నివారించటానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇది ఎంతవరకు వచ్చింది? దీనిపై మంత్రిగారు పూర్తి వివరాలు చెప్పాలి. బాబురావు, సారయ్య, రమేష్‌లు ఖమ్మం జిల్లా లక్ష్మీనగరంవద్ద జరిగిన రోడ్డు యాక్సిడెంట్‌లో చనిపోవటం జరిగింది. వారంతా కృష్ణా జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని పలనాడు గ్రామానికి చెందిన పేద వ్యక్తులు. కుమారి, చిట్టెమ్మ, మరియమ్మ అనే వ్యక్తులు ఇఛొ్ఘఛిజౌఇట్టజ్ఞలో ఉన్నారు. వారు కూడా బ్రతుకుతారో, చనిపోతారో తెలియని పరిస్థితిలో ఉన్నారు. వీరంతా పేదవర్గానికి చెందినవారు కావున వీరిని ఆపద్బంధు పథకం ద్వారాగాని, సి.ఎమ్. రిలీఫ్ ఫండ్‌నుండిగాని సహాయం చేసి ఆదుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో government of Andhra Pradesh is deelply concerned at the alarming problem of road accidents అని ఇచ్చారు. వారు ఎక్కువ బాధను వ్యక్తంచేస్తున్నారేగాని వీటిని అరికట్టటానికి చర్యలు తీసుకున్నట్లు కనపడటంలేదు. In Andhra Pradesh roads are the most dangerous places for vehicular traffic. ఈ విషయంలో వరల్డ్ బ్యాంక్ జరిపిన సర్వేలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రస్తావించిన మాట వాస్తవమేనా? ఈ విషయం మీ నోటీస్‌లో ఉన్నదా? ఈ రోజు రోడ్లపై వెహిక్యులర్ ట్రాఫిక్ పెరిగిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం తగినవిధంగా స్పందించి అవసరమైన సదుపాయాలు కల్పించాలి, రోడ్లు డెవలప్ చేయాలి. మనం కల్పించే సదుపాయాలు పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా సరిపోవటంలేదు. అందువలనే యాక్సిడెంట్స్ పెరిగిపోతున్నాయి. మీరు చట్టాలు తీసుకువస్తామని అంటున్నారు. దీనికి చట్టాలు కాదు చిత్తశుద్ధి అవసరం. ఇప్పుడు ఉన్న చ ట్టాలు సక్రమంగా ఉపయోగించుకుంటేనే వీటిని ఆపటానికి వీలుంటుంది. హోంమినిష్టర్‌గారు మాట్లాడుతూ యాక్సిడెంట్స్ జరిగిన చోట అవసరమైతే హెలికాప్టర్స్ ఉపయోగించుకుంటామని అంటున్నారు. ప్రస్తుతం హాస్పటల్స్‌లో ఉంటున్న అంబులెన్స్‌లు పనిచేయటంలేదు. హైవే పెట్రోలింగ్ కొరకు మీకు క్రొత్త చట్టం అవసరం లేదు, స్పీడ్ లిమిట్ కంట్రోల్ చేయటానికి మీకు క్రొత్త చట్టం అవసరం లేదు. ప్రస్తుతం ఉన్న చట్టాలతోటే మీరు ఈ పనులు చేయవచ్చు. రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఒక్కటే కాకుండా ప్రభుత్వం ఆల్టర్‌నేటివ్ ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీస్ గురించి ఆలోచించాలి. ప్రతిఒక్కటి రోడ్ ద్వారానే కాకుండా రైల్ ట్రాన్స్‌పోర్ట్ లేదా మిగిలిన ట్రాన్స్‌పోర్ట్‌ల ద్వారా చేస్తే రోడ్ ట్రాఫిక్‌ను తగ్గించటానికి వీలుంటుంది. మీరు ఇటువంటి చర్యలు ఆలోచిస్తారా?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ఈ యాక్సిడెంట్స్ ముఖ్యంగా రోడ్స్ సరిగాలేనందున, డ్రైవర్స్‌కు సరైన నైపుణ్యం లేనందున ఎక్కువగా జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో నిర్దిష్టమైన ప్రమాణాలలో రోడ్స్ లేవు. వాహనాలయొక్క విడి భాగాలు, ఉదాహరణకు టైర్స్ సరిగాలేనందున, వాటి జీవితకాలం అయిపోయినప్పటికీ వాడుతున్నందువలన యాక్సిడెంట్స్ జరిగిన ప్రాణనష్టం జరుగుతుందని తెలియచేస్తున్నాను. ఇది ఎవరో ఇచ్చిన రిపోర్ట్ కాదు, వరల్డ్‌బ్యాంకు ఇచ్చిన రిపోర్ట్.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మేడమ్ స్పీకర్: క్లారిఫికేషన్ అడగండి. రూల్ 74లో స్పీచస్ ఉండవు, క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అందరినీ ఎలవ్ చేశారు. నావద్దకు వచ్చేసరికి క్లారిఫికేషన్ అంటున్నారు. ఈ పద్ధతి నా తరువాత మొదలుపెట్టండమ్మా.

మేడమ్ స్పీకర్: క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: చైనా, సింగపూర్, జపాన్‌లలోని రహదారులను మనం ఎప్పుడూ కీర్తిస్తుంటాము. ఆ నైపుణ్యాన్ని ఉపయోగించి మన రోడ్స్‌ను కూడా ఆవిధంగా తయారుచేయటానికి మీవద్ద ప్రపోజల్స్ ఏమైనా ఉన్నాయా? ఇక్కడి రోడ్లపై సీతకన్ను వేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఆర్ అండ్ బి క్రింద కొన్ని వేల, లక్షల కిలోమీటర్ల పరిధిలో రోడ్లు ఉన్నాయి. వీటిలో నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు, జిల్లా ప్రధాన రహదార్లు ఉన్నాయి. రెండు సంవత్సరాలకు పూర్వం దాదాపు 20,000 కిలోమీటర్ల విస్తీర్ణంగల పంచాయితీ రోడ్లను ఆర్ అండ్ బి టేకప్ చేసింది. వాటిని బాగుచేయటానికి ఈరోజువరకు ప్లాన్స్ తయారయ్యాయా? ఆవిధంగా చేయనందువల్లే ఈనాడు ఎక్కువగా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి.

మేడమ్ స్పీకర్: ట్రాన్స్‌పోర్ట్‌పైన, హోంపైన డిమాండ్స్ ఉన్నాయి. మీరు వాటిపై మాట్లాడేప్పుడు టైమ్ తీసుకోండి. అప్పుడు మాట్లాడండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: ఒక్క నిమిషం మేడమ్. నెల్లూరు విషయం చెప్పి ముగిస్తాను. పెరిగిన వెహికిల్స్ సంఖ్య ఎంత? వాటి స్పీడ్ కంట్రోల్ చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా? ఈ స్పీడ్ యుగంలో స్పీడ్‌పై కంట్రోల్ పెట్టి నట్లయితే వెహికిల్స్‌లో పోవటం ఎందుకు? దానికి బదులు రోడ్లు బాగుచేసుకోవాలి. టౌన్స్‌లో ట్రాఫిక్‌కొరకు ప్రత్యేకంగా ఒక అథారిటీనిగాని, ఒక కన్‌సల్టెన్సీనిగాని ఏర్పాటుచేసుకోవాలి. ట్రాఫిక్ నియంత్రణ కొరకు టెక్నికల్ కన్‌సల్టెన్సీని ఏర్పాటుచేసుకునే ఆలోచన ఏమైనా మీకు ఉన్నదా? నెల్లూరులో 1996 నుండి 1999 వరకు వరుసగా 147, 167, 176, 117 యాక్సిడెంట్ కేసులు బుక్ అయ్యాయి. అలాగే వాటిల్లో మరణించిన వారి సంఖ్య వరుసగా 27, 37, 40, 34గా నమోదైనది.

మేడమ్ స్పీకర్: పూర్తిచేయండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: ఒక్క నిమిషం మేడమ్. ప్రతి పట్టణానికి బైపాస్ రోడ్లు వేసే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా? ఎన్.హెచ్. 5 లో దాదాపు ట్రాఫిక్ మొత్తం నెల్లూరు, కావలి పట్టణాల మీదుగా పోతుంది. చెన్నై – కలకత్తాల మధ్య బైపాస్ రోడ్లు లేని పట్టణాలు ఏమైనా ఉన్నాయంటే ఇవి రెండే. దీనివల్ల యాక్సిడెంట్స్ ఎక్కువగా అవుతున్నాయి. అక్కడ ప్రతి సంవత్సరం యాక్సిడెంట్స్ పెరుగుతూనే ఉన్నాయి. కనుక ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

మేడమ్ స్పీకర్: బైపాస్ రోడ్లు హోం మినిస్టర్ వేపిస్తారా? దీనిపైన కావాలంటే డిమాండ్స్‌లో మాట్లాడండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి కాబట్టి దీనిని ఇక్కడ ప్రస్తావించాను మేడమ్. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

ASADUDDIN OWAISY (Charminar) :Madam Speaker, my clarification is that I would like to know from the Hon'ble Minister for Home as to what steps are being taken to control the drivers of the APSRTC because majority of the accidental deaths are occurring due to their rough and rash driving in

the City of Hyderabad. They are the main perpetrators of these accidental deaths. Secondly, what steps are being taken to ensure that traffic lights are erected at important junctions in the City of Hyderabad and thirdly, the APSRTC drivers are stopping their buses in middle of the road instead of in front of the bus stands. I request the Minister to kindly clarify my points.

మ 11.50

**శ్రీ టి .దేవేందర్‌గౌడ్‌:** మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు చాలా మంచి విషయాలు చెప్పారు. వారు చెప్పిన విషయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మంచి సూచనలు ఇచ్చారు .ఇది నిజంగా మనం ఆందోళన చెందవలసిన అంశం . ప్రతి సంవత్సరం రోడ్ యాక్సిడెంట్స్ విపరీతంగా జరుగుతున్నాయి. మనం రోడ్లు వేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం . వాహనాల సంఖ్య కూడా బాగా పెరిగిపోతోంది. రాష్ట్రంలో ఇప్పుడు 33లక్షల వాహనాలున్నాయి. హైదరాబాదు నగరంలోనే పది లక్షలు దాటిపోయింది. ప్రతి సంవత్సరం ఒక లక్ష వాహనాలు యాడ్ అవుతున్నాయి. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో మూడు నుంచి మూడున్నర లక్షల వాహనాలు పెరుగుతున్నాయి. వాహనాల సంఖ్య ఊహించనంతగా పెరిగిపోతున్నందున రోడ్లను వివిధ పథకాల క్రింద పెంచుకుంటూ పోతున్నాం . దీనివల్ల విపరీతమైన స్పీడు పెరిగిపోతోంది. కాని దానికి తగినట్లుగా రోడ్ సేఫ్టీ మీద శ్రద్ధ తీసుకోలేదన్న విషయం వాస్తవం . ఇన్ని సంవత్సరాలుగా దానిపైన బాగా శ్రద్ధ తీసుకోలేని కారణంగా విపరీతమైన యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. గత సంవత్సరం 8003 మంది చనిపోయారు. ఇతర రాష్ట్రాల్లో ఇంకా ఎక్కువగా వున్నాయి. మహారాష్ట్ర అయితే 23 శాతంతో దేశంలోనే ప్ర థమ స్థానంలో వుంది. నేను వారితో కంపేర్ చేసుకోవడం లేదు. కాని మనం ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది. ఈ రోడ్స్ అన్నవి ఒక డిపార్టుమెంటుకు సంబంధించిన అంశం కాదు. ఆర్ అండ్ బి వారు రోడ్స్ వేస్తుంటారు, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ వారు కూడా వేస్తుంటారు, ఏవైనా ఎన్‌క్రోచ్‌మెంట్స్ అయితే రెవెన్యూ డిపార్టుమెంటు వారు చూస్తారు. ఆవిధంగా వివిధ డిపార్టుమెంట్లు ఈవిషయంలో ఇన్వాల్వ్‌మెంటు కావడం మూలంగా వివిధ డిపార్టుమెంట్ల మధ్య సరైన కోఆర్డినేషన్ లేకపోవడం వల్ల రోడ్ సేఫ్టీ మీద ఎవ్వరూ కూడా సరైన శ్రద్ధ చూపలేకపోయారు. దీనిని గ్రహించి ఈరోజున యాక్సిడెంట్స్ తగ్గించడానికి ఒక సైంటిఫిక్ సిస్టం ఉండాలని, అన్ని డిపార్టుమెంట్లు కోఆర్డినేషన్స్ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో రోడ్ సేఫ్టీ అథారిటీ ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందుకే ఈ బిల్లు తీసుకరావడం జరుగుతోంది. బిల్లు వచ్చే దాకా ఆగవలసిని పని లేకుండా కొన్ని చర్యలపై ఇనీషియేట్ తీసుకోవడం జరిగింది. హైవేస్ పైన పెట్రోలింగ్ కోసం వెహికల్స్ ఏర్పాటు చేస్తున్నాం . వంద కిలోమీటర్లకు ఒక వెహికల్ చొప్పున హైవేస్ పైన పెట్రోలింగ్ పెట్టడం జరుగుతోంది. అందులోనే మెడికల్ ఎయిడ్ కూడా వుంటుంది. యాక్సిడెంట్ జరిగిన గంట లోపల వారిని హాస్పిటలైజ్ చేయగలిగితే వారి ప్రాణాలు కాపాడే అవకాశం వుందని వివిధ రిపోర్టులు తెలుపుతున్నాయి. అందుకే ఇటువంటి చర్యలు తీసుకోవడం కోసం ఈ అథారిటీకి పలు రకాలు అధికారాలు ఇస్తున్నాం . దీనిలో భాగంగా సామాన్య ప్రజలను ఎడ్యుకేట్ చేయడం, రోడ్ల నిర్మాణానికి సక్రమంగా ప్లానింగ్ చేసుకోవడం, జంక్షన్స్‌ను సక్రమంగా ఐడెంటిఫై చేయడం, పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ లైటింగ్ సిస్టంను ఇంప్రూవ్ చేసుకోవడం, యాక్సిడెంట్స్‌ను నివారించడానికి కావలసిన చర్యలను తీసుకోవడం జరుగుతోంది. అందుకే రోడ్ సేఫ్టీ అథారిటీ ద్వారా ఇవన్నీ చేయాలనే ఉద్దేశ్యంతో ఇపుడు కాకపోయినా అయిదు సంవత్సరాలకో, పది సంవత్సరాలకో అవసరమైతే ఇటువంటి సందర్భాల్లో హెలికాప్టర్‌ను కూడా పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం . అది ఇప్పుడు అయ్యే పని కాదు. ఈరోజు అంబులెన్స్‌లే పెట్టలేకపోతున్నాం . కాని విజన్ అంటూ వుండాలి. భవిష్యత్తులో హెలికాప్టర్ ఉపయోగించాలనే ఉద్దేశ్యంతో మేము బిల్లులో మెన్షన్ చేశాం . మొన్న జరిగిన యాక్సిడెంట్‌లో చనిపోయిన వారికి ''ఆపద్బంధు'' పథకం క్రింద కావలసిన సహాయసహకారాలను ప్రభుత్వ పరంగా కల్పిస్తామని తెలియజేసుకుంటున్నాను.

Madam Speaker: The fourth matter posted under Rule-74 is postponed. Now tea break for ten minutes.

**(Then the House adjourned at 11.55 AM for tea break )**

(టీ బ్రేక్ అనంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12.10 నిముషములకు ప్రారంభమైనది.)
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలోవున్నారు).

MADAM SPEAKER: Now, general discussion on Budget. ఇంద్రసేనారెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా, 2001-2002 సంవత్సరానికి రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడుగారు సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలించినట్లయితే, దానికి రంగు, రుచి, వాసన లేనటువంటి ఒక వింత పదార్థంగా, ఒక జడ పదార్థంలా కనిపిస్తోంది.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు బడ్జెట్ గురించి మాట్లాడుతూ, రంగు, రుచి లేదని అంటున్నారు. కొంపదీసి ఆయన ఈ పేపర్లనుగాని తినేశారా? అని అనిపిస్తోంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అంతగా ఈ పేపర్లను తిన్నందువల్లే ఈవిధంగా తప్పులను పట్టుకున్నది.

మేడమ్ స్పీకర్: మొత్తానికి మీ(ఆర్థికశాఖామంత్రి ) పేపర్లను ఇంద్రసేనారెడ్డిగారు తినేశారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఆర్థికశాఖామంత్రిగారు ఇచ్చిన 47 పేజీల ప్రసంగంలో గర్వించదగ్గ విషయం ఒక్కటి కూడా లేదు. ఈ బడ్జెట్‌ను చూసిన తర్వాత విపరీతమైన ఆందోళన కలుగుతోంది. రాష్ట్ర వార్షిక ప్రణాళిక మొత్తానికి సంబంధించి అప్పుల రూపంలోనే డబ్బులను సేకరించి, దాని ద్వారానే ప్రభుత్వాన్ని నడపాలన్నది స్పష్టంగా ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అద్దం పడుతోంది. అప్పు చేసినా కనీసం పప్పుకూడైనా దొరుకుతుందనే నమ్మకం ఇంతకుముందు వుండేది. కాని ఇప్పుడు అది కూడా దొరకదనే డౌట్ వస్తోంది. 1993 వరకు ఏవైతే అప్పులు చేశారో, అప్పటివరకున్నటువంటి అప్పుల మొత్తాన్ని ఈ

ఒక్క సంవత్సరంలోనే చేయవలసి రావడం నిజంగా ఇది ఆందోళనకరమైన విషయమని నేను చెబుతున్నాను. పెరుగుతున్నటువంటి లోటు బడ్జెట్ గాని, రెవెన్యూ బడ్జెట్‌ను గాని ప్రతిసంవత్సరం సరిచేసుకోవాలి. ప్రతి సంవత్సరం వున్నటువంటి గ్యాప్‌ను పూర్తి చేసుకోవాలి. కాని ఆవిధమైన ఆలోచన, ఆ రకమైన చర్యలు వీరు తీసుకున్నట్లు కనిపించలేదు.

గత సంవత్సరం వృధా ఖర్చులు తగ్గిస్తామని, ఇంకా అనేక రకమైన చర్యలు తీసుకుంటామని, డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ టేకప్ చేసి రిజల్ట్స్ చూపిస్తామని చెప్పారు. కాని గత సంవత్సరం అనుత్పాదక వ్యయం మళ్లీ ఎక్కువ చేశారు. అంతకుముందు దానికంటె ఎక్కువగా రోజురోజుకు పెరిగిపోవడం, ఈ విషయాన్ని అనేక సందర్భాల్లో నా ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో, నా బడ్జెట్ స్పీచ్‌లో ఎక్కడ అవకాశం వస్తే అక్కడ చెబుతూనే వచ్చాను. కాని నేను ఇచ్చిన సూచనలను ప్రభుత్వం పట్టించుకోలేదు. గత సంవత్సరం అంటే 2000-2001 లో జీరో బేస్డ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినపుడు కూడా నేను చెప్పాను, ఈ జీరో బేస్డ్ బడ్జెట్ అన్నది ప్రపంచంలో ఎక్కడా కూడా సక్సెస్ కాలేదు, కేవలం ఒక పేరును తీసుకుని ఆ పేరు మీద పోవాలనుకునే ఆలోచన సరైనది కాదు, దీని మీద విస్తృ తంగా చర్చ జరగాలి , ఆ తర్వాత దాన్ని ఎడాప్ట్ చేయాలని చెప్పాను. కాని ఆరు నెలల కాలంలోనే ఈ బడ్జెట్ విషయాలన్నీ కూడా బయట పడ్డాయి, దాని బండారమంతా బయట పడింది. ఈ జీరో బేస్డ్ బడ్జెట్ మొదటి మూడు నెలలు బాగుంది, బాగుంది అని ఈ బడ్జెట్ పుస్తకంలో చెప్పారు. అయితే, ఏ ఏ డిపార్టుమెంట్లలో బాగుంది, ఏరకమైన ఇంప్రూవ్‌మెంట్స్ వచ్చాయి అనే విషయం మాత్రం ఇందులో చెప్పలేదు. గత సంవత్సరం బాగుందని చెప్పాము కాబట్టి ఇప్పుడు బాగాలేదని చెబితే బాగుండదని, అందుకని బాగుందని చెప్పి ఒక పాసింగ్ రిమార్క్ చేశారు. ఒకవేళ జీరో బేస్డ్ బడ్దెట్ బాగుంటే దాన్ని ఈ సంవత్సరం ఎందుకు ఎడాప్ట్ చేయలేదు? ఏ ఏ డిపార్టుమెంట్లలో ఎంత ఇంప్రూవ్‌మెంట్ వచ్చింది, దీనివల్ల ఎంత సాధించామనే విషయాన్ని ఈ హౌస్‌కు చెప్పండి, మేము కూడా దాన్ని వెల్‌కమ్ చేస్తాం . గత సంవత్సరానికి సంబంధించి ఎకనామిక్ సర్వే రిపోర్టును ప్రభుత్వం హౌసుకు సమర్పించింది. ఆదాయవ్యయాలు, వాటి మధ్య వుండే గ్యాప్‌ను సర్దుబాటు చేయలేదు. అప్పటినుంచి ఇప్పటివరకు ఏ రకమైన సర్దుబాట్లు చేయలేదు. అంతకుముందు పెండింగులో వున్నటువంటి బిల్స్ పేమెంట్స్ ఏవైతే వున్నాయో, వాటిని మాత్రం సర్దుబాటు చేశారు. వాటిని కూడా చేసినటువంటి అప్పులతోటే సర్దుబాటు చేసినట్లు కనిపిస్తోందే తప్ప రియల్‌గా కలెక్షన్స్ ఏవేతే వున్నాయో వాటిని గతంలో కలెక్ట్ చేసినట్లు కనిపించడం లేదు.

మార్కెట్‌లో తెచ్చిన అప్పులు, కేంద్రప్రభుత్నం నుంచి తెచ్చిన అప్పులు, అదేవిధంగా బయటి దేశాల నుంచి అప్పులు అన్నీ కలిపి ఇప్పటివరకు రూ.35వేల కోట్ల అప్పు వుందని, ఈ సంవత్సరం మళ్లీ ఇంకా రూ.8500 కోట్ల అప్పు తీసుకొస్తామని చెబుతున్నారు. అంతా రూ.40వేల కోట్లకు పైనే అవుతుంది. దీనిమీద సంవత్సరానికి రూ. 5వేల కోట్లకు పైగా ఇంట్రెస్ట్ రూపంలో పోతుంది. దీని ప్రకారం రాష్ట్రంలో ఈ సంవత్సరం వుండే జనాభాను యావరేజ్‌గా తీసుకుంటే, ప్రతి పౌరుడికి, అదేవిధంగా పుట్టే ప్రతి బిడ్డకూడా రూ.5వేల అప్పుతో పుడుతుంది. కాబట్టి ఈవిధంగా అప్పులు చేసినట్లయితే భవిష్యత్తులో పరిస్థితి ఏవిధంగా వుంటుందో మనం ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థిపైన ఈ ఆర్థికశాఖా మంత్రిగార్కి సరైన నియంత్రణ వుందా? లేదా? అన్న విషయంపై ఒక్కొక్కసారి డౌట్ వస్తోంది. ఎందుకంటే అనేక సందర్భాల్లో ఎక్స్‌పర్ట్స్ కూడా చెప్పారు . రోజురోజుకు ప్రణాళికేతర వ్యయం పెరుగుతోంది, అది రూ.20వేల కోట్లకంటె ఎక్కువ పెరుగకూడదు, కాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అది ఎక్కువగా పెరుగుతోంది, ఆవిధంగా పెరగడం రాష్ట్రానికి మంచిది కాదని ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ కె.సి.పంత్ గారు కూడా కాషన్ చేశారు. కాని ఈరోజు రాష్ట్రానికి సంబంధించి రూ. 25,496కోట్లు ప్రణాళికేతర వ్యయం వుంది.

మ.12 .20

కాబట్టి, ఇది ఈ రకంగా పోతున్నది . ఇంకా మన ఆర్థిక పరిస్థితి ఇబ్బంధుల్లో పడుతుంది అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . వాస్తవంగా ఈ రకమైన గ్యాప్ ఎందుకు వస్తుంది? మనకు రావలసిన పన్నులను సక్రమంగా

కలక్టు చేసుకోలేకపోవడం వల్ల జరుగుతోంది . చాలా గ్యాప్స్ వున్నాయి . లోటు వుంది . డ్యూటీస్‌ను ప్రాపర్‌గా కలక్టు చేయలేకపోతున్నాము . అందులో చాలా లూప్‌హోల్స్ వున్నాయి . ప్రాపర్‌గా కంట్రోలు చేయలేకపోతున్నాము – అందుకని, ఈ రకమైన గ్యాప్ ఏర్పడుతున్నది . ఇవన్నీ చూసుకుంటూనే అధిక వడ్డీకి బయట నుంచి తెస్తున్నాము . దీని వలన ఇంకా గ్యాప్ ఎక్కువగా ఏర్పడుతున్నది . మంత్రిగారు ఏమో అట్లాకాదు, పోయిన సంవత్సరం రెవిన్యూ, ఎక్సైజు, సేల్సుటాక్సు వీటిలో మాంధ్యం ఎక్కువ వచ్చింది, ఆఫీసర్సు ఏమో, టార్గెట్స్ ఎక్కువ పెట్టారు . ఎక్కువ పెట్టడం వల్ల గ్యాప్ ఏర్పడింది . రీచ్ కాలేమని చెప్పిన తరువాత ఎక్కువ పెట్టారు . ఆరోజు వున్న పరిస్థితుల్లో మిగతా ఏజెన్సిస్‌ను కన్విన్సు చేయడం కొరకు సెంట్రల్ గవర్నమెంటుకు విదేశాలలో అప్పులు తీసుకురావడానికి ఆ రకంగా చెప్పడం జరిగింది అని స్వయంగా మంత్రిగారు చెప్పడం జరిగింది . ఈరోజు ఇక్కడ ప్రవేశపెట్టిన బడ్జెట్ – ఇక్కడ వున్న లెక్కలు కూడా మళ్లీ వచ్చే సంవత్సరంలో ఇప్పుడు వున్న పరిస్థితుల్లో ఈ రకంగా రావలసి వచ్చింది అని నెక్స్టు ఇయర్ కూడా ఇంకో పత్రం తీసుకొచ్చి మేము ఇట్లా చేశాము అనే పరిస్థితిని మళ్లీ తీసుకువస్తారని ఈ సందర్భంగా మీద్వారా మనవిచేస్తున్నాను . అదేకనుక కరెక్టు అయితే, సరి అయింది కాదు . హౌసును కాన్ఫిడెన్సులోకి తీసుకోనట్లయితే –– హౌసులో ఇవన్నీ విషయాలు స్పష్టంగా చెప్పాలి . ఇక్కడ ట్రన్సుపరెన్సి క్లియర్‌గా వుండాలి . అధ్యక్షా, 1995 సంవత్సరంలో 13 వేలపైచిలుకుగా అప్పు వుండేది . అటువంటిది ఈరోజు 35 వేల కోట్లలకు పెరిగింది . గత 5 సంవత్సరాలలోనే 25 వేల కోట్లకు పెరిగింది . అప్పు పెరిగింది – కనీసం దానికి తగినట్లుగా మిగతా ప్రొగ్రెసు కనిపిస్తుందా అంటె, ప్రగతి మాత్రం ఎక్కడా ఏ రకంగానూ కనిపించడం లేదని మనవి చేస్తున్నాను . మిగతా రాష్ట్రాలతో పోల్చితే, మనం ఎక్కువ అప్పు చేశాము . డెవలప్‌మెంటు పాయింటు ఆఫ్ వ్యూలో చూస్తే మిగతా రాష్ట్రాలకంటె, డెవలప్‌మెంటులో వెనుకబడి వున్నామని చెప్పి రిపోర్ట్సు చెప్పుతున్నాయి . దీనిని ఈ రకంగా విచ్చలవిడిగా అప్పులు చేస్తూ పోతే, అల్టిమేట్‌గా, మన యొక్క ఇండివిడ్యులిటి దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది ఆరకంగా పరిస్థితి రాకుండా, చూడాలని కోరుచున్నాను . ఇప్పటి ఆర్థిక పరిస్థితి ఏ స్థాయిలో వుందంటె, స్ట్రక్చరల్ అడ్జస్టుమెంటు కొరకు , ఇతర ఖర్చులకొరకు అప్పులు తీసుకునే పరిస్థితి – దుస్థితి వచ్చింది . ఈరకమైన సిస్టమ్ గనుక వుందని గత అసెంబ్లీలో చెప్పాను . అప్పులు ఎక్కువ తీసుకువచ్చిన బ్రెజిల్ లాంటి దేశాలు ఇబ్బంధుల పాలు అయ్యాయి . ఆ రకమైన పరిస్థితి మన దగ్గర రాకూడదని – వ్యవస్థీకృతమైన వీటికి సర్దుబాటు వీటిలో మన ం తీసుకువచ్చినట్లయితే రోజురోజుకు మనం తీసుకునే నిర్ణయాల మీద కూడా వారి యొక్క పెత్తనం పెరుగుతుందని, ఆ రకంగా జరుగకుండా, చూడాలని మాత్రం ఈసందర్భంగా చెప్పదల్చుకున్నాను . ఈరోజు వరకు కూడా అప్పు తీసుకువస్తున్నాము . కాని, ఎంత అప్పు తీసుకురావాలని, దేనికి తీసుకురావాలి, ఏరకమైన ఖర్చు చేయాలనేటటువంటి ఆలోచన చేసుకోవాలి . మనం తీసుకువచ్చిన అప్పులు డెవలప్‌మెంటుకు కేవలం 16 పైసలు మాత్రమే ఖర్చు చేస్తున్నాము . మిగతా డబ్బు అంతా కుడా అడ్జస్టుమెంట్సుకు, మిగతా వాటికి అంటె, సాలరీస్‌కు ఖర్చు చేస్తున్నాము . ఆ రకంగా చేస్తే, రీపేమెంటు ఎట్లా చేస్తామనే ఆలోచన చేయాలి . ఇంతకు ముందు 1990 కి సంబంధించి రెవిన్యూ ఆదాయం ఖర్చు పరిస్థితి చూస్తే 19 పైసలు (శాతం ) రిటర్న్సు నుంచి రీపేమెంటు వుండేది . అటువంటిది ఈరోజు, 1999 సంవత్సరం స్టాటిస్టిక్సు చూస్తే 30 పర్సెంటు రీపేమెంటు చేసే పరిస్థితి ఏర్పడింది . అంటే మిగిలేది 70 రూపాయలు మాత్రమే . మనం ఏది అయితే అప్పు చేస్తున్నామో, ఆ అప్పు నుంచి ఇంత వడ్డీ కింద అని ముందు తీసుకోవాలి . ముందు వడ్డీ కట్టి మిగతాది తీసుకువచ్చే పరిస్థితి వచ్చింది .రేపు అప్పు, మరియు వడ్డీ రెండూ సమానం అయ్యే ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది . ఆరకంగా వున్నట్లయితే, మనం ఫ్యూచర్‌లో, ఎప్పుడు కూడా ఈ రాష్ట్రాన్ని సరైన దిశలో తీసుకువెళ్లలేము . దీనిని ఆలోచించాలని మీద్వారా ఆర్థిక మంత్రిగారిని కోరుచున్నాను . అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసినట్లయితే నెలలో రెండుసార్లు మనం ఓవర్ డ్రాఫ్టు తీసుకుంటున్నాము . లేకుంటె, పబ్బం గడిపేటట్లు లేదు . ఇంకా ఎక్కువ సార్లు ఓవర్ డ్రాఫ్టుకు పోవచ్చు . పోవడానికి అవకాశం వుంది . కాని, ఆరకమైన పరిస్థితులు ఎల్లకాలం వుండడం సరైనది కాదు .

సరైన సిస్టం కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . అభివృద్ధి కార్యక్రమాలు , ఆర్థిక పరిస్థితి చూస్తే, ఏ స్థాయిలో వుందంటె, .....

(అంతరాయం )

ఈరోజు చాలా డెవలప్‌మెంటు ఎక్టివిటిస్ టేకప్ చేసున్నాము . కాని వాటికి బిల్లులు పే చేసే పరిస్థితుల్లో లేము .
మ.12.30

కొన్ని ప్లేసెస్‌లో కొన్ని సందర్భాలలో జిల్లాలకు ఇచ్చిన డబ్బు ఏదయితే ఉందో దానిని తిరిగి పంపండి, ఇక్కడ మా వద్ద డబ్బు లేదు అని చెప్పి, తిరిగి వాపస్ తెచ్చుకున్న సందర్భాలు ఉన్నాయి. ఆలోచించవలసిన విషయం ఏమంటే, మనం మన యొక్క ఉద్యోగులకు చెల్లిస్తున్న ప్రావిడెంట్ ఫండ్ కూడా మనం వాడుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకోవడం సరైన వ్యవస్థ కాదు. ఆ రకమైన స్థాయికి పోరాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ రిలీజ్ చేసిన బాండ్స్‌ను కూడా వాడుకుంటున్నాము. బాండ్స్ అంటే పర్టిక్యులర్ పని కోసం తీసుకుంటాము. ఈ జలాలు వాడుతున్నాము, ఈ ప్రాజెక్టు తీసుకువస్తున్నాము, ప్రజలు ఇందుకు కంట్రిబ్యూట్ చెయ్యాలి, మీ డబ్బుకు గ్యారంటీ ఉంటాము అని ప్రజల నుంచి వసూలు చేసి, దానిని పెట్టుబడికి పెట్టి, దాని నుంచి రిటర్న్ వచిన తరువాత, తద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించాలని చెప్పి, ప్రజల నుంచి తెచ్చుకుంటాము.

(డా. ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

తీరా తెచ్చుకున్న తరువాత దాని కోసం ఖర్చు చెయ్యకుండా, ప్రభుత్వం ఖజానాలో వేస్తున్నాము. ఇది సరైనది కాదు. Budget without taxes అన్నారు. కానీ ఓవరాల్ డెఫిసిట్ రు. 3,600 కోట్లు ఉంది. మనం ఇంతకు ముందు 14 పేపర్స్‌ను రిలీజ్ చేశాము. ఫిస్కల్ బడ్జెట్‌కు సంబంధించిన పేపర్స్‌లో తరువాతి 5 సంవత్సరాలలో మనం 15 శాతం నుండి 19 శాతానికి ఇన్‌కం పెంచుతాము, రెవెన్యూ పెరుగుతుంది అన్నారు. దానిలో 5 డిపార్ట్‌మెంట్స్‌ను స్పష్టంగా చెప్పారు. రాబోయే 5 సంవత్సరాలలో 15 శాతం నుండి 20 శాతానికి పెరుగుతుంది అని చెప్పారు. ఎక్సైజ్, సేల్స్‌ట్యాక్స్, రిజిస్ట్రేషన్, కమర్షియల్ ట్యాక్సెస్, మోటార్ వెహికిల్ ట్యాక్సెస్ ద్వారా వస్తుందని చెప్పారు. ఈ 5 శాఖలలోను పెంచితేనే మన రాష్ట్రానికి మేజర్‌గా రెవెన్యూ వస్తుంది. ఈ 5 శాఖలే ప్రధానంగా రెవెన్యూ తెచ్చేవి. రాబోయే రోజులలో ఖచ్చితంగా టాక్సెస్ పెరుగుతాయి అనడానికి ఇదే నిదర్శనం. లెజిస్లేచర్ పర్మిషన్ లేకుండా, ఈ సభలో హామీ తీసుకోకుండా, బయటకు పోయి ఆర్డినెన్స్ రూపంలోనో, మరొక రకంగానో ట్యాక్స్ పెంచడం సరైనది కాదు. ట్యాక్సెస్ వెయ్యాలనుకుంటే ఇక్కడే వెయ్యండి. డిస్కస్ చేద్దాము. దేని మీద వెయ్యాలి, దేని మీద వద్దు అనే దానిపై మా సజెషన్స్ తీసుకోండి. ఇప్పుడు ట్యాక్స్ ఫ్రీ బడ్జెట్ అని చెప్పి, బయటకు పోయిన తరువాత ట్యాక్సెస్ వేసే విధానం సరైనది కాదు. లేదా వచ్చే బడ్జెట్ వరకూ ట్యాక్స్‌లు వెయ్యము అని అన్నా చెప్పండి. కొన్ని పేపర్లలో చెబుతున్నారు. వచ్చే 5 సంవత్సరాలలో 15 నుండి 20 శాతం వరకూ ఈ ఈ శాఖలలో ఆదాయం పెంచుతున్నారు అని అన్నారు. అంటే ట్యాక్స్‌లు లేకుండా ఏ రకంగా ఆదాయం పెరుగుతుంది? అసెంబ్లీ ఉంది, ఇక్కడ మనకు తెలియకుండా, బయటకు వెళ్లి ట్యాక్సెస్ వెయ్యడం మంచి విధానం కాదు. గత బడ్జెట్‌ను తిసుకుంటె, బడ్జెట్ ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్స్ చూస్తే, మేజర్ డిపార్ట్‌మెంట్స్‌లో గ్యాప్ చాలా ఉంది. ఇంత ఖర్చు చెస్తామని, ఇంత ఎలాట్ చేశామని చెప్పారు కానీ వాస్తవంగా అది జరగలేదు. రివైడ్డ్ ఎస్టిమేట్స్‌లో చూస్తే చాలా డిపార్ట్‌మెంట్స్‌లో తగ్గింది. ఉదాహరణకు ఇర్రిగేషన్‌లో వందల కోట్ల రూపాయలు తగ్గింది. వెల్‌ఫేర్ స్కీమ్స్‌లో తగ్గింది. ఇది రివైజ్డ్ ఎస్టిమేట్స్ మాత్రమే. యాక్చువల్స్ చూస్తే, ఇంకా ఫర్దర్‌గా తగ్గిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ రకంగా అసెంబ్లీకి ఒకటి చెప్పి, తరువాత మరొకటి చేయడం మంచిది కాదు. ఆ విధంగా చేస్తే ఈ బడ్జెట్‌కు శాంక్టిటీ కానీ హవుస్‌కు ఇంపార్టెన్స్ కానీ ఉండదు.

రెవెన్యూ విషయాలలో కానీ ఎక్స్‌పెండిచర్ విషయంలో కానీ రెండిటికీ ఈహవుస్‌కు కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి. వేరేగా ఉండరాదు. అసెంబ్లీ శాంక్టిటీని కాపాడాలని కోరుతున్నాను. ఓవరాల్‌గా రాష్ట్రం యొక్క పరిపాలన జరగాలి, దాని వల్ల మిగతా ప్రాబ్లమ్స్ రాకుండా ఉండాలి అని ఇంతకు ముందు కూడా చెప్పాము. వారు రిలీజ్ చేసిన పేపర్స్‌లోనే ఉన్నాయి. అడ్మిన్‌స్ట్రేటివ్ రిఫార్మ్స్ ఉన్నాయి. పాలసీ మేకింగ్ ఏమిటి, డెలివరీ సిస్టమ్ ఏ రకంగా ఉండాలి అనేది ఉంది. ఎ.పి. శ్యాన్ అన్నారు. పవర్ డీసెంట్రలైజేషన్, రెస్పాన్సిబిలిటీ డీసెంట్రలైజేషన్, ఖర్చు చేసే పద్ధతి అన్నీ కూడా ఎక్కడా దానిలో కనిపించడం లేదు. డీసెంట్రలైజేషన్ స్పష్టంగా తీసుకుని, దానిని అమలు చేస్తేనే, టార్గెట్ రీచ్ కాగలుగుతాము. ప్లాన్ ఎక్కడ ఉంది, యాక్చ్యువల్ డెలివరీ సిస్టమ్ ఎక్కడ ఉంది అని అడుగుతున్నాను. చిన్న ఉదాహరణ. కలెక్టరేట్ ఉంది. బ్రిటిష్ సిస్టమ్‌లో రెవెన్యూ కలెక్షన్ ఉండేది. కానీ ఇప్పుడు కలెక్టరేట్ అంటే డెవలప్‌మెంట్ స్కీమ్స్, వెల్ఫేర్ స్కీమ్స్ అన్నిటికీ కలెక్టరే. కలెక్టర్ ఛైర్మన్‌గా ఉండి కండక్ట్ చెయ్యవలసిన సమావేశాలు 600 ఉన్నాయి. వారికి అంత టైం ఎక్కడ ఉంటుంది? పవర్స్‌ను మరొకరికి ట్రాన్స్‌ఫర్ చెయ్యాలి, లేదా మరొక విధానం ఆలోచించాలి. మధ్య మధ్యన వీడియో కాన్ఫరెన్స్‌లు పెడతారు. దాని వల్ల అక్కడ నుంచి వచ్చి, ఇక్కడ కూర్చో వలసి వస్తుంది. వేరే మీటింగ్స్‌కు అటెండ్ కావలసి ఉంటుంది. స్టాట్యుటరీ మీటింగ్స్ ఉంటాయి. అల్టిమేట్‌గా మనం తీసుకునే నిర్ణయాలు కలెక్టరు ద్వారానే ఎగ్జిక్యూట్ కావాలి. కానీ కాంప్రహెన్సివ్‌గా ఆ విధంగా కావడం లేదు. డెలివరీ సిస్టమ్ సఫర్ అవుతుంది. డెసిషన్ మేకింగ్ సిస్టమ్ సఫర్ అవుతుంది. ఈ బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ, పేరా 1లో చెప్పారు. గతంలో ప్రకటించిన విజన్ 2020, దాని యొక్క లక్ష్య సాధన కోసం ఆ యొక్క దిశలో మేము పోతున్నాము అని చెప్పారు. దానిని నేను అక్షరాలా వెల్‌కం చేస్తున్నాను. కానీ ఆ విజన్ 2020 డాక్యుమెంట్‌లో 2020 సంవత్సరం వరకూ మనం ఏది ఆశిస్తున్నామో, ఆ టార్గెట్ రీచ్ కావాలంటే, రు. 30 లక్షలకోట్లు కావాలి. ఆ విధంగా రు. 30 లక్షల కోట్లు ఖర్చు పెట్టాలంటే, ఇనీషియల్ స్టేజిలో రు. 1 లక్ష కోట్లు కాకపోయినా రు. 50 వేల కోట్లయినా పెట్టాలి. కానీ ఆ రకంగా ప్రభుత్వానికి సాధ్యం అవుతుందని అనిపించడం లేదు. ఈ సంవత్సరం రు. 8,500 కోట్లు అప్పు ఎవరి నుంచి ఏ రకంగా తెస్తారు అని అడుగుతున్నాను. అటువంటి విజన్ 2020 సాధించడానికి రు. 30 లక్షల కోట్లు ఎక్కడ నుంచి తెస్తారు అని అడుగుతున్నాను. మంత్రిగారు చెబితే బాగుంటుంది. విజన్ 2020 పేరుతో మిగతావి ఆపితే లాభం ఉండదు. ఊహాలోకంలో ఉండడం వల్ల లాభం ఉండదు. ప్రాక్టికల్‌గా ఎగ్జిక్యూషన్‌లోకి తేవాలి. మంత్రిగారు ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం మెరుగుపరచలేము అని అన్నారు. నియంత్రించలేము అని వారే చెప్పారు. వారే ఈ బడ్జెట్ ప్రసంగంలో పేరా 5లో చెప్పారు. " Pressure on the state budget has intensified as non-discretionary expenditures (salaries, debt service payments, pensions) have grown, reducing resources for investment in key social services ". వారే ఒప్పుకున్నారు. '' నా చేతిలో ఏమీ లేదు'' అన్నారు ఆర్థిక మంత్రిగారు. చేతులు ఎత్తేశారు.

శ్రీ వై. రామకృష్ణుడుః వారు చాలా స్పష్టంగా చెప్పారు. కానీ దానిలో నా చేతిలో ఏమీ లేదు అనేది ఏక్కడుంది?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః దాని అర్థం ఏమిటి? చెప్పమనండి.

(అంతరాయం)

గత సంవత్సరం జీరో బేస్డ్ బడ్జెట్‌లో చెప్పారు. అనుత్పాదక వ్యయాన్ని తగ్గిస్తామన్నారు. డిపార్ట్‌మెంట్స్‌లో ఉండే అదనపు ఉద్యోగులను తొలగిస్తాము, అవసరం అయిన దానికే ఖర్చు చేస్తాము, అవసరమయిన దానికి ఖర్చు పెట్టడానికి sky is the limit అన్నారు. ఎంత కావాలంటే అంత ఇస్తాము అనే పద్ధతులలో గతసారి చెప్పారు. ఇప్పుడు వచ్చేసరికి 6 నెలలు కూడా కాలేదు, 6 నెలలలోనే చేతులు ఎత్తేశారు. బడ్జెట్‌కు బడ్జెట్‌కూ గ్యాప్ ఒక సంవత్సరం ఉంటుంది. కానీ ఇప్పుడు 6 నెలలే ఉంది. ఈ ఆరు నెలలలోనే చేతులు ఎత్తేశారు.

మ.12.40

7 కోట్ల మంది ఆంధ్ర ప్రజానీకం బాధ్యత వారిచేతిలో ఉంది. అందుచేత ఇప్పుడే వారు ఆ రకంగా చేతులు ఎత్తివేయడం సరయినది కాదని ఇది మంచి పద్ధతా అని అడుగుతున్నాను. How can we expect that the Givernment will take up developmental activities in the given situation ? అని చెప్పి అడుగుతున్నాను. డెవలప్‌మెంట్ లేని ఈ ఆంధ్ర రాష్ట్రాన్ని మనం ఊహించకోమంటారా? అందుకనే ఈ బడ్జెటు అయిపోయిన తరువాత కామెంట్స్ ఇవ్వమన్నప్పుడు ఆరోజు చాలా చక్కగా ఉపన్యాసం ఇచ్చినట్లుగా ఉంది కాని బడ్జెటుకు సంబంధం మాత్రం దీనిలో కనిపించలేదు. వారు ఇచ్చిన రిపోర్ట్సులో చూసినట్లయితే 3 వ పేజీలో There is hardly any scope left for new initiatives and there is a missing link between policy and the budget అని చెప్పారు. ఆర్థిక మంత్రి గారు ఆ రకంగా చెప్పడం దాని అర్థం వారి స్పీచ్‌లో ఎక్స్‌ప్లెయిన్ చేస్తారని నేను ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాను. ఆ రకంగా చెప్పడం అది సరిగా లేదు అని చెబుతున్నాను. అనుత్పాదక వ్యయాన్ని నివారించలేకపోతున్నాము. ప్రభుత్వం యొక్క కేటాయింపులకు, ఖర్చులకు మధ్య డిఫరెన్సు ఉంది. అందుకని ఇప్పుడు ఈ బడ్జెటును ఎట్లా ముందుకు తీసుకు వెళుతారని చెప్పి నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, గత సంవత్సరం వారు ఎక్స్‌పెండిచర్ విషయాలు చెప్పినప్పుడు రు.8228 కోట్లు ఖర్చు పెడుతున్నాము అన్నారు. కాని దాని రివైజ్డ్ ఎస్టిమేట్స్ వచ్చేసరికి రు.7692 కోట్లకు తగ్గించారు. అది మళ్లీ ఈ సంవత్సరం రు.8991 కోట్లు ఖర్చు పెడతాము అన్నారు. ఎలా ఖర్చు పెడతారు? గతంలో కేవలం రు.7600 కోట్లు ఎట్లా తగ్గించారు? రు.8200 కోట్లు మనం అనుకున్న టార్గెట్ ఏదైతే ఉన్నదో అది ఎందుకు రీచ్ కాలేకపోయామని అడుగుతున్నాను. గత సంవత్సరం రాబడి విషయంలో కూడా అదే రకంగా ఉంది. వారు పోయిన సంవత్సరం బడ్జెటులో రు.11,922 కోట్లు మేము రెవిన్యూ కలక్టు చేస్తాము అని చెప్పారు. అటువంటిది వారి యొక్క నెలవారీ డీటెయిల్స్ తీసుకున్నట్లయితే 60 శాతం కూడా లేదని చెప్పారు. ఈ సంవత్సరమే దాని టార్గెట్ రీచ్ కాలేదు. రు.13204 కోట్లు వసూలు చేస్తామని ఈ సంవత్సరం చెప్పారు. ఇదంతా కూడా కలక్టు చేస్తాము అన్న గ్యారంటీ ఏమిటి? క్రింద ఉన్న ఆఫీసర్స్ వారే. స్టాఫ్ వారే. డిపార్టుమెంటులు ఎవరూ ఎక్కడా మారలేదు. కాని ఇది మాత్రం మారుతుంది అంటున్నారు. పోయిన సంవత్సరం ఎందుకు తగ్గింది? మళ్లీ ఈ సారి ఏ రకంగా పెంచుతారు? మళ్లీ వచ్చే సంవత్సరం వచ్చేసరికి కొత్త ఊహా పథకంతో కొత్త కారణాలతో రావద్దు అని చెప్పి మళ్లీ ఈ రకమైన బడ్జెటుతొ రాకూడదు అని నేను ఆ రకంగా అడుగుతున్నాను.

అధ్యక్షా, గత సంవత్సరం ఇచ్చిన బడ్జెటులో వారు ఇచ్చిన అప్పుల భారం కానీ అనుత్పాదక వ్యయం కానీ తగ్గించలేదు. ఆ రకమైన డిపార్టుమెంటులకు ఇచ్చిన డబ్బులు అలాట్ చేసిన డబ్బు మధ్యలో కోతపెట్టారు. కొంత విత్‌డ్రా చేసుకున్నారు. ఇది వాస్తవం అవునా కాదా? ఈ రకంగా డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ లో కోత పెట్టినప్పుడు మీరు అనుకున్న రిటర్న్స్ ఏ రకంగా వస్తాయి? అదే రకంగా అప్పులు అనేక వేల కోట్ల రూపాయలు తీసుకు వస్తున్నారు. ఈ అప్పుల గురించి గత బడ్జెటులో చెప్పాను. అప్పులు తెచ్చిన దానిని ఏవైతే రిటర్న్స్ వస్తాయో ఆ రెవిన్యూ రిటర్న్స్ వచ్చే టికి ఖర్చు పెట్టాలి. రెవిన్యూ రిటర్న్స్ రాని వాటిలో అప్పులు ఎక్కువ చేయవద్దు. మీరు అప్పు తీసుకు వచ్చిన వాటిలో ఎడ్యుకేషన్‌కు, హెల్త్‌కు, ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టారు. ఏ ఏ డిపార్టుమెంటులు ఉన్నాయో వేటికి ఖర్చు పెట్టామో వాటికి రిటర్న్స్ రావడం లేదు. రిటర్న్స్ వచ్చే వాటిలో పెట్టండి. అనేక హాస్పిటల్స్ కట్టిన తరువాత ఇనాగ్యురేట్ చేయలేదు. ఇనాగ్యురేట్ చేసిన వాటిలో డాక్టర్లు లేరు. డాక్టర్లు ఉంటే మందులు లేవు. స్కూలు బిల్డింగ్స్‌లో చిల్డ్రన్ లేరు. ఇరిగేషన్ గురించి వారు కట్టిన వాటిని యుటిలైజేషన్‌లోకి తీసుకు రాలేదు. కాలువలు పూడిక తీత అని కోట్లు ఖర్చు పెట్టారు. రూపాయి రాలేదు. గత బడ్జెటు సమావేశంలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. దానిని వెరిఫై చేయడానికి ఈ సమాజంలో ఉండే బెస్ట్ ప్రొఫెసర్స్‌తో, ఇంజనీర్లతో , ఆడిటర్స్‌తో అందరితో ఒక కమిటీ వేయాలి. సోషల్ ఆడిట్ చేయండి . సోషల్ ఆడిట్ చేసిన తరువాత మీరు పెట్టిన ఖర్చు బాగుంది అంటే రిటర్న్స్ వస్తాయి. ఈ రాష్ట్రానికి అవసరం అయితే అప్పులు తీసుకు రండి. మేము సపోర్టు చేస్తాము. అంతేకాదు తీసుకు వచ్చిన అప్పులు అనుత్పాదక వ్యయంలో ఖర్చు

పెట్టినట్లయితే ఈ రాష్ట్రం ఇంకా ఫర్దర్‌గా అప్పుల ఊబిలోకి కూరుకు పోతుంది. అప్పుడు చెప్పాము. మళ్లీ ఇప్పుడూ అదే చెబుతున్నాము. గత సంవత్సరం చెప్పారు. ఈ రకంగా కమిటీ వేస్తాము అన్నారు. సోషల్ ఆడిట్ చేస్తాము అన్నారు. కానీ చెయలేదు. కనుక ఇప్పుడైనా ఆ రకమైన చర్య తీసుకుంటారా? ఈ యొక్క రుణాల విషయంలో ఎంత అప్పు తీసుకు రావాలో, ఏ రకంగా ఉండాలో అన్న విషయాలు వరల్డ్ బ్యాంక్ ఛైర్మన్ ఉల్ఫెన్‌సన్ గారు చెప్పారు. మన ఆస్థి ఎంత ఉందో దాని కంటే మించి అప్పులు ఉండకూడదు. దానిని మనం కంట్రోలు చేసుకోవాలి. ఈ రాష్ట్రంలో ఎంత అప్పు తీసుకు రావాలి అనేది ముఖ్యమంత్రి గారి నిర్ణయం. అప్పులకు, ఆస్థులకు మధ్య వ్యత్యాసం చూసుకోవలసినవారు ఈ ప్రభుత్వమే అని వారు చెప్పారు. కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని ఈ అప్పులు తేవడంలో మనకు స్పష్టత ఉండాలి. గ్యాప్ పెరగవచ్చు. కాబట్టి రాబోయే రోజులలో ఇంకా ఎక్కువ ఇబ్బందుల పాలవుతాము అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(బెల్)

ఈ రోజు మన రాష్ట్రంలో ముఖ్యమైన ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో నాగార్జున సాగర్, గోదావరి, సోమశిల, కెసి కెనాల్, జూరాల, సింగూర్ ఇటువంటి ప్రాజెక్టుల కోసం ఎ.పి. నీటి వనరుల అభివృద్ధ సంస్థ రు.305 కోట్లు సేకరించింది. కాని వాటిని ఈ ప్రాజెక్టుల ఇంప్రూవ్‌మెంట్ కొరకు ఖర్చు పెట్టలేదు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు జీరో బేస్డ్ బడ్జెటు పేరు మీద గత సంవత్సరం అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు విపరీతంగా తగ్గించారు. ఈ సంవత్సరం కేవలం రు.250 కోట్లు మాత్రమే గత బడ్జెటు మీద ఈ సంవత్సరం పెంచారు. ప్రాజెక్టులు పూర్తి చేస్తారా? ఇరిగేషన్ ఎట్లా పెంచుతారు? ఏకరేజ్ ఎట్లా పెంచుతారు? ఈ రాష్ట్రంలో ఉండే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతులకు, రైతు కూలీలకు పని ఎట్లా పెంచుతారు? ఈ రకంగా రు. 250 కోట్లు ఇప్పుడు పెట్టిన ప్రపోజల్స్ ప్రకారంగా పోయినట్లయితే ఈ రాష్ట్రంలో ఉండే ప్రాజెక్టులు శతాబ్ద కాలం అయినా పూర్తి అయ్యే అవకాశం లేదు అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గోదావరి జలాలు, రాయలసీమ జలాల యుటిలైజేషన్‌కు సంబంధించిన విషయాలకు వస్తే మా పార్టీ ఉద్యమం చేపట్టి దానిని యుటిలైజేషన్‌లోకి తీసుకు రావాలని కోరింది. గోదావరి జలాల యొక్క సద్వినియోగం ఒక్కటే ఈ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని చెప్పి అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది.

ఉ. 12-50

గోదావరీ జలాల సద్వినియోగం గురించి కమిటీని వేశారు. ఆ కమిటీ ప్రెయారిటీలో ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దమ్ముగూడెం, పోలవరం ప్రాజెక్టులను తీసుకోవాలని చెబుతూ ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టులను మాత్రమే నేషనల్ ప్రాజెక్టులుగా తీసుకోవాలి, దాని కొరకు కేంద్ర ప్రభుత్వానికి లెటర్ పంపించాము, అది వచ్చిన తరువాత చేస్తామనే పద్ధతిలో వున్నారు కానీ ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఇంత డబ్బులు కేటాయించాలని మాత్రం ఎక్కడా లేదు. నేషనల్ ప్రాజెక్టులు, నేషనల్ ప్రాజెక్టులని అంటున్నారు. నేషనల్ ప్రాజెక్టులు ఈ దేశంలో చాలా తీసుకోవాలని చాలా సందర్భాలలో మాట్లాడారు. నేషనల్ ప్రాజెక్టులు తీసుకోవాలా, వద్దా , తీసుకుంటే ఏ రకంగా తీసుకోవాలని కేంద్రంలో కమిటీలు వేశారు. ఆ కమిటీలు ఇచ్చిన రిపోర్టు ఏమిటంటే మేజర్‌గా ఇరిగేషన్ ప్రాజెక్టులు రెవిన్యూకు సంబంధించినవి కాబట్టి అవన్నీ కూడా నేషనల్ ప్రాజెక్టుల క్రింద తీసుకోవడానికి అవకాశం లేదని ఇంతకు ముందు వేసిన కమిటీలన్నీ కూడా యునానిమస్‌గా చెప్పడం జరిగింది. ఈ దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత 1947వ సంవత్సరంలో పాకిస్తాన్ విడిపోయినప్పుడు వచ్చిన శరణార్థుల ఉద్యోగావకాశాల కొరకు భాక్రానంగల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ నిధులు పంపి ఆ ప్రాజెక్టును పూర్తి చేశారు. అదే రకంగా వెస్ట్ బెంగాల్‌లో దామోదర్ వ్యాలీ ప్రాజెక్టును కూడా పూర్తి చేసింది తప్ప కేంద్ర ప్రభుత్వం ఇది నేషనల్ ప్రాజెక్టు క్రింద డిక్లేర్ చేసి, అజమాయిషీ చేసే పరిస్థితి ఎక్కడా లేదు. వారు ఒక వేళ నేషనల్ ప్రాజెక్టు కాదు, మాకు డబ్బులు ఎక్కువ కావాలని అంటే వారితో బాటు మేము కూడా అడుగుతాము. కాని మీరు నేషనల్ ప్రాజెక్టు,

నేషనల్ ప్రాజెక్టు అని వివాదాస్పదం చేయడం లేదా బాధ్యతలను ఇంకొకదగ్గరకు ట్రాన్స్‌ఫర్ చేసి తప్పించుకోవడం సరైనది కాదని ఈసందర్భంగా నేను చెప్పదలుచుకున్నాను. అదే సందర్భంలో మీరు కూడా డబ్బులు కేటాయించే బాధ్యత వున్నది, కాని ఏరకమైన డబ్బులు కేటాయించలేదు.

ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి నది మీద ఇచ్చంపల్లి ప్రాజెక్టు అవసరం ఎంతైనా వున్నది. ఈ ప్రాజెక్టును అనవసరంగా వివాదాస్పదం చేయకుండా , ఎవరికీ అభ్యంతరం లేని విధంగా వున్న 95 మీటర్ల ఎత్తు వరకు కట్టినట్లయితే, ప్రక్క రాష్ట్రాలతో ఏరకమైన ఇబ్బందులు లేకుండా, ముంపుకు గురి కాకుండా వుంటుంది కాబట్టి మనం ఆ హైట్‌కు మనం పరిమితం చేసుకుని ఎత్తిపోతల ద్వారా నీటిని లిఫ్ట్ చేసినట్లయితే 25 లక్షల ఎకరాలవరకు మనం సాగులోకి తెచ్చుకోవచ్చు . ఆవిధంగా ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం రూపకల్పన చేసి ప్రారంభం చేసినపుడు మాత్రమే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేసిన వారం అవుతామని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంతవరకు చెప్పిన తర్వాత, ఇన్ని సార్లు చెప్పిన తర్వాత కూడా ప్రభుత్వం ఆల్ పార్టీ మీటింగు పెట్టింది కాని బడ్జెట్‌లో మాత్రం గోదావరి జలాల సద్వినియోగం కోసం ఒక్క నయాపైసా కూడా కేటాయించకపోవడం శోచనీయం . అదే రకంగా హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ, జూరాల, నెట్టెంపాడు, ఎస్ఎల్‌బిసి, బీమా, శ్రీరాంసాగర్ మొదలైన ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ఎక్కడ కూడా నిధులు కేటాయించలేదు. ఒకవేళ కేటాయించినట్లురే చెప్పండి. ఎస్ఎల్‌బిసి(ఎలిమినేటి మాధవరెడ్డి కెనాల్)కు మార్చి 25 వ తారీఖు లోపల నీరు విడుదల చేస్తామని చెప్పారు. దానికి కేటాయించిన డబ్బు అక్కడ పనిచేసే ఉద్యోగుల జీతభత్యాలకు తప్ప వేరే వాటికి సరిపోవడం లేదు, కావున మార్చి 25 వ తేదీ లోపల అవకాశం ఏరకంగా కూడా లేదు. కనీసం ఇప్పుడైనా వెంటనే డబ్బు రిలీజ్ చేసి ఆ కెనాల్‌ను పూర్తి చేయాలని కోరుకుంటున్నాను. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన ప్రాజెక్టులకు కేటాయింపులు చేసి, పాత చెరువులు, కుంటలను బాగుచేసి, ఆ విధంగా ఏకరేజ్ పెంచుతామని చెప్పారు. రెండు ఉదాహరణలు నేను ఇస్తున్నాను. రంగారెడ్డి జిల్లా, నా నియోజకవర్గం క్రిందకు వచ్చే అనాప్‌పూర్‌లో ఇందిరమ్మ సాగర్ వున్నది. దీని అంచనా రూ.1,71,65000లు అయితే, గత సంవత్సరం మీరు కేటాయించినది రూ.10వేలు, రివైజ్డ్ అంచనా రూ.10వేలు అయితే, దానిని కుదించి ఈ సంవత్సరం రూ.5వేలు మాత్రమే కేటాయించారు. ఇబ్రహీంపట్నం చెరువుకు రూ.5 లక్షలు అవసరమైతే, కేవలం రూ.5వేలు మాత్రమే ఇచ్చారు. అనంతారం చెరువుకు రూ.1.00 కోటి అవసరమైతే రూ.5వేలు ఇచ్చారు. ఈ బడ్జెట్ బుక్‌లో 95శాతం ప్రపోజల్స్‌కు రూ.5వేల వరకే కేటాయింపులు ఇచ్చారు. కాబట్టి ఇరిగేషన్ పెంచుతాం, చిన్న నీటి వనరులను పెంచుతున్నామని అంటున్నారు, కేటాయింపులు ఈవిధంగా వుంటే, మీరు ఎక్కడ నుంచి పెంచుతారని అడుగుతున్నాను. ఇది సరైనది కాదు.

వ్యవసాయానికి సంబంధించి రైతులు పడుతున్న ఇబ్బందులను మనం రోజూ పేపర్లలో చూస్తున్నాం, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతుల విషయం నిన్న కూడా హౌస్‌లో చర్చించాం . వారికి సరైన సమయంలో కరెంటును, సరైన విత్తనాలు, బజారులో అవసరమైన ఎరువులు దొరికినట్లయితే ఈరోజు రైతులు మనమీద ఆధారపడని పరిస్థితి ఉండేది. అందుచేత రైతులకు సరైన విత్తనాలు, సరైన సమయంలో కరెంటు ఇచ్చే ఆలోచన చేయాలని, వారి కాళ్ల మీద వారు నిలబడడం ద్వారానే దేశంలో జిడిపి పెరుగుతుందని, ఈరోజు 85శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయవద్దని మనవి చేసున్నాను. ఈరోజు రైతు పండించిన పంటను నిల్వ చేయడానికి మనం మార్కెట్లలో గోదాములు కట్టవలసిన అవసరం వున్నది. మార్కెట్ సదుపాయాలు కల్పించవలసిన అవసరం వున్నది. రైతు పండించిన ధాన్యాన్ని ఎఫ్‌సిఐ కొనుగోలు చేయాలంటే, పంజాబు తరహా రావాలంటే మనం అవసరమైన మార్కెటింగ్ ఫెసిలిటీస్ క్రియేట్ చేశామా? ఇంతకుముందు కూడా అనేక సందర్భాల్లో చెప్పడం జరిగింది. ఉన్న సిస్టమ్ కాకుండా పంజాబు సిస్టమ్ కావాలనుకోవడం బాగుంది. అక్కడ 15, 20 రోజుల్లో ఒకేసారి మొత్తం పంట మార్కెట్‌లోకి వస్తుంది. కాని ఆంధ్రప్రదేశ్‌లో ఆ రకంగా పరిస్థితి లేదు. ఆంధ్రప్రదేశ్‌లో పంటలు మూడు నెలలు కంటిన్యూగా వస్తాయి. తెలంగాణా ప్రాంతంలో పంటలు ఒక నెల ముందు వస్తాయి, ఈవిధంగా ఒక్కొక్క రీజియన్‌లో ఒక్కొక్క సమయంలో పంటలు వస్తాయి. పంజాబులో ధాన్యం మార్కెటింగుకు వచ్చిన తర్వాత అక్కడ క్లీన్

చేసే సౌకర్యం, ట్రాన్స్‌పోర్టేషన్, మీడియేషన్ సౌకర్యాలున్నాయి. కాని మన దగ్గర ఆవిధమైన సౌకర్యాలు లేవు. తెలంగాణాలో కొంతవరకు మార్కెట్‌లో ఆవిధమైన సౌకర్యాలున్నాయి. ఆంధ్రా ఏరియాలో ఆ ఫెసిలిటీస్ లేవు . మార్కెట్ కమిటీల ద్వారా రైతుల నుంచి కలెక్ట్ చేసిన రూ.600 కోట్ల సెస్‌ను కనీసం వారికోసం ఖర్చు చేయమని అంటే, దానిని కూడా జనరల్ బడ్జెట్‌లోకి తీసుకొచ్చి, మీ ట్రెజరీలలో వుంచి ఖర్చు పెట్టకపోవడం సరైనది కాదు. కనీసం ఇప్పుడైనా మార్కెట్ సెస్ రూపంలో కలెక్ట్ చేసిన అమౌంటును మార్కెట్ ఫెసిలిటీస్ కొరకు ఖర్చు చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు రహదారుల గురించి బాండ్ల రూపంలో వసూలు చేసిన అమౌంట్స్ జనరల్ ట్రెజరీలలోకి పోయాయి.

మ.1.00

రహదార్ల గురించి వసూలు చేసిన బాండ్స్ ఎమవుంట్ కూడా జనరల్ ట్రెజరీస్‌కు పోయింది. వెల్ఫేర్ స్కీమ్స్ కొరకు యస్‌సి, యస్‌టి, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్స్‌కు గతంలో రు . 10 కోట్లో, రు. 12 కోట్లో యిచ్చేవారు . అంత కేటాయించినా అందులో కొంత పార్ట్ మాత్రమే రిలీజ్ చేయగా, రిలీజ్ అయిన దానిలో కూడా కొంత మాత్రమే ఖర్చు చేసేవారు. దాన్ని కూడా ఈ బడ్జెట్‌లో యింకా తగ్గించారు. డిఆర్‌డిఏ క్రింద రు. 15 కోట్లో , రు. 20 కోట్లో ప్రతి సంవత్సరం యిచ్చేవారు. దాన్ని ఈ సంవత్సరం రు. 3 కోట్లో, రు. 5 కోట్లో చేశారు. ఈ రకంగా కేటాయింపులు తగ్గిస్తూ డెవలప్‌మెంట్‌ను ఏరకంగా ఎక్స్‌పెక్ట్ చేయగలం అని అడుగుతున్నాను. అధ్యక్షా, గత సంవత్సరం జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టి అదనపు పన్నుల భారం వేసినప్పటికీ ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగుపడలేదు.

మన హైదరాబాద్ సిటీని తీసుకున్నప్పుడు పేరుకు హైటెక్ సిటీ గాని మంచినీరు దొరకడంలేదు. మన హైటెక్ సిటీ దేశంలోనే మంచి సిటీగా పేరు తెచ్చుకోవాలని, ఆ యిమేజ్‌తో ప్రపంచవ్యాప్తంగా వుండే యిన్‌వెస్టర్స్ యిక్కడ యిన్‌వెస్ట్ చేయాలని ఆశిస్తున్నాము. వారు యిక్కడకు వచ్చి మంచినీరు త్రాగాలన్నా యిబ్బందే. రెండు రోజులకు ఒకసారి అదీ గంటో, అరగంటో నల్లాలు విడుస్తారు. త్రాగడానికి నీరు కూడా లేనప్పుడు యితర దేశాల యిన్వెస్టర్స్ ఎలా యిన్వెస్ట్ చేయగలరని అడుగుతున్నాను. వారు ఏవిధంగా ఊహించుకుంటారో ఊహించవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాదుకు త్రాగునీరు కావాలనే విషయం మనకు ఎండాకాలంలోనే గుర్తు వస్తుంది. అప్పుడే మీటింగ్స్ పెడతారు. కృష్ణా వాటర్స్ అని కొంతకాలం, గోదావరి వాటర్స్ అని కొంతకాలం గడిచిపోయింది. అల్టిమేట్‌గా కృష్ణా వాటర్స్ తేవాలని డిసైడ్ చేయడం జరిగింది. ఆ వాటర్స్ తేవడంకోసం రు. 3,000 కోట్లో, రు. 4,000 కోట్లో కావాలని మనమే ఊహించుకోవడం జరిగింది. నేను అప్పుడే చెప్పాను. అంత అక్కర లేదు. ఎగ్జిస్టింగ్ సిస్టంను యుటిలైజ్ చేసుకొని సద్వినియోగం చేసుకుంటే కేవలం రు. 650 కోట్లతో యిప్పుడున్న వాటర్‌ను డబుల్ చేయవచ్చునని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. రు. 650 కోట్లు పెడితే మనకు సింగిల్ లైన్ క్రింద ఎలిమినేటి మాధవరెడ్డి కాలువ క్రింద నీటిని తెస్తే, ఒక సంవత్సరం కాలంలో రు. 650 కోట్ల ఖర్చుతో ఈ సిటీకి కావలసిన నీటిని యివ్వవచ్చునని, ప్రతిరోజు నీరు యివ్వవచ్చునని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. హైదరాబాదుకు కృష్ణ నీరే శరణ్యం . కృష్ణ వాటర్స్ కాకుండా టెంపరరీగా అక్కడ నుండి, యిక్కడి నుండి టెంపరరీగా నీరు తెస్తామనడం సరి కాదని, పర్మనెంట్ స్కీమ్ టేకప్ చేయాలని కోరుతున్నాను. రు. 650 కోట్లు వెంటనే రిలీజ్ చేసి హైదరాబాదు సిటీకి మంచినీటి కొరత తీర్చాలని మనవిచేస్తున్నాను.

హైదరాబాదు సిటీకి లైట్ రోడ్ అన్నారు, డెవలప్‌మెంట్ అన్నారు, కానీ యింతవరకు చేయలేదు. ఓల్డ్ సిటీలోని రోడ్స్ వైడెనింగ్ గురించి బడ్జెట్‌లో ఎక్కడా మెన్షన్ చేయలేదు.

ఈ రాష్ట్ర ప్రభుత్వం తనకుండే ప్రాపర్టీస్‌ని అమ్మడం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌ను మూసివేయడం లేదా అమ్మివేయడం చేస్తున్నారు. డిజ్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయండి. నష్టాలు వస్తున్న సంస్థలకు డిజ్ యిన్‌వెస్ట్‌మెంట్ చేయాలే తప్ప లాభాలు వస్తున్న సంస్థలకు సంబంధించి డిజ్‌యిన్వెస్ట్ చేయాలనేది సరియగు విధానం కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నిజాం షుగర్

ఫ్యాక్టరీని అమ్ముతున్నాము. ఆ ఫ్యాక్టరీ ఒకప్పుడు బాగా నడిచింది. ప్రాఫిట్స్‌లో వుండి, దేశం మొత్తంమీదనే మంచి ఫ్యాక్టరీగా వుండేది. కానీ ఈ రాష్ట్రంలో నష్టాలలో నడుస్తున్న ఫ్యాక్టరీస్‌ను, బాగా నడవని ఫ్యాక్టరీస్‌ను దానితో కొనిపించారు . చాగల్లు గవర్నమెంట్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ, డిస్టిలరీస్, బొబ్బిలి షుగర్ ఫ్యాక్టరీస్‌ను బలవంతంగా దీనితో కొనిపించారు. లాభాలతో అంతవరకు నడుస్తున్న ఫ్యాక్టరీ వీటన్నింటి కారణంగా నష్టాల బారిన పడడం జరిగింది. మిగిలిన ఫ్యాక్టరీలు ప్రైవేట్ పరం చేయగా అవి రెండు, మూడు కోట్ల రూపాయల లాభాలతో నడుస్తున్నాయి. నిజాం షుగర్ ఫ్యాక్టరీ మాత్రం నష్టాలతో నడుస్తోంది. ప్రాఫిట్స్ వస్తున్న వాటిని అమ్మకండి. నష్టాలు వస్తున్న వాటిని అమ్మండి. దీని గురించి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. దీని గురించి ఆల్ పార్టీస్‌తో మీటింగ్ పెట్టారు. ఆనాడు ఆ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేసిన చక్కెర విలువ రు. 140 కోట్లు వున్నది. ఈరోజు రు. 110 కోట్ల విలువగల చక్కెర వుంది. ఆ పంచదారను అమ్మినా అప్పులు తీరతాయి. ఆ చక్కెర నిల్వలను అమ్మే ప్రయత్నం చేయండి. రైతులకు యివ్వవలసిన అప్పు రు. 30 కోట్లో రు. 40 కోట్లో వుంటుంది. ప్రాపర్‌గా కేలిక్యులేట్ చేసి చేస్తే ఆ ఉద్యోగులను కూడా ఆదుకోవచ్చు. ఆ రకంగా ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఆ ఫ్యాక్టరీ పేరుతో అజమాబాద్‌లోని యిండస్ట్రియల్ ఏరియాలో రెండు ఎకరాల ల్యాండ్ వుంది. ఆ ల్యాండ్‌అమ్మి అప్పు తీర్చవలసిందిగా సజెస్ట్ చేశాము. అది బిఐయఫ్‌ఆర్‌కి పోతుందని, అప్పుడు యిబ్బంది అవుతుందని చెప్పి ఫైనాన్షియల్ యియర్‌ను ఛేంజ్ చేశారు. బిఐయఫ్‌ఆర్‌కి పోయినప్పటికి నష్టం రాదని, లాభమే వుంటుందని మేము చెప్పాము. ఈ నాడు ప్రైవేట్ వారికి యిండస్ట్రీస్ అమ్మాలని ప్రయత్నం చేస్తున్నారు. లాభాలు వచ్చే వాటిని కూడా గుండుగుత్తకు అమ్మవద్దని మనవి చేస్తున్నాను.

ఇండస్ట్రీస్‌కు సంబంధించి గత బడ్జెట్ సందర్భంగా కూడా చెప్పాము. అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రిగారు క్రొత్త యిండస్ట్రీస్ తెస్తున్నట్లుగా చెప్పారు. ముఖ్యమంత్రిగారే డైరెక్ట్‌గా మానిటర్ చేస్తున్నట్లుగా చెప్పారు. వాస్తవంగా రావలసిన యిండస్ట్రీస్ రాలేదని, అందుకు కారణం ఏమిటనేది ఆలోచన చేయవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఇండస్ట్రీస్ రావాలంటే బేసిక్ యిన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగాలి. వాటర్, ఎలక్ట్రిసిటీ, రోడ్స్, కమ్యూనికేషన్స్, యివేవీ లేకపోవడం వల్ల యిక్కడ యిండస్ట్రీస్ రావడంలేదు. పవర్ విషయం చూద్దామా అంటే పవర్ కట్ వుంటోంది. వాటర్ విషయం చూస్తే రోజు మార్చి రోజు నీరు యిస్తున్నారు. హైదరాబాదులో నీరు లేదు. ఈ రకంగా వున్నప్పుడు క్రొత్త యిండస్ట్రీస్‌ను మనం ఏరకంగా ఎక్స్‌పెక్ట్ చేయగలమని ప్రశ్నిస్తున్నాను. మొన్న జరిగిన సమ్మిట్ 2000 లో కొత్త ఎగ్రిమెంట్స్ వచ్చాయి. ఎంవోయూస్ చేశారు. వాటినన్నింటినీ ఆచరణలోకి తేవడానికి యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయకపోతే మనం ఆశించిన ఫలితాలు రావని మనవి చేస్తున్నాను.

(బెల్)

ఈరాష్ట్రంలో లక్షలమంది చేనేత కార్మికులు వున్నారు. వారు నేసిన నేత మనం తీసుకున్నాము. వారి చేతి కష్టం మనం తీసుకొని వారికి యివ్వవలసిన డబ్బు యివ్వకపోవడం వల్ల చేనేత సొసైటీలు నష్టాలపాలై , చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వస్తున్నారు. ఇంతకు ముందు కూడా సభలో ఈ అంశాన్ని రెయిజ్ చేశాము. ముఖ్యమంత్రిగారు చెప్పారే తప్ప బడ్జెట్ కేటాయింపులు జరగలేదు. ఈ బడ్జెట్‌లో అయినా తగు కేటాయింపులు చేసి వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. తమిళనాడులో ఏరకంగానయితే కలర్స్ మొదలైన వాటి మీద సబ్సిడీ యిస్తున్నారో, అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా సబ్సిడీలు యిచ్చి గ్రామీణ చేనేత కార్మికులను ఆదుకోవాలని మనవి చేస్తున్నాను.

(బెల్)

జన్మభూమి కార్యక్రమంలో జరిగిన అవినీతి, నిధుల దుర్వినియోగం విషయంలో ఎంక్వయిరీ చేయాలని మనవిచేస్తున్నాను. విద్యుత్‌కి సంబంధించి గత అసెంబ్లీలో చర్చించిన తరువాత హౌస్ కమిటీ వేయడం జరిగింది. నేను కూడా హౌస్ కమిటీ సభ్యునిగా పది రాష్ట్రాలు తిరిగి వచ్చాను. ఇండివిడ్యువల్‌గా చూసినప్పుడు , కొన్ని రాష్ట్రాల కంటే స్టాటిస్టికల్‌గా మనం ముందున్నాము. ఓవరాల్‌గా చూసినప్పుడు మనం చాలా వెనుకబడి వున్నాము. ఈ విషయాన్ని, కమిటీలో, బయట కూడా మాట్లాడుకున్నాము. అనేక సందర్భాల్లో మిగతా రాష్ట్రాలతో పోల్చుకున్నాము. కొన్ని రాష్ట్రాలకంటే బెటర్‌గా వున్నాము. మనకంటే బెటర్‌గా వున్న రాష్ట్రాలు కూడా వున్నాయి. మన పక్కనే వున్న తమిళనాడు రాష్ట్రంలో 16 లక్షల ఎగ్రికల్చరల్ కనెక్షన్స్ వున్నాయి.
మ.1.10

వాటన్నింటికి ఎలక్ట్రిసిటీ ఫ్రీ గా ఇస్తున్నారు. మట్టితో కట్టుకొన్న 16 లక్షల గుడిసెలకు ఒక్కొక్క బల్బును ఫ్రీ గా ఇస్తున్నారు. ఈ రోజు మనం ఎంత మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి చేసి, ట్రాన్స్‌మిట్ చేసున్నామో, అంతే మొత్తంలో తమిళనాడు రాష్ట్రంలో ట్రాన్స్‌మిట్ చేస్తున్నారు. కాని ఇన్‌కమ్‌లో చూసినట్లయితే మన కంటే వాళ్లు 2 కోట్ల రూ.లను అధికంగా కలెక్టు చేస్తున్నారు. ఎందుకు చేస్తున్నారు, ఏ విధంగా కలెక్టు చేస్తున్నారో తెలుసుకున్నారా? ఈ విషయాలన్నీ కూడ చెప్పాం . కాని మా యొక్క అభిప్రాయాలను కమిటీ సమావేశాలప్పుడు బాగానే విన్నారు కాని ఫైనల్ రిపోర్టులో వ్రాయలేదు. దాని గురించి నేను ఒక లెటర్ కూడ వ్రాయడం జరిగింది.

(శ్రీ అసదుద్దీన్ ఓవైసీ, శ్రీ ఎన్.నరసింహయ్య 'షేమ్ ' 'షేమ్ ' అన్నారు)

అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి ఇంతకు ముందు కూడ చర్చ జరిగింది. అయినా ఈ ప్రాంతాల అభివృద్ధి గురించి ప్రత్యేకమైనటువంటి నిధులు కేటాయించలేదు. ఇప్పటికైనా ఆ నిధులు కేటాయించి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిలోకి తీసుకొనిరావడానికి ప్రయత్నం చేయాలని చెప్పి నేను ఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను.

రైతుల అప్పుల చెల్లింపు విషయానికి వస్తే, ఋఛ్ఛీఛ్ఛీఛ్బటు ఛ్బజాబ్ఛీజ అఛ్టి 7 ాజ 77 ను మధ్యలో ఆపివేశారు . 1989 తరువాత ఇప్పటి వరకు దానిని రివైవ్ చేయలేదు. దానిని రివైవ్ చేసి, ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల , ప్రయివేట్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ బారి నుండి పేద రైతుల్ని రక్షించి, ఈ చట్టం ద్వారా రైతుల అప్పులను ప్రొటెక్టు చేస్తూ, వాళ్లు ఆత్మహత్యలు చేసుకోకుండా ఆదుకోవాలని చెప్పి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వ యంత్రాంగంలో బేసిక్ ప్రాబ్లమ్ ఏమిటంటే, మన దగ్గర అఫీషియల్స్ ఉన్నారు. కరెప్ట్ అఫీషియల్స్ ఉన్నారు కాని, కమిటెడ్ అఫీషియల్స్ కొద్ది మంది మాత్రమే ఉన్నారు. నేను ఈ విషయాన్ని గత అసెంబ్లీ సమావేశాల్లో కూడ చెప్పాను. ఈ కరెప్ట్ అఫీషియల్స్‌ను వేరి వేయాలని అన్నాను. కొంతమందిని ఎ.సి.బి. వాళ్లు పట్టుకున్నారు. వారి మీద యాక్షన్ తీసుకోవడానికి పర్మిషన్ ఇవ్వండి అని మీకు వ్రాస్తే, అనేక ఫైల్స్ ఈ రోజు సెక్రటేరియేట్‌లో మూల్గుతున్నాయి. మీకు కొన్ని ఎగ్జాంపుల్స్ చెపుతాను. ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ తీసుకోండి. మీకు పేర్ల చెప్పను కాని, ఈ డిపార్టుమెంట్‌లో రూరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా 90 కోట్ల రూ.లు ఖర్చు పెట్టమంటే, దాదాపు 450 కోట్ల రూ.ల విలువ చేసే పనులు చేసే నిమిత్తం టెండర్సు పిలిచారు. ఎందుకు? అడ్వాన్స్ 1 పర్సెంట్ వస్తుందని . పనులు ఇన్ టైమ్‌లో చేయకపోతే ఫైన్ విధించే వీలు కల్పించే పెనాల్టీ క్లాజ్‌ను ఉపయోగించుకొంటే, మరో 1 పర్సెంట్ వస్తుందనే ఆశతో టెండర్సు పిలిచారు. ఎస్.ఆర్.ప్రపోజల్స్ ఉన్నాయి. మేయిన్‌టెనెన్స్ గ్రాంట్స్ అని చెప్పి అందులో నుండి కొంత పర్సెంటేజ్ తీసుకొంటున్నారు. ఎవరయితే అడ్వాన్స్ 1 పర్సెంట్ ముందుగా ఇస్తారో, వారికి మాత్రమే ఎల్.ఓ.సి. దొరుకుతుంది. మినిస్టర్‌గారు సి.బి.ఐ.లో పనిచేసి వచ్చిన వారు. వారి డిపార్టుమెంట్ ఏ రకంగా పనిచేస్తున్నదో ఈ మాత్రం పసిగట్టలేకపోయారా? వారు ఎందుకు ఈ అవినీతిని కంట్రోలు

చేయలేకపోతున్నారు? సైన్ బోర్డ్సు ఉన్నాయి, వీటిని ఎంత విపరీతంగా ఎన్‌హ్యాన్స్ చేశారంటే, ఒక్కొక్క దగ్గర కనీసం 15, 20 కోట్ల రూ.లు ఖర్చు చేయడం జరిగింది . దానిని కంట్రోలు చేయలేదు.

పంచాయితీరాజ్ డిపార్టుమెంట్ విషయానికి వస్తే, ఒక చిన్న ఎంగ్జాంపుల్ చెపుతాను. వరంగల్‌లో శ్రీనివాస్ అనే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒకరి పేరు మీద పని జరిగితే, ఇంకొకరి పేరు మీద చెక్స్ జారీ చేసిన సంఘటన ఉంది. దాని విషయంలో విజిలెన్స్ వాళ్లు, ఎ.సి.బి. వాళ్లు ఎంక్వయిరీ చేశారు. కాని గవర్నమెంట్ అతని మీద యాక్షన్ తీసుకోలేదు. బినామీ పేర్ల మీద చెక్‌లు జారీ చేస్తే, ఎందుకు యాక్షన్ తీసుకోలేదు.

అదే విధంగా డ్రగ్ కంట్రోల్ డిపార్టుమెంట్ విషయానికి వస్తే, భారతదేశంలో డ్రగ్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్‌లో మన రాష్ట్రమే నంబర్ వన్. అయితే డ్రగ్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్‌కు లైసెన్స్ కావాలంటే డబ్బులు పెట్టందే రాదు. డ్రగ్స్ ఎక్స్‌పోర్టు విషయంలో, డ్రగ్స్ తయారయిన 30 రోజుల్లో ఎక్స్‌పోర్టు చేయాలి. అయితే, దానికి కావలసిన పర్మిషన్ గురించి డ్రగ్ కంట్రోలర్‌కు అప్లయ్ చేసుకోవాలి. ఆయన దగ్గరే మూడు, నాలుగు రోజులు ఫైల్ ఆగిపోతున్నది. ఈ విధంగా డ్రగ్ కంట్రోల్ డిపార్టుమెంట్ పనిచేస్తే ఏ విధంగా మనం ఎక్స్‌పోర్ట్సును ఎక్స్‌పెక్ట్ చేయగలం? డ్రగ్ మాన్యుఫాక్చరింగ్ విషయంలో మన రాష్ట్రం నంబర్ వన్నే కాకుండా, హర్రాస్‌మెంట్‌లో కూడ నంబర్ వన్నే అని తెలియచేస్తూ, ఈ విధానం సరైనది కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. డ్రగ్స్ కంట్రోల్ విషయంలో సెంట్రల్ గవర్నమెంట్ కూడ ఒక యాక్ట్ తీసుకొని వచ్చింది. ఒక పర్టిక్యులర్ మందును నిబంధనల మేరకు కొంత మొత్తంలోనే అమ్మాలి, అంతకంటె ఎక్కువ మోతాదులో అమ్మడానికి వీల్లేదని చట్టాన్ని తీసుకొని వస్తే, ఆ చట్టాన్ని కూడ ఇంప్లిమెంట్ చేయడం లేదు. ఆ విధంగా చేయకుండా ఇండస్ట్రీస్ వాళ్లతో కుమ్మకై ఈవేళ ప్రజల్ని దోచుకొంటున్నారు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ విషయానికి వస్తే, సబ్సిడీ–2000 అని ఒక టార్గెట్ పెట్టుకున్నాం . ఈ విషయంలో కూడ దొంగ బిల్లులు పెట్టి డబ్బు తీసుకొన్నారు. 50 పర్సెంట్ సబ్సిడీ అని, ట్యాక్స్ హాలిడే అని , పవర్ ఛార్జెస్ రిబేట్ అని చెప్పి ఎన్నో అవకాశాల్ని ఉపయోగించుకొని, కోట్ల కొలది రూపాయాల్ని మోసం చేశారు, దగా చేశారు, దోచుకున్నారు. ఈ విధంగా గవర్నమెంట్ డబ్బును దోచుకొంటే ఈ ప్రభుత్వం ఎందుకు దానిని అరికట్టలేకపోతున్నదని చెప్పి నేను అడుగుతున్నాను. కొన్ని సందర్భాల్లో అయితే ఫ్యాక్టరీల అడ్రస్‌లు కూడ లేవు. కొంత మంది సబ్సిడీలు తీసుకొని, ఫ్యాక్టరీలు కట్టలేదు. కొన్ని ప్లేసెస్‌ల్లో మేము ఫ్యాక్టరీలను ఎక్స్‌ప్యాండ్ చేస్తున్నామని చెప్పి, రంగులు మార్చి ఫ్యాక్టరీలను మూసివేసిన సందర్భాలు కూడ ఉన్నాయి. దానిని కూడ మనం కంట్రోలు చేయలేకపోతున్నాం

అదే విధంగా మైన్స్ అండ్ జియాలజీ డిపార్టుమెంట్ విషయానికి వస్తే, డిపార్టుమెంట్‌కు రావలసిన సీనరేజ్ సక్రమంగా రావడం లేదు. దీనికి ప్రధాన కారణం శాండ్ మాఫియాలు . వీరిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఇకపోతే ఆర్.టి.ఏ . డిపార్టుమెంట్ విషయానికి వస్తే, ఒక్కొక్క వెహికల్ నిర్దేశించిన దానికన్నా ఎక్కువ లోడ్‌ను తీసుకొని వెళ్లితే డిపార్టుమెంట్ పరంగా చలాను వేయవలసి ఉన్నప్పటికీ అధికార్లు అలా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొడుతున్నారు అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను.

అధ్యక్షా, ఇక లా అండ్ ఆర్డర్ విషయానికి వస్తే, అంతా బాగానే ఉందని చెప్పి మనం సంతోషపడుతున్నాం . కాని మన రాష్ట్రం ఐ.ఎస్.ఐ. యాక్టివిటీస్‌కు ఒక ప్రధానమైన అడ్డగా తయారయింది. మన రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో బలంగా వేళ్లూనుకొంటున్న ఈ ఐ..ఎస్.ఐ. యాక్టివిటీస్‌ను కంట్రోలు చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయం గురించి పత్రికల్లో అనేక

సందర్భాల్లో వార్తలను ప్రచురించడం జరిగింది. రాష్ట్రంలో గల పి.డబ్ల్యూ.జి. గ్రూప్ వాళ్లతో కూడ నీళ్లకు లింక్స్ ఉన్నాయని చెప్పడం జరిగింది. ఇది చాల ఆందోళన కల్గించే విషయం . దీని విషయంంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

రాష్ట్రంలో పి.డబ్ల్యూ.జి. యాక్టివిటీస్ తగ్గాయని మనం చెప్పుకొంటున్నాం . కాని ఈ మధ్యనే ఒక ఎం.ఎల్.ఏ. కిడ్నాప్‌కు గురయ్యాడు. వరంగల్ జిల్లా కలెక్టరు మీద అటాక్ చేయడం జరిగింది. ఇవన్నీ కూడ మనకు ఆందోళన కల్గించే విషయాలు.

అధ్యక్షా, ఎక్సైజ్ డిపార్టుమెంట్ విషయానికి వస్తే, ప్రజలు సారా త్రాగకుండా నిషేధించాలని చెప్పి ఒక వైపు చెపుతూ ఉంటే, మరో వైపు సారా , బ్రాందీల అమ్మకాల్ని కనీసం 20 శాతం అయినా పెంచాలని చెప్పి ప్రభుత్వం ఎక్సైజ్ అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా పరస్పర విరుద్ధమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం సరైన పద్ధతి కాదు. ఆ ఇన్‌స్ట్రక్షన్స్‌ను వెనక్కి తీసుకోవాలని చెప్పి ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

అదే రకంగా ఈ రోజున ప్రభుత్వం ఇ–గవర్‌నెన్స్ గురించి మాట్లాడుతున్నది. ఇక్కడ ఒక విషయాన్ని నేను గుర్తు చేయదలచుకొన్నాను. ఇక్కడ సి.ఐ.ఓ ఆఫ్ ఎ.పి.లో ఉండే కొంత మందిని మూడు లక్షల రూ.లు వెచ్చించి అహమ్మదాబాద్‌కు ట్రైనింగ్ కొరకు పంపించినట్లుగా ముఖ్యమంత్రిగారు కూడ చెప్పారు. వారు ట్రైనింగ్ పొంది వచ్చిన తరువాత వారికి ఇ–గవర్‌నెన్స్‌కు సంబంధించిన రెస్పాన్సిబిల్టీస్ ఇవ్వలేదు. వాళ్ల పనులో వాళ్లు ఉన్నారు. అదే విధంగా ఇంజనీరింగ్ డిపార్టుమెంట్‌కు చెందిన కొంత మంది అధికారులను కూడ పంపారు. వారు ఆ తరువాత రిటైర్ అయిపోయారు. కొద్ది కాలంలో రిటైర్ అవుతారనుకొన్న వాళ్లను ఎందుకు పంపించారు? ఒకవేళ పంపించినా, వాళ్ల సర్వీసులను ఎందుకు యుటిలైజ్ చేసుకోవడం లేదని అడుగుతున్నాను.

మ.1.20

మరి జీఓ ఇష్యూ చేశారు గానీ, ఈ రిటైర్డు ఇంజనీరింగు వారిని ఎపాయింటు చేసుకుని మెడికల్ అండ్ హెల్తు డిపార్టుమెంటులో ఈ–గవర్నెన్సు కోసం పంపించారు. ఏ విధంగా వీరు యుటిలిటీలోకి వస్తారని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు చాలాసార్లు ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు, పవర్సు డెలిగేట్ చేయాలని. సెంట్రల్ గవర్నమెంటు ఫండ్సు కావాలని, 50 శాతం టాక్సులు ఇవ్వాలని. ఎగ్జాక్ట్‌గా ముఖ్యమంత్రి గారిని సమర్థిస్తూ, వారు కూడా ఆచరణలో క్రింది వరకూ పోవాలని అడుగుతున్నాను. పంచాయతీ లోకల్ బాడీస్‌లో ఆర్టికల్ 73, 74 ప్రకారం వారికి రావలసినవి వారికి డెలిగేట్ చేయాలని, నిధుల విషయంలో డెలిగేట్ చేయాలని ఈ విషయం అనేక సందర్భాలలో ఈ హౌసులో అనుకున్నాము. పవర్సు వికేంద్రీకరణ జరగలేదని, వెంటనే ఆ విధంగా కూడా చేయాలని, అప్పుడు మాత్రమే సరైన ఆర్థికపరమైన సంస్కరణలు వస్తాయని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, చివరి రెండు విషయాలు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఏవైతే ఉన్నాయో వాటిని సక్రమంగా సద్వినియోగం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా 'అంత్యోదయ' అన్న పథకం గాని, దానికి సంబంధించిన ఫండ్సు విషయంలో గాని ఇంప్లిమెంటు జరగాలని కోరుతున్నాను. రూరల్ వాటర్ సప్లయి గాని, మిగతా డెవలప్‌మెంటు స్కీమ్సు విషయంలో గాని సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన ఫండ్సుకు మ్యాచింగ్ గ్రాంటును ప్రభుత్వం రిలీజు చేయలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు చాలా డిపార్టుమెంట్సులో ఇంకా క్రిందికి పోలేదు. వెంటనే మీరు మ్యాచింగ్ గ్రాంట్సును రిలీజు చేయాలని కోరుతున్నాను. అలాగే ప్రైమ్ మినిస్టర్ సడక్ యోజనను వెంటనే ఇంప్లిమెంటు చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ప్రాధాన్యతా రంగాలైన వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్, సాంఘిక సంక్షేమం, వైద్యం, విద్య – వీటికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేకపోయింది. మనం బడ్జెటులో ఖచ్చితంగా ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని, ఈ పని పూర్తి చేస్తామని ఒక్క హామీ కూడా లేదు. అది చేస్తాం, ఇది చేస్తాం అని చెప్పడమే సరిపోయింది. ఖచ్చితంగా ఒక్క ప్రణాళిక కూడా చేపట్టలేకపోయింది. 'పేరు గొప్ప, ఊరు దిబ్బ' బడ్జెట్ ఇది. ఇది ఒక పబ్లిక్ మీటింగులో ఇచ్చిన ఉపన్యాసం లాగా ఉంది గాని, బడ్జెట్ ప్రసంగం లాగా లేదు. దీని కారణం గా ప్రజలు నిరుత్సాహానికి గురి కావచ్చునని, ఆ రకంగా గురయ్యే ప్రమాదం ఉందని, ప్రజలలో ఉత్సాహం లేకుండా రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదని ఈ సందర్భంగా మనవి చేసుకుంటూ ఆర్థిక మంత్రి గారు బడ్జెటు లోపున దీనికి కొన్ని మార్పులు చేసి, తీసుకువచ్చి, మీరు చేసిన సూచనలప్రకారం మార్చి తీసుకుని వచ్చామని, పోజిటివ్‌గా వస్తారని ఆశిస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ప్యానల్ ఛైర్మన్ గారికి ధన్యవాదాలర్పించుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again day-after-tomorrow at 8.30 AM.

(The House then adjourned at 1.25 PM to meet again at 8.30 AM on Monday, the 26th February, 2001.)

----